

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
శుక్రవారం 4 ఆగస్టు 2017 16



శ్రావణ సందడి

రద్దీగా ఉన్న పూర్ణామార్కెట్

16



దొంగల కోసం జల్లెడ



రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

- లాడ్జిలు, హోటళ్లలో సోదాలు
- బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లలో ముమ్మరంగా తనిఖీలు
- పాత కేసుల్లో దొరుకుతున్న నిందితుల ఆనవాళ్లు
- వరుస చోరీలతో అప్రమత్తమైన పోలీసులు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

వరుస దోపిడీలు, దొంగతనాల నేపథ్యంలో నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠాలు నగరానికి వచ్చి నేరాలకు పాల్పడుతున్నట్టు గుర్తించిన పోలీసులు వారికి చెక్ పెట్టేందుకు చర్యలు ప్రారంభించారు. నేరాలకు పాల్పడేందుకు నగరానికి వచ్చిన అంతర్ రాష్ట్ర ముఠాలు వివిధ

... మిగతా 14వ పేజీలో

డ్రోన్లతో గుట్టు రట్టు



ఆక్రమణల గుర్తింపునకు సిట్ యత్నం

8 మండలాల్లో వినియోగం

ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను గుర్తించేందుకు 'ప్రత్యేక దర్యాప్తు బృందం' ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటోంది. డ్రోన్లను రంగంలో దించింది. ఇప్పటివరకు అందిన ఫిర్యాదుల్లో ప్రభుత్వ భూములకు సంబంధించిన అంశాలపై సిట్ లోతుగా దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఒక వైపు రికార్డుల ట్యాంపరింగ్ ఎలా జరిగింది?, బాధ్యులు ఎవరు?, చేయించింది ఎవరు? అనే విషయాలపై విచారణ చేస్తూనే మరో వైపు ఆ భూముల్లో ప్రస్తుత పరిస్థితి ఏమిటి అనే దానిపై సిట్ వివరాలు సేకరిస్తోంది. ఆక్రమిత భూములు వందల ఎకరాల్లో వున్నాయని ఫిర్యాదుల్లో పేర్కొనడంతో వాటిని అన్నింటిని అక్కడికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించడం సాధ్యం కాకపోవచ్చునని ఉద్దేశంతో ఆయా ప్రాంతాల్లో డ్రోన్లను ఉపయోగించి ఏరియల్ ఫొటోలు, వీడియో తీయిస్తున్నారు. వీటిని ఆయా కేసులకు అక్కడి వాస్తవ పరిస్థితిని అద్దం పట్టేలా సాక్ష్యాలుగా పేర్కొంటారు. కబ్జాదారులు ఆయా భూముల్లో నిర్మాణాలు చేపట్టినా, వేరే విధమైన కార్యకలాపాలు చేపట్టినా డ్రోన్లతో వాటిని గుర్తిస్తున్నారు. ఈ విధంగా విశాఖ గ్రామీణ మండలం, భీమిలి, ఆనందపురం, పెందుర్తి, గాజువాక సబ్బవరం, పరవాడ, విశాఖ అర్బన్ మండలాల్లో డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. ఈ ఎనిమిది మండలాల్లో ఎనిమిది సిట్ బృందాలు పర్యటిస్తూ ప్రభుత్వ భూముల్లో ఆక్రమణల వివరాలు సేకరిస్తున్నాయి.

సహకరించని రెవెన్యూ వర్గాలు

ఆక్రమణలు గుర్తించేందుకు సిట్ బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు రికార్డులతో సహ వచ్చి, అక్కడి పరిస్థితులను వివరించాల్సిన బాధ్యత కలిగిన

... మిగతా 10వ పేజీలో

ఏయూలో సీమెన్స్ ఎక్స్‌లెన్స్ సెంటర్



- రూ.350 కోట్ల విలువైన పరికరాలతో ల్యాబ్ 6
- విద్యార్థులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ

రద్దు చేసుకుంటే వీపు విమానం మోతే

రూ.5,912కి వచ్చింది
రూ.208 మాత్రమే

- ప్రయాణానికి రెండు రోజుల ముందు క్యాన్సిల్ చేసుకున్నా బాదుడు
- ఇదీ ఇండిగో వ్యవహారం



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విమానయాన సంస్థలు ప్రయాణికుల జేబుకు చిల్లులు పెడుతున్నాయి. అత్యవసరంగా ప్రయాణం చేయాల్సి వస్తే వాస్తవ ధర కంటే రెండు నుంచి మూడు రెట్లు పెట్టి టిక్కెట్లను కొనాల్సి వస్తోంది. సాధారణ రోజుల్లో విశాఖ నుంచి హైదరాబాద్‌కు రూ.4,,600

... మిగతా 10వ పేజీలో

రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తప్పనిసరి



- రోస్టర్‌పాయింట్ అనుసరించి రిజర్వేషన్లు
- మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధి అవసరం
- ప్రతి గిరిజనుడికి సంక్షేమ ఫలాలు అందాలి
- శాసనసభ గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు

11



ఢిల్లీలో జరిగిన సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

ఏపీకి వేతన కమిటీ బోర్డు ఏర్పాటు చేయండి

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో గురువారం నిర్వహించిన కేంద్ర వేతన కమిటీ సమావేశానికి సభ్యుడైన విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు హాజరై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వేతక కమిటీని నియమించాలని కోరారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో కనీస వేతన చట్టాల అమలు కోసం కమిటీలు పనిచేస్తున్నాయని, ఏపీలో మాత్రం ఆ కమిటీ ఇంతవరకు ఏర్పాటు కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఢిల్లీలో గురువారం నిర్వహించిన కనీస వేతనాల చట్టం సమావేశానికి కూడా ఏపీ అధికారులు ఎవరూ హాజరు కాకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనిపై తగిన దృష్టిపెట్టాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను కోరారు.

హుద్‌హుద్ కాలానికి జరిమానాలు వద్దు

విశాఖపట్నంలో 2014లో వచ్చిన హుద్‌హుద్ తుఫాన్ సమయంలో పరిశ్రమలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఆ సమయంలో వాటిని పునరుద్ధరించి, కొనసాగించడమే కష్టమైందని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్ ఫెడరేషన్ ప్రతినిధి ఓరుగంటి నరేశ్‌కుమార్ మంత్రి బండారు దత్తాత్రేయకు వివరించారు. ఆ సమయంలో ఈఎస్ఐ, పీఎఫ్‌లు సరిగ్గా కట్టలేదని పేర్కొంటూ భారీ జరిమానాలు వేశారని, వాటిని రద్దు చేయాలని కోరారు. దానికి కేంద్ర మంత్రి దత్తాత్రేయ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

18 నుంచి పోర్టు, డాక్ వర్కర్ల నిరవధిక సమ్మె

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): పోర్టు అండ్ డాక్ వర్కర్ల యూనియన్ ఈ నెల 18 నుంచి జాతీయస్థాయిలో నిరవధిక సమ్మె చేయనుంది. దేశంలోని 11 మేజర్ పోర్టుల్లో అవాంఛనీయమైన విధానాల అమలు వల్ల ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్నాయని, క్లాస్-3, 4 ఉద్యోగాల భర్తీని పూర్తిగా నిలిపివేశారని వర్కర్స్ యూనియన్ ఆరోపించింది. పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా నిర్ణయాలు, కార్మిక వ్యతిరేక విధానాలు పోర్టు, రవాణా వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి. మేజర్ పోర్టులను దశలవారీగా నిర్వీర్యం చేసేందుకు వాటి పరిధిలోనే ప్రైవేట్ పోర్టులకు అనుమతిస్తున్నారని, సర్వీసు పోర్టులన్నీ వాణిజ్య పోర్టులుగా మారిపోతున్నాయని కార్మిక సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, నియామక ప్రక్రియ కొనసాగించాలని, సర్వీసు నిబంధనలు అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, గతేడాది ఫిబ్రవరి రెండున జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని తదితర డిమాండ్లతో నిరవధిక సమ్మెకు వెళుతున్నట్టు సిటు, ఇంటక్, హెచ్ఎంఎస్, బీఎంఎస్ తదితర యూనియన్లు పేర్కొన్నాయి. దీనిపై విశాఖ పోర్టు యాజమాన్యానికి గురువారం సమ్మె నోటీసు ఇచ్చామని, 11న పరిపాలన భవనం ముందు ప్రదర్శన చేస్తామన్నాయి.

సిట్ అడిగితే వివరాలిస్తా : ఎమ్మెల్యే అనిత

విశాఖపట్నం: పీఎల్ పురంలో రిజర్వు ఫారెస్టు భూముల అన్యాక్రాంతంపై సిట్ అడిగితే వివరాలు ఇస్తానని ఎమ్మెల్యే అనిత తెలిపారు. గురువారం కలెక్టర్‌ను కలిసి బంగారంపేట గ్రామస్థుల సమస్యను వివరించిన ఆమె విలేకరులతో మాట్లాడారు. 171 సర్వే నంబర్ లేకపోయినా ప్రత్యేకంగా సృష్టించి పీఎల్ పురంలో రిజర్వ్ అటవీ భూముల అన్యాక్రాంతంపై అధికారులు ఇప్పటికే వివరాలు సేకరిస్తున్నారన్నారు. దీనిపై గతంలోనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని చెప్పారు.



ఈజీగా సెల్ఫ్ మేకప్

అందుబాటు ధరల్లో మేకప్ కిట్స్ లభ్యం

సొంతంగా తమ అందాలకు మెరుగులు దిద్దుకుంటున్న మగువలు

తరుణి

(భీమునిపట్నం-రూరల్)

మగువల అందాన్ని మరింత రెట్టింపు చేసేది అలంకరణ. ఆధునిక మహిళలు తమ అందానికి మరింత మెరుగులు అద్దేందుకు మరింత తహతహలాడుతారు. ఇందుకోసం చాలామంది బ్యూటీ పార్లర్లను ఆశ్రయిస్తుంటారు. సాధారణ సమయాల్లో కంటే పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యాల సమయంలో ప్రత్యేకంగా తయారయ్యేందుకు మరింత మక్కువ చూపుతారు. నిన్న మొన్నటి వరకు భీమిలికి చెందిన అనేకమంది మహిళలు, యువతులు మధురవాడ, విశాఖ, తగరపువలస వంటి ప్రాంతాలలో బ్యూటీ పార్లర్లకు వెళ్లేవారు. అయితే ఇటీవల కాలంలో సొంతంగా మేకప్ చేసుకునేందుకు ఎన్నో సదుపాయాలు అందుబాటులోకి రావడంతో వాటిని వినియోగించుకుంటూ తమ అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంటున్నారు.

స్వల్ప వ్యయంతోనే మేకప్ కిట్స్ కొనుక్కుంటే ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు ఇంటి వద్దే సొంతంగా అలంకరణ చేసుకోవచ్చు. ఈ మేకప్ కిట్స్ ద్వారా ట్రిమ్మింగ్, ఫేషియల్ చేసుకునేందుకు ఇంటి వద్దే ఎన్నో అవకాశాలు అందుబాటులోకి రావడంతో ఎంతోమంది వీటిని వినియోగించుకుంటున్నారు. ఈ మేకప్ కిట్స్ పట్ల గ్రామీణ మహిళలు ఆసక్తి చూపుతున్నారు. బ్యూటీపార్లర్ల వద్ద గంటల తరబడి వేచివుండటం, వారు చెప్పే చార్జీలను చెల్లించడం వంటి ఇబ్బందులు లేకుండా సొంతంగా అందంగా తయారయ్యేందుకు అత్యధికులు మొగ్గ చూపుతుండడంతో మేకప్ కిట్స్ అమ్మకాలు కూడా ఆశాజనకంగానే సాగుతున్నాయి.

మేకప్ కిట్స్‌లో ఎన్నో రకాలు

ఉన్న అందాలను మెరుగుపరుచుకునేందుకు వివిధ రకాల మేకప్ కిట్లు అందుబాటులోకి వచ్చాయి. ఫేషియల్ అనేది ముఖాన్ని అందంగా తయారుచేస్తుంది. సొంతంగా క్రీమ్ వంటిది రాసుకుని మసాజ్ చేసుకోవచ్చు. కనుబొమ్మలు అందంగా తీర్చిదిద్దుకునేందుకు మేకప్ కిట్లతో సహా వివిధ రకాల కనుబొమ్మల బొమ్మలను కూడా అందిస్తున్నారు. ఇందుకు అవసరమైన బ్లేడులు, కత్తెరలు కూడా ఈ కిట్‌లో ఉంటాయి. అవాంఛిత రోమాలను తొలగించుకునేందుకు, హెయిర్ రిమూవర్స్‌తో పాటు లిప్‌స్టిక్, కాటుక పెన్సిళ్లు, నెరసిపోయిన తలను నల్లగా తయారు చేసుకునేందుకు వీలుగా ఆయింటుమెంట్లు కూడా ఈ కిట్స్‌తో పాటు అందిస్తారు. ఇటువంటివి సుమారు 12 రకాలకు చెందినవి మార్కెట్‌లో అమ్మకాలకు సిద్ధంగా ఉన్నాయి. ఇవి రూ.600 నుంచి మూడు వేల రూపాయల మధ్య ధరల్లో లభిస్తున్నాయి. కొన్ని ఆధునికమైన మేకప్ కిట్లలో పలు రకాల అద్దాలు కూడా అందుబాటులో ఉంచుతున్నారు. మేకప్ పౌడర్లు కూడా ఇందులో ఉంటాయి. వివిధ కంపెనీలకు చెందినవారు మేకప్‌కు సంబంధించిన చిన్నచిన్న పుస్తకాలను కూడా ఈ కిట్లతో పాటు అందిస్తున్నారు. ఈ పుస్తకంలో పది. పదిహేను భాషల్లో దేనికి ఏ విధంగా మేకప్ చేసుకోవాలి, అలంకరణ చేసుకునేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి వాటిని వివరిస్తున్నారు. ఏమి తెలియనివారు కూడా ఈ పుస్తకాన్ని చదవి సొంతంగా మేకప్ చేసుకునే అవకాశం ఉంటుంది. విశాఖ నగరంలో వివిధ డిపార్టుమెంట్ స్టోర్స్‌లో, షాపింగ్ మాల్స్‌లో ఆయా కిట్స్‌ను విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో కూడా ఇవి విరివిగా లభ్యమవుతున్నాయి. వీటితో పాటు అన్ని రకాల మేకప్‌లకు అవకాశం ఉన్న సంపూర్ణ మేకప్ కిట్స్ మరింత ఎక్కువ ధరల్లో లభిస్తున్నాయి. కేవలం చిన్నచిన్న అలంకరణ కోసం... అంటే బొట్టు, కాటుక, ముఖానికి అద్దుకునే పౌడర్ వంటి వాటికి చిన్నసైజు మేకప్ కిట్స్ కూడా తక్కువ ధరలో విక్రయిస్తున్నారు. చాలామంది మధ్యతరగతి మహిళలు వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.

ఆసక్తి చూపుతున్న గ్రామీణ ప్రాంతవాసులు

గతంలో ఇటువంటి మేకప్ సామగ్రిని పట్టణ ప్రాంతాలకు చెందినవారు, కళాశాల యువతులు ఎక్కువగా వినియోగించేవారు. కానీ ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు కూడా వాడుతున్నారు. తక్కువ వ్యయంతో సులభంగా అందండా తయారవ్వడానికి అవకాశం ఉన్నందున చాలామంది వీటిని కొనుగోలు చేస్తున్నారు. ఫంక్షన్స్ సమయంలోనే కాకుండా రోజువారి వినియోగానికి కూడా ఉపయోగపడుతుండటం... తక్కువ ఖరీదుకు లభించడం వల్ల చాలామంది కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఇళ్లల్లో ఉండే డ్రెస్సింగ్ టేబుల్స్‌పై ఇప్పుడు ఈ మేకప్ కిట్స్ కూడా చేరుతున్నాయి.

ఎంతో సౌలభ్యంగా ఉంది..



ఇటీవల కాలంలో మార్కెట్‌లోకి వచ్చిన మేకప్ కిట్స్ ఎంతో ఉపయోగంగా ఉన్నాయి. తక్కువ ఖర్చుతో లభించే వీటితో సొంతంగా అలంకరణ చేసుకోవడానకి అవకాశం కలుగుతోంది. దీంతో చాలామంది వీటిని వినియోగిస్తున్నారు. కొంతమంది ఆన్‌లైన్ ద్వారా కూడీ వీటిని తెప్పించుకుంటున్నారు.

-ఎల్.నర్సయ్యమ్మ, ఆనందపురం

బ్యూటీ పార్లర్లకు డిమాండ్ తగ్గింది



ఇంట్లో మహిళలు సొంతంగా మేకప్ చేసుకునే అవకాశాలు రావడం వల్ల పట్టణాల్లో ఉండే బ్యూటీపార్లర్లకు డిమాండు తగ్గింది. ఒకసారి వెళ్లి వచ్చేందుకు అయ్యే ఖర్చుతో ఈ కిట్ కొనుగోలు చేస్తే ఏడాది పాటు ఉపయోగపడుతుంది. గ్రామాలలో కూడా వీటి కొనుగోలుకు అలవాటు పడుతున్నారు.

-ఎం.వెంకటలక్ష్మి (బుడ్డివలస)

గ్రామాల్లో వినియోగం పెరిగింది



మినీ మేకప్ కిట్స్ వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల కాలంలో పెరిగింది. చాలామంది గ్రామీణ మహిళలు వినియోగించడం నేర్చుకున్నారు. గ్రామంలో ప్రతి ఇంటిలోనూ ఇటువంటివి అందుబాటులో ఉంటున్నాయి. వినియోగాన్ని బట్టి రకరకాల కిట్స్ అందుబాటు ధరల్లో లభిస్తున్నాయి.

-బి.సంధ్య, దుక్కవానిపాలెం

మంచి కంపెనీలవి వాడాలి



తక్కువ ఖరీదుకు లభిస్తున్నాయని సంతల్లో లభించేవాటిని వినియోగించకూడదు. ధర ఎక్కువైనా శరీరానికి మంచి చేసేవాటినే వాడాలి. కొన్ని డ్వాక్రా గ్రూపులలో మహిళలు కలిసికట్టుగా వీటిని వాడుతున్నారు. చాలా మంది మధురవాడలోని ఒక షాపింగ్ మాల్‌లో వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

-టి.లక్ష్మి, మెట్టమీదపాలెం



వెంకయ్యనాయుడుకు సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న ఏయూ వీసీ

ఢిల్లీలో పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటుకు సన్నాహాలు

ఏయూ పూర్వ విద్యార్థి వెంకయ్యనాయుడును సత్కరించిన వీసీ నాగేశ్వరరావు

ఎంవీపీకాలనీ, ఆగస్టు 3: ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం ప్రాంతీయ శాఖను దేశ రాజధాని ఢిల్లీలో నెలకొల్పేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ఇందుకోసం గురువారం ఏయూ పాలకులు, పూర్వ విద్యార్థులు ఢిల్లీలో సమావేశం నిర్వహించారు. వచ్చే నెలలో పూర్తి స్థాయిలో ఢిల్లీ శాఖను ప్రారంభించే విషయమై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కేంద్రమాజీ మంత్రి, ఏయూ పూర్వ విద్యార్థి, ఎన్‌డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. పూర్వ విద్యార్థుల సంఘం ప్రాంతీయ శాఖ ఏర్పాటు తదితర విషయాలను ఆయనతో చర్చించారు. అనంతరం వెంకయ్యనాయుడును దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ సెనెట్ మెంబర్ కుమారరాజా, సంఘం కార్యదర్శి బి.మోహనవెంకటరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోర్సులో ఉచిత శిక్షణ

సీతంపేట, ఆగస్టు 3:

టెక్ మహేంద్ర ఫౌండేషన్ సహకారంతో భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో యువతీ యువకులకు ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ కార్యదర్శి భాగవతుల శ్రీరామ్మూర్తి తెలిపారు. కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్, టైపింగ్, ఇంటర్నెట్, సాఫ్ట్‌స్కిల్స్ తదితర కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

పదో తరగతి పాసై ఇంటర్, డిగ్రీ అయిన విద్యార్థులు 20 నుంచి 28 ఏళ్ల లోపు వయసు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం 9866894969, 9866667347, 0891-2500085 ఫోను నంబర్లలో సంప్రతించాలన్నారు. లేదా ద్వారకానగర్ మూడో లైన్‌లో గల బీ సిటీ స్మార్ట్ సెంటర్‌లో సంప్రతించాలని చెప్పారు.

అప్పన్న ఆలయంలో రోస్టర్ విధానం అమలు భేష్

ఏపీ అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు



ఆలయ ఈవోతో ఏపీ అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు (రోస్టర్ విధానం) అమలు తీరు సంతృప్తికరంగా ఉందని ఏపీ అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఎం.శ్రీనివాసరావు సంతృప్తి వ్యక్తం చేశారు. కమిటీలోని ఇతర సభ్యులతో కలిసి గురువారం ఉదయం ఆయన సింహాద్రినాథుడిని దర్శించుకున్న అనంతరం ఆలయ పరిధిలో అమలు జరుగుతున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానంపై దేవస్థానం కాటేజీలో అధికారులతో సమగ్రంగా చర్చించారు. దేవస్థానంలో ఔట్ సోర్సింగ్ విధానంలో చేపడుతున్న ఉద్యోగాల భర్తీలో 213 మందిలో 61మంది ఎస్టీలకు ఉద్యోగ అవకాశం కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. దేవస్థానం రికార్డులను పరిశీలించిన కమిటీ సభ్యుడు ఎమ్మెల్సీ వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆలయంలో 16మంది శాశ్వత జూనియర్ అసిస్టెంట్లు పనిచేస్తుండగా, వారిలో ఒకరు కూడా ఎస్టీ అభ్యర్థి లేకపోవటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్టీకి జూనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ లభించకపోవటం పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుకు దేవస్థానం ఈవో కోడూరి రామచంద్రమోహన్ సమాధానమిస్తూ... రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగికి ప్రమోషన్‌కు కావలసిన అర్హత లేకపోవడంతో లభించలేదన్నారు. సింహగిరిపై తరతరాలుగా నివశిస్తున్న గిరిజనుల స్థితిగతులు, వారి ఆర్థిక పరిస్థితులపై వాకబు చేశారు. దేవస్థానం ట్రాన్స్ పోర్టు విభాగంలో మెకానిక్‌గా పనిచేస్తున్న గోవర్ధన్ తనకు ప్రమోషన్ అంశంలో జరిగిన అన్యాయాన్ని కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. గోవర్ధన్ అందజేసిన వివరాల ప్రకారం క్లీనర్ నుంచి మెకానిక్‌గా పోస్టుకు మార్పు చేసే వేళ ఆర్థికంగా నష్ట పోయినట్లు గణాంకాలతో వివరించారు. వివరాలను పరిశీలించిన కమిటీ సభ్యులు అతడికి పే ప్రొటెక్షన్ కల్పించాలని ఆదేశించారు. కమిటీలోని మరొక సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మీడియాతో మాట్లాడుతూ సింహాచల దేవస్థానంలో రోస్టర్ విధానం అమలు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవస్థానం పరిధిలో షెడ్యూల్డ్ కులాల వారికి సముచిత స్థానం ఇవ్వడంలో దేవస్థానం అధికారులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఔట్‌సోర్సింగ్‌లో కావలసిన దాని కంటే ఎక్కువమంది ఎస్టీలకు అవకాశం కల్పించినప్పటికీ వారందరినీ శానిటరీ, హౌస్‌కీపింగ్ పనులకే కేటాయించారన్నారు. సమీక్షలో పాల్గొన్న గజపతినగరం ఎమ్మెల్యే కేఏ నాయుడు మాట్లాడుతూ కేంద్ర మంత్రి, దేవస్థానం అనువంశిక ధర్మకర్త పి.అశోక్‌గజపతిరాజు హయాంలో భక్తులకు కావలసిన సౌకర్యాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. సమీక్షలో కమిటీలోని సభ్యులందరూ పాల్గొన్నారు.

దిగివచ్చిన కోడి ధరలు

శ్రావణమాసం ఎఫెక్ట్

స్కిన్‌లెస్ కిలో రూ.120



విశాఖపట్నం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): చికెన్ ధరలకు శ్రావణం దెబ్బ తగిలింది. అమ్మకాలు లేక ధరలు నేలచూపులు చూస్తున్నాయి. దీంతో ఫారాల్లో కోళ్లు పేరుకుతున్నాయి. 45 రోజుల్లో ఫారం నుంచి కోడి అమ్మకానికి తీసుకువస్తారు. అటువంటిది రెండునెలలు వరకు ఫారాల్లో కోళ్లు వుండిపోతున్నాయి. పెద్ద కంపెనీల్లో అయితే 80 రోజుల వరకు కోళ్లు వుండడంతో ఒక్కొక్క కోడి నాలుగు కిలోల బరువు పెరిగింది. జూన్ నెల తొలి వారంలో వర్షాలు ప్రారంభం కావడంతో కోళ్ల పెంపకానికి వాతావరణం అనుకూలించింది. మార్కెట్ బాగుంటుందనే విరివిగా కోళ్ల పెంపకం చేపట్టారు.ఈలోగా శ్రావణ మాసం ప్రారంభమైంది. వర్షాలు తగ్గడంతో కూరగాయల పంట జోరందుకుంది. వీటి ప్రభావంతో చికెన్ ధరలు పతనం ప్రారంభమైంది. గడచిన పక్షం రోజుల నుంచి ధరలు క్రమేపీ తగ్గుతూ వచ్చాయి. రెండువారాల కిందట వరకు స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.150 వుండేది. బుధవారానికి కిలో చికెన్ రూ.120కు చేరింది. గ్రామీణ ప్రాంతాల్లో కిలో రూ.100కు చేరింది. శ్రావణం మాసం ప్రభావంతో ధరలు తగ్గాయని కోళ్ల వ్యాపారులు వ్యాఖ్యానించారు. మార్కెట్‌లో కిలో స్కిన్‌లెస్ రూ. 120 పలికినా రైతుకు చేరేది రూ.50 నుంచి రూ.52 మాత్రమే.అదే సమయంలో కోడి పిల్ల ఖరీదు 43 వుంది. ప్రస్తుతం ధరల పతనంలో కిలోకు పాతిక రూపాయులు నష్టం వస్తోందని బ్యాగ్‌అసోసియేషన్ అధ్యక్షుడు టి.ఆదినారాయణ తెలిపారు. వేసవి తీవ్రతతో దెబ్బతిన్న కోళ్ల రైతు జూన్ వర్షాలతో కుదుటపడే సమయంలో శ్రావణం దెబ్బ తగిలిందన్నారు. గతంలో శ్రావణమాసంలో నగరాల్లో అమ్మకాలు పడిపోతే గ్రామాలు ఆదుకునేవని, అయితే ఇప్పుడు రెండుచోట్ల మహిళలు శ్రావణం పూజలు చేస్తున్నారన్నారు. మరో ఐదారు రోజుల వరకు ధరల పతనం కొనసాగి తరువాత క్రమేపీ పుంజుకుంటుందన్నారు. అయితే ప్రస్తుతం ఫారాల్లో స్టాకు పూర్తిగా వెళ్లాలంటే నెలాఖరు పడుతుందని వివరించారు.

సి(హి)ట్ లిస్టులో మరికొందరు నేతలు?

మధురవాడ : మధురవాడ భూముల వ్యవహారంలో ఇప్పటికే మధురవాడ పరిసరాల్లోని ఇద్దరి నేతలపై దృష్టిపెట్టిన సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) త్వరలో మరికొందరి నేతలపై కూడా కొరడా ఝుళిపించనున్నట్లు తెలియడంతో మధురవాడ పరిసరాల్లోని కొందరి నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. బుధవారం నాలుగో వార్డు మాజీ కార్పొరేటర్ మన్యాల సోమయ్యను అదుపులోకి తీసుకొని విచారించిన సిట్ బృందం కొమ్మాది పరిసరాల్లోని మరొక నాయకుడిని కూడా త్వరలో విచారించనున్నట్లు తెలిసింది.అలాగే మల్లయ్యపాలెంకు సమీపంలో ఉంటున్న ఒక నాయకుడికి ఈ భూముల ట్యాంపరింగ్‌తో సంబంధం ఉన్నట్లు వారిదృష్టికి వెళ్లింది. అలాగే మధురవాడ, నగరంపాలెం పరిసరాల్లోని కొందరిపై కూడా నిఘా కొనసాగుతున్నట్లు వార్తలు వినబడుతున్నాయి.సుమారు పదేళ్ల కిందటి వరకు చేతిలో చిల్లిగవ్వ లేని నాయకులు ప్రస్తుతం ఖరీదైన కార్లలో షికార్లు చేయడంతో వారిపై నిఘా కొనసాగుతోంది.ఏ క్షణంలోనైనా నాయకుల ఇళ్లపై దాడులు జరగవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

అప్పన్న సేవలో అసెంబ్లీ కమిటీ సభ్యులు



ఆలయంలో అసెంబ్లీ కమిటీ సభ్యులు

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామిని వెల్ఫేర్ ఆఫ్ షెడ్యూల్ ట్రైబ్స్ ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కమిటీ సభ్యులు గురువారం ఉదయం దర్శించుకున్నారు. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావుతో పాటు ఇతర శాసన సభ్యులు, బి. చిరంజీవులు, కె.సూర్యనాగ సన్యాసిరావు, జి.వీరాంజనేయులు, బి.ప్రసాద్, కె. అప్పలనాయుడు, గిడ్డి ఈశ్వరి, పి.పుష్పశ్రీవాణి, వి.రాజేశ్వరి, వంగలపూడి అనిత, కేఎస్ఎన్ఎస్ రాజు, విధానమండలి సభ్యుడు వి.బాలసుబ్రహ్మణ్యం, టి.రత్నాబాయ్ తదితరులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

6న క్షతగాత్ర పుస్తకావిష్కరణ సభ

అక్కయ్యపాలెం: ప్రముఖ కవి, ఆకాశావాణి అసిస్టెంట్ డైరెక్టర్ రొక్కం కామేశ్వరరావు రచించిన క్షతగాత్ర పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయతల సంఘం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ ఆరోతేదీన వీఐపీ రోడ్డులోని బిల్డర్స్ అసోసియేషన్ హాల్లో ఆవిష్కరించనున్నట్లు సంఘం నగర ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, అఖిల భారత అభ్యుదయ వేదిక జాతీయ అధ్యక్షుడు, పూర్వ యూపీఎస్‌సీ సభ్యుడు ఆచార్య కేఎస్ చలం, తదితర ప్రముఖులు హాజరవుతారన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

భీమునిపట్నం	9440608900	పద్మనాభం	9866067849
భీమిలి రూరల్	9490300587	తగరపువలస	9440527387
ఆనందపురం	9440133294	సాగర్‌నగర్	7396085775
మధురవాడ	9440326758	సింహాచలం	9397870137
ఎండాడ	7794841122	పీఎం పాలెం	9440131379
		కొమ్మాది	9441663044

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్ Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

కనీస చార్జి ఐదు రూపాయలే...రండి బస్సెక్కండి

వాల్తేరు డిపో మేనేజర్ గంగాధరరావు, సిబ్బంది ప్రచారం


కనీస చార్జి రూ.5పై ప్రయాణికులకు వివరిస్తున్న వాల్తేరు డీఎం గంగాధరరావు

భీమునిపట్నం: ఆర్టీసీ బస్సులో కనీస చార్జి రూ.5 మాత్రమేనని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాల్తేరు డిపో మేనేజర్ ఎ.గంగాధరరావు కోరారు. భీమిలి బస్టాండ్‌లో ఈ విషయమై ప్రయాణికులను ఆయన చైతన్యపరిచారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఇప్పటి వరకూ ఆర్డినరీ బస్సుల్లో కనీస చార్జి రూ.7గా, మెట్రో సర్వీసుల్లో రూ.8 గా వుండేదన్నారు. ప్రయాణికుల నుంచి చిల్లర సమస్య ఎక్కువగా వుంటుందని అందిన ఫిర్యాదులతో సంస్థకు ఇబ్బంది అయినప్పటికీ కనీస చార్జి రూ.5గా నిర్ణయించి ప్రయోగాత్మకంగా అమలుచేస్తున్నామని చెప్పారు. రెండు స్టేజీల వరకూ ఐదు రూపాయలేనన్నారు. అలాగే, ఆర్టీసి అమలుచేస్తున్న వనిత, క్యాట్‌కార్డు...తదితర రాయితీలపై అందిస్తున్న పాసులను ప్రయాణికులకు వివరించారు. ఏ కాలేజీ నుంచి అయినా, 60 మంది విద్యార్థులు ఒకేసారి ప్రయాణిస్తామని చెబితే వారికి ప్రత్యేకంగా బస్సు ప్రవేశపెడతామన్నారు. శుభ కార్యాలకు తక్కువ ధరలకు బస్సులను అద్దెకు ఇస్తామన్నారు. ఈ సేవలను వినియోగించుకోవాలని ప్రయాణికులను కోరారు. ఏఎంజీ విద్యార్థిని శ్యామల మాట్లాడుతూ.. స్కూల్స్ విడిచిపెట్టే సమయంలో ఆర్డినరీ బస్సులు లేక గంటసేపు నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. తగిన చర్యలు తీసుకుంటామని డీఎం అన్నారు. భీమిలి నుంచి బీచ్‌రోడ్డులో రాత్రివేళల్లో ఇబ్బందిగా వుందని గతసారి స్థానికులు తెలియపర్చడంతో రాత్రి 8.15 గంటలకు ఇక్కడినుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఒక ట్రిప్పు వేశామన్నారు. కార్యక్రమంలో వాల్తేరు డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) మణిమాధురి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కప్పస్తంభం ఆదాయం రూ.7.4 లక్షలు



సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి ఖజానాకు ఆలయంలోని కప్పస్తంభ ఆలింగనాల ద్వారా గడచిన జూలై నెలమొత్తం మీద రూ.7.4 లక్షల ఆదాయం సమకూరినట్టు ఆలయ రికార్డుల ప్రకారం తెలిసింది. దేవాలయ ప్రధాన ద్వారం నీలాద్రి గుమ్మానికి అతి చేరువలోని ఒక రాతి స్తంభం కింద ప్రత్యేక యాగం చేసిన సంతాన గోపాల యంత్రాన్ని ప్రతిష్ఠించడం వల్ల ఆ ప్రత్యేక స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న భక్తులు కోర్కెలు తీరుతాయని ప్రతీతి. అదే క్రమంలో గత నెలలో అప్పన్న స్వామి భక్తులు కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకోవడం ద్వారా రూ.7,42,500 ఆదాయం లభించింది.

అవంతి కళాశాలలో 'వనం మనం'


అవంతి కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

భీమునిపట్నం(రూరల్): భీమిలి సమీప అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం వనం మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ వివిధ విభాగాల విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ఈ ప్రాంతంలో వివిధ రకాల మొక్కలు నాటారు. జాతీయ సేవా పథకంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో మొక్కలు పెంపకం పట్ల అసక్తి పెరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి షరీఫ్, ఇతర విభాగాల అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిరుపయోగంగా విద్యార్థుల మరుగుదొడ్లు

భీమునిపట్నం(రూరల్): రాయిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకుని రావాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాల వద్ద స్థలం లేనందువల్ల పాఠశాల సమీపంలో ఉన్న స్థలంలో రూ6.50లక్షల వ్యయంతో అధికారులు మరుగుదొడ్లు నిర్మించారు. ఇతరులు ఎవరూ వీటిని వినియోగించకుండా ప్రహరీ కూడా నిర్మించారు. ప్రైవేటు వ్యక్తులకు చెందిన స్థలంలో వీటిని నిర్మించడం వల్ల వీటిని వినియోగించకూడదని ఈ స్థలానికి సంబంధించినవారు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. స్వచ్ఛభారత్ అమలు జరిగిన తర్వాత విద్యార్థులందరూ తప్పనిసరిగా మరుగుదొడ్లు వినియోగించాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినా ఉపయోగం లేకుండాపోయింది.

అప్పన్న స్వర్ణ పుష్పార్చనకు ఆదరణ



సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో వారంలో రెండురోజులు జరుగుతున్న స్వర్ణపుష్పార్చనకు ఆదరణ లభిస్తోంది. ఆర్జితసేవల్లో భాగంగా ప్రతి గురు, ఆదివారాల్లో ఉదయం ప్రభాత ఆరాధనల అనంతరం అప్పన్న స్వామికి స్వర్ణ పుష్పార్చన నిర్వహిస్తున్నారు.గురువారం జరిగిన స్వర్ణపుష్పార్చనలో దేవస్థానం నిర్ణయించిన రూ.2,116లు చెల్లించి 27 జంటలు పాల్గొన్నాయి. దీనిలో భాగంగా వేకువజాము స్వామిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ప్రభాత ఆరాధనలు యథావిధిగా పూర్తిచేశారు. ఆలయ భాండాగారం నుంచి స్వర్ణ సంపెంగలు బయటకు తీసి పాల్గొన్న భక్తులచే తాకించిన పిమ్మట అంతరాలయంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనంతో శ్రీకారం చుట్టారు. షోడశోపచారాల పూజలు ముగిసిన తర్వాత నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ ఒక్కొక్క స్వర్ణ సంపెంగతో స్వర్ణ కవచం ధరించి సింహాద్రినాథుడికి స్వర్ణపుష్పార్చన చేశారు. మంత్రపుష్పం మంగళ నీరాజనాల అనంతరం ఆలయ నిబంధనల ప్రకారం స్వర్ణపుష్పార్చనలో పాల్గొన్న భక్తులకు వేదాశీర్వచనాలను, స్వామివారి ప్రసాదం అందజేశారు.

నింగినంటిన పూజ సామగ్రి ధరలు

మధురవాడ/సింహాచలం: వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని పూజ సామగ్రి ధరలు అమాంతం పెరిగాయి. పువ్వులు, పండ్ల ధరలు దాదాపు రెట్టింపయ్యాయి. కనకాంబరాలు మూర రూ.50కు విక్రయించారు. పది చామంతి పువ్వులు రూ.30, గులాబీ పువ్వు ఒక్కంటికి రూ.6కు విక్రయించారు. అరటి పండ్లు డజను రూ.60కు విక్రయించారు. యాపిల్, బత్తాయ కాయలను కూడా అధిక ధరలకు విక్రయించారు. కొబ్బరి కాయ సైజును బట్టి రూ.15 నుంచి రూ.30కు విక్రయించారు. మామిడి కొమ్మల కట్ట రూ.10కు విక్రయించారు.

నిరుపయోగంగా ఆర్టీసీ కాంప్లెక్స్ స్థలం

తగరపువలస: తగరపువలస కూడలిలో రోడ్డు రవాణా సంస్థ కోసం కేటాయించిన స్థలం నిరుపయోగంగా పడి ఉంది. జూట్‌మిల్లుకు చెందిన ఈ స్థలాన్ని రోడ్డు రవాణాసంస్థకు కేటాయించడంతో 2009లో కాంప్లెక్సు కోసం శంకుస్థాపన చేశారు. చాలా వివాదాల అనంతరం రెండేళ్ల కిందట రోడ్డు రవాణా సంస్థ ఈ మూడు ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. దీని చుట్టూ ప్రహరీ నిర్మించడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ ముందుకు సాగలేదు. అప్పటి నుంచి ఈ స్థలం తమది అనిపించుకోవడానికి విశాఖ నుంచి తగరపువలస వరకు తిరిగే బస్సులను ఈ స్థలంలో నిలిపేవారు. అయితే ఈ ప్రాంతానికి ఇరుకు రహదారిలో రావల్సి ఉన్నందున బస్సు డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల లోపలికి రాకుండానే రోడ్డుపక్క నిలిపి తిరిగి వెళ్లిపోతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఉన్న ట్యాక్సీలు, వ్యాన్లను ఈ ఖాళీ స్థలంలో నిలుపుతున్నారు. దీంతో రోడ్డు రవాణా సంస్థ అధికారులు తమకు చెందిన స్థలంలో నిలుపుదల చేస్తున్న వాహనాలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు.

మురుగునీటి కాలువ నిర్మాణం చేపట్టరూ..


సబ్బివానిపేట వద్ద మురుగు కాలువ

తగరపువలస: జాతీయ రహదారిని ఆనుకుని సబ్బివానిపేటలో భారీ మురుగునీటి కాలువ నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వల్ల గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న ఈ ప్రాంతం ఒకప్పుడు వ్యవసాయ భూములుగా ఉండేది. ఇక్కడ గృహాలు. అపార్టుమెంట్లు నిర్మించడంతో వాడుకనీరు అంతా ఈ ప్రాంతంలో నిల్వ ఉండేది. దీంతో ఇబ్బందులు పడుతున్నామని ఈ ప్రాంతీయులు అధికారులకు వినతిపత్రాలు అందించిన తర్వాత ఇక్కడ మురుగు కాలువను అధికారులు మంజూరు చేశారు. అన్ని ప్రాంతాలనుంచి నీరు ఈ కాల్వలో కలిసే విధంగా, జాతీయ రహదారి పక్క నుంచి చెరువులోకి మళ్లించడానికి ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ఐదు అడుగుల లోతుతో కాల్వను తవ్వారు. అయితే దీని నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ ప్రాంతంలో అన్ని గృహాలకు చెందిన వాడుక నీరు ఇక్కడ నిలిచిపోతోంది. తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా దోమల వ్యాప్తితో రోగాలబారిన పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి త్వరితగతిన కాలువ నిర్మాణం పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్
చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద
మధురవాడ
దుర్గ: గౌతమ్ నంద

వర్మీ కంపోస్టుయార్డుకు శంకుస్థాపన



రేఖవానిపాలెంలో వర్మీకంపోస్టు యార్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ యరబాల కృష్ణవేణి

భీమునిపట్నం: మండలంలోని రేఖవానిపాలెం పంచాయతీలో వర్మీకంపోస్టుయార్డు నిర్మాణానికి భీమిలి మండల పరిషత్ అధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి గురువారం శంకుస్థాపన చేశారు. ఆ పంచాయతీ రేఖవానిపాలెంలో జరిగిన కార్యక్రమంలో రూ.4 లక్షల ఎన్నార్‌ఈజీఎస్ నిధులతో ఈ యార్డు నిర్మిస్తామన్నారు. ఆ పంచాయతీ సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, మండల ఈవోపీఆర్డీ విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నూర్జహాన్, టీడీపీ మండల నాయకుడు యరబాల అనిల్‌ప్రసాద్ పాల్గొన్నారు.

వినాయకచవితి ఉత్సవాలకు ఆంక్షలు



మాట్లాడుతున్న సీఐ బాలసూర్యారావు

భీమునిపట్నం: వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడంలో భాగంగా విశాఖ సిటీ పోలీసు నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని సీఐ బాలసూర్యారావు తెలిపారు. పోలీసుస్టేషన్‌లో గురువారం ఆయన ఉత్సవ నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలు 8 అడుగుల ఎత్తు మించకూడదన్నారు. అలాగే, పాఠశాలలు, దేవాలయాలు, ఆస్పత్రులకు సమీపంలో ఉత్సవాలు ఏర్పాటు చేయకూడదని, రాత్రి పది గంటల తర్వాత స్పీకర్లు ఆపుచేయాలని, లౌడ్‌స్పీకర్లతో ఇబ్బంది కలిగించకూడదని, రికార్డింగ్ డ్యాన్స్‌లకు అనుమతులు లేవని, కేవలం సాంస్కృతిక కార్యక్రమాలే నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో ఎస్.ఐలు శ్రీనివాసరావు, కాంతారావు పాల్గొన్నారు.

వెలమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సీతంపేట : విద్య, ఉపాధి పరంగా వెలమ కులస్థులు చాలా వెనుకబడి ఉన్నారని వారికి ప్రత్యేకగా వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌కు గురువారం ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరవ రాంబాబు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న వెలమని దుర్భర జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు కూడా వీరికి వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా వెలమల సంక్షేమానికి కృషి చేయాలని రాంబాబు కోరారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో వెలమ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

పొడుగుపాలెం, పెద్దిపాలెంలో ప్రపంచ బ్యాంకు బృందం

చెరువు ఆయకట్టు భూముల పరిశీలన

రైతులకు సలహాలు, సూచనలు

ఆనందపురం: మండలం పొడుగుపాలెం, పెద్దిపాలెం గ్రామాలలో వున్న చింతల చెరువు, దత్త చెరువుల కింద వున్న ఆయకట్టు భూములను ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు గురువారం సందర్శించారు. అనంతరం ఆయుకట్టు భూముల రైతులతో అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు.వ్యవసాయాధికారుల సలహాల మేరకు ఎరువుల వినియోగాన్ని చేపట్టాలని, సాధ్యమైనంత వరకు రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. యంత్ర పరికరాలపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువులపై ఆధారపడడం వల్ల పంటలు పండించలేకపోతున్నామని, బోరు బావులను మంజూరు చేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని రైతులు బృందం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చెరువులలో నీరు చేరడానికి ప్రధానమైన కాలువలను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాని కోరారు. రైతుల సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. పెద్దిపాలెం, పొడుగుపాలెం గ్రామాలలో బృందం సభ్యులు రంజాన్ సమనంతారాయ్, పాల్‌సింగ్ సింధు,యోనా మో, కజూహీరో, సుధీరేంద్ర శర్మ, శేఖర్ తదితరులు సందర్శించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో వరల్డ్ బ్యాంకు టీమ్, వ్యవసాయ సంయుక్త సంచాలకుడు శివప్రసాద్ పాణిగ్రహీ, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, వ్యవసాయ సహాయ సంచాలకుడు సీహెచ్ సుబ్రహ్మణ్యం, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆయకట్టు భూములను పరిశీలిస్తున్న దృశ్యం

ఎండాడలో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

ఎండాడ: జీవీఎంసీ పరిధిలోని ఆరో వార్డులో కమిషనర్ హరినారాయణన్ గురువారం జోన్ -1 కమిషనర్ సత్యవేణితో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఎండాడలోని లక్ష్మీప్రసాద్ లేఅవుట్ ప్రాంతంలో జరుగుతున్న మురుగు కాల్వల నిర్మాణాలను పరిశీలించారు. డ్రైనేజీల నిర్మాణం వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పలు ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్న నేపథ్యంలో ఆరో వార్డులోని పార్కు స్థలాలను గుర్తించి వాటికి ప్రహరీ నిర్మించాలని వర్క్స్ అధికారులకు సూచించారు. విలువైన స్థలాలను కాపాడేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికలు తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట వర్క్స్ ఏఈ భరణికుమార్, పలు విభాగాల అధికారులు ఉన్నారు.

ముసలయ్యపాలెంలో...

సాగర్‌నగర్: ఆరోవార్డు ముసలయ్యపాలెం గ్రామాన్ని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ గురువారం సందర్శించారు. ముసలయ్యపాలెం గ్రామంలో రహదారులు, డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జడ్సీ పీఎం సత్యవేణి, ఏఈ భరణికుమార్ తదితరులు ఉన్నారు.



ఎండాడలో అధికారులకు సూచనలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

ఉత్తమ పరిశోధనలకు గీతం పీహెచ్‌డీ



రాజు



తేజస్వని

సాగర్‌నగర్: మేనేజ్‌మెంట్ రంగంలో ముఖ్యంగా మానవ వనరులు, బ్యాంకింగ్ రంగంపై జరిపిన పరిశోధనలకు గాను ఇద్దరు పరిశోధక విద్యార్థులకు గీతం విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రకటించింది. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థను పరిశోధనకు ఎంచుకుని అక్కడ సంస్థ ప్రగతికి అమలు జరుగుతున్న మానవ వనరుల నిర్వహణ ప్రణాళికలను తులనాత్మక అధ్యయనం చేసినందుకుగాను డాక్టర్ రాజుకు పీహెచ్‌డీ ప్రకటించింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ జి.రాఘవయ్య నేతృత్వంలో జరిపిన ఈపరిశోధనకు గాను ఈయనకు పీహెచ్‌డీ లభించింది. పరిశోధనా ఫలితాల ఆధారంగా త్వరలో హెచ్‌ఆర్ ప్రణాళికపై గ్రంథాన్ని వెలువరించనున్నారు.

బ్యాంకింగ్ రంగంలో ఆస్తులు, రుణాల మధ్య అసమతుల్యత కారణంగా ఉత్పన్నమయ్యే వివిధ నష్టాలను ఎదర్కోవడానికి అస్సెట్ లయబులిటీ మేనేజ్‌మెంట్ అవసరమనే అంశంపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా నేతృత్వంలో జరిపిన పరిశోధనలకు గాను డాక్టర్ తేజస్విని కి డాక్టరేట్ వరించింది. గీతం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు పీహెచ్‌డీ అవార్డు గ్రహీతలను అభినందించారు.

గీతం మేనేజ్‌మెంట్ విద్యార్థుల ఎన్‌ఎస్‌ఎస్ సేవలు

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఎంబీఏ తదితర కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు సభ్యులుగా గల జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ తెలిపారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ సహకారంతో నగరపాలక సంస్థ పాఠశాలలోని దాదాపు 10వేల మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా విద్యార్థులను అభినందించారు.



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గృహనిర్మాణ శాఖ కార్యాలయం ప్రారంభం



గృహనిర్మాణ శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు

పద్మనాభం: పద్మనాభంలోని మండల కార్యాలయాల సముదాయంలో నిర్మించిన గృహనిర్మాణశాఖ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. రూ.2లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనాన్ని జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ ఎల్.వెంకటేష్, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.అప్పలరాజు, హేబిటేషన్ కమిటీ చైర్మన్ ఆర్.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

చెరువు పూడికతీత పనులు ప్రారంభం

పద్మనాభం: మండలంలోని రేవిడి పంచాయతీ పరిధిలోని రెడ్డివాని కల్లాల వద్ద ఉన్న యానాద్రి చెరువులో నీరు-చెట్టు పథకంలో భాగంగా పూడికతీత పనులను జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు గురువారం ప్రారంభించారు. భూగర్భ జలాలను పెంపొందించడానికి ప్రభుత్వం నీరు-చెట్టు పథకం ద్వారా చెరువులను అభివృద్ధి చేస్తోందన్నారు. దీనిలో భాగంగా ఈ చెరువును రూ.9.80లక్షలతో అభివృద్ధిచేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు ఎ.గంగరాజు, టీడీపీ సీనియర్ నాయకుడు పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సీమెన్స్ ఎక్సలెన్స్ సెంటర్

రూ.350 కోట్ల విలువైన పరికరాలతో ల్యాబ్

విద్యార్థులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ


కేంద్రం ఏర్పాటు చేయనున్న భవనం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రఖ్యాత జర్మనీ కంపెనీ 'సీమెన్స్' వృత్తి నైపుణ్యత లేబోరేటరీని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నెలకొల్పనుంది. రూ.350 కోట్ల విలువైన పరికరాలు ల్యాబ్‌లో అందుబాటులో ఉంచనున్నారు. ఏయూ చరిత్రలో ఇంత ఖరీదైన ల్యాబ్ ఏర్పాటు ఇదే తొలిసారి. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సుమారు 16వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ల్యాబ్‌కు భవనం కేటాయించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి ఎదురుగా వున్న భవనాన్ని ల్యాబ్‌కు అనువుగా రూపొందిస్తున్నారు. పరిశ్రమలు, ఎనర్జీ, హెల్త్‌కేర్, మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల్లో అతి పెద్ద కంపెనీగా పేరున్న సీమెన్స్ కంపెనీ.. దేశంలో ఎంపిక చేసిన వర్సిటీలలో ఇటువంటి ఎక్సలెన్స్ సెంటర్లను ఏర్పాటుచేస్తోంది.

బోధన..శిక్షణ

ఏటా లక్షలాదిమంది ఇంజనీరింగ్ విద్యార్థులు డిగ్రీలతో బయటకు వస్తుండగా వారిలో కంపెనీలకు అవసరమైనవారి సంఖ్య వేలల్లో వుంటుంది. అయితే ప్రధానంగా కంపెనీల్లో నిపుణుల కొరతపై అనేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అందుకే కళాశాలలో చదువుతున్నప్పుడే శిక్షణ అందిస్తే ఫలితాలు వస్తాయని భావించిన సీమెన్స్.. ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. ఈ ల్యాబ్‌లో మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్‌సైన్స్ విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ప్రధాన ల్యాబ్‌తోపాటు మొత్తం 14 ల్యాబ్స్‌లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. శిక్షణ తీసుకునే వారిలో సగం మంది ఏయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కాగా మిగిలిన వారిని నగర పరిసర కళాశాలల నుంచి ఎంపికచేస్తారు. అలాగే.. రెండేళ్లపాటు సీమెన్స్ కంపెనీ నిపుణులు ఏయూలో వుంటారు. తొలుత ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆయా విభాగాల ఆచార్యులకు శిక్షణ ఇస్తారు.


ఏయూకు చేరిన యంత్రాలు

మరో వైపు విద్యార్థులకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇచ్చేలా షెడ్యూల్ రూపొందించనున్నారు. విద్యార్థులకు ఉచితంగానే శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ల్యాబ్‌ను వచ్చేనెలలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని కో ఆర్డినేటర్ ఆచార్య మల్లికార్జునరావు తెలిపారు. మిషనరీ దాదాపుగా వచ్చేసిందని, ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన పనులకు వర్సిటీ ఆమోదం తెలిపిందన్నారు.

విద్యార్థులకు ఎంతో ఉపయోగం

ఆచార్య పీఎస్ అవధాని, ప్రిన్సిపాల్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల



ఇంజనీరింగ్ చదివే విద్యార్థి బయటకు వెళ్లేసరికి తనకు సంబంధించిన విభాగంలో నైపుణ్యత కలిగి వుండాలి. ప్రస్తుతం విద్యార్థులలో నైపుణ్యత లోపించడంతో లక్షలలో వచ్చే వారిలో వేలల్లో ఉపాధి లభిస్తోంది. తీరా కంపెనీలు ఎంపికచేసిన తరువాత అక్కడ శిక్షణ ఇవ్వాల్సి వస్తోంది. ఇటువంటి పరిస్తితులను గుర్తించిన సీమెన్స్.. కళాశాల స్థాయిలోనే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. శిక్షణ కోసం కళాశాలలోనే ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు కంపెనీలకు ఎంపికైతే వృత్తిలో రాణించడానికి దోహదపడుతుంది.

100 ఎకరాల అటవీ భూమికి స్కెచ్‌పై కదిలిన యంత్రాంగం

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): చినగదిలి సర్వే నంబర్ ఒకటిలోని 100 ఎకరాల అటవీ భూమిని కొట్టేసేందుకు కొంతమంది చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా యంత్రంగం చర్యలు ప్రారంభించింది. 'వంద ఎకరాల అటవీభూమికి స్కెచ్' శీర్షికన ఆంధ్రజ్యోతిలో గురువారం ప్రచురితమైన కథనంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఆభూమికి సంబంధించిన వివరాలతోపాటు ఆభూమిని రిజిస్ట్రేషన్ చేయాలంటూ కోర్టులో వేసిన కేసు వివరాలను కూడా అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ఆదేశించినట్టు తెలిసింది. దీంతో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సీసీఎఫ్‌కు ఆ భూమి వివరాలను అందజేయడంతోపాటు ఆదివారం కోర్టులో అఫిడవిట్ ఫైల్ చేయాలని ఆదేశించినట్టు సమాచారం. పిటిషన్‌లో కక్షిదారులు జతచేసిన పత్రాలను పరిశీలించిన తర్వాత అవసరమైతే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలించాలని కలెక్టర్ సీసీఎఫ్‌ను కోరినట్టు తెలిసింది.

కార్యకర్తల శిక్షణ

కార్యక్రమానికి హాజరు తప్పనిసరి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు

మహారాణి పేట: ఉత్తరాంధ్రలో నిర్వహిస్తున్న టీడీపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి అందరూ కచ్చితంగా హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశించారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జిల్లా, అర్బన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ నుంచి రెండు నెలలపాటు జరగబోయే ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంపై చర్చించారు. నియోజకవర్గాల్లో బూత్ కమిటీల నియామకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు కేంద్రాల్లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి క్యాడర్ తప్పనిసరిగా హాజరుకావాలని బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి బుద్ధా నాగజగదీశ్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పట్టాభిరామ్, పంచకర్ల, జగదీశ్

పథకాల అమలుపై కేంద్రమంత్రి సమీక్ష

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి రామ్‌దాస్ అథేవాలే ఆరా తీశారు. గురువారం సాయంత్రం విశాఖ నగరానికి వచ్చిన ఆయన ప్రభుత్వ అతిథిగృహంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జేసీపీ నాగేంద్రకుమార్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమానికి జిల్లాలో అమలు చేస్తున్న పలు పథకాలను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, షెడ్యూల్డ్ కులాలు, తెగలపై దాడులు, అత్యాచారాల నివారణకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ వసతిగృహాలు, విద్యార్థులకు అందజేస్తున్న పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలు, కులాంతర వివాహాలకు అందజేస్తున్న నగదు ప్రోత్సాహకాల వివరాలు తెలిపారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమణమూర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మహాలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ మురళి, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారులు హాజరయ్యారు.

'దళితుల హక్కుల విషయంలో రాజీలేదు'

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): ఎన్‌డీఏ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంలో రిపబ్లికన్ పార్టీ భాగస్వామ్యమైనా దళితుల హక్కులు కాపాడే విషయంలో రాజీలేదని కేంద్రమంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు రామదాస్ అథేవాలే అన్నారు. రిపబ్లికన్ పార్టీ ఏపీ శాఖ, దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా రామదాస్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసినా రిపబ్లికన్ పార్టీ సిద్ధాంతాలను కొనసాగిస్తామన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అన్ని హక్కులు దళితులకు అందాలని అన్నారు. కార్యక్రమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏపీ శాఖ అధ్యక్షుడు డాక్టర్ వెంకటస్వామి, ఏయూకు చెందిన ఆచార్యులు వై సత్యనారాయణ, ఎన్ఎడీపాల్, సుబ్బారావు, పలు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

పార్శిల్ రవాణాలో ముందుండాలి

ఆర్టీసీ ఈడీ శశిధర్


ప్రారంభిస్తున్న శశిధర్

విశాఖపట్నం: పార్శిల్ రవాణాలో ఆర్టీసీ ముందుండాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కమర్షియల్) ఆర్.శశిధర్ ఆర్టీసీ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రయాణికుల రవాణా వల్ల వచ్చే ఆదాయానికి తోడ్పాటుగా కమర్షియల్ ఆదాయం కూడా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. హనుమంతువాక జంక్షన్‌లో, మద్దిలపాలెం ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పార్శిల్ కౌంటర్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం డిపోలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ రవాణా సౌకర్యాలుండే అన్ని గ్రామాలకు ఆర్టీసీ పార్శిల్ రవాణా సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో ఆర్టీసీలో కార్గో సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్) అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (అర్బన్) సుధాబిందు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్) ప్రవీణ్‌కుమార్, మద్దిలపాలెం డిపో మేనేజర్ ఎ.కవిత, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుచేయాలి

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని ఏపీ షెడ్యూల్ కులాల సహకార ఆర్థిక సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విజయకుమార్ జీశ్రీకర్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవోలు, బ్యాంకర్లు, జిల్లా అధికారులతో పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ కొత్త లబ్ధిదారుల ఎంపిక ఆగస్టు 15 నాటికి పూర్తిచేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.


19న ఉద్యమ గీతాల ఆవిష్కరణ

జగదాంబ సెంటర్: ప్రత్యేక హోదా పోరాటంలో భాగంగా ఈ నెల 19న అనకాపల్లిలోని రావుగోపాలరావు కళాక్షేత్రంలో విద్యార్థుల సమక్షంలో ఉద్యమ గీతాల ఆవిష్కరణ చేపట్టనున్నట్టు ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంతో సఖ్యతగా ఉంటేనే సాధించుకోగలమని చంద్రబాబు మూడున్నరేళ్లుగా మాటలు మాత్రమే చెప్పి నెట్టుకొస్తున్నారని విమర్శించారు. ఒక్క ప్రధాన అంశాన్ని కూడా నెరవేర్చలేకపోయారని ఎద్దేవా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్, వెనుకబడిన ఉత్తరాంధ్రకు నిధుల కేటాయింపు తదితర అంశాలన్నిటిని కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే జోన్ కూడా ఎన్నికల ముందు ఇవ్వాలని చూడడం నీచ రాజకీయమన్నారు. రైల్వే జోన్ ఇచ్చి కేకే లైన్ ఆపాలని చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు స్టాలిన్, మాజీ వీసీ జార్జ్ విక్టర్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చలసాని శ్రీనివాసరావు

యుద్ధప్రాతిపదికన పనులు





- బీచ్‌లో శరవేగంగా టీయూ 142 విమాన అమరిక
- నిపుణుల బృందం ఆధ్వర్యంలో అసెంబ్లింగ్




పనులు చేపడుతున్న నిపుణుల బృందం

బీచ్ రోడ్డులో కురుసుర ఎదురుగా ఏర్పాటుచేస్తున్న టీయూ 142 యుద్ధ విమానం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొన్నాళ్ల క్రితం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఈ విమానాన్ని పలుభాగాలుగా విడదీసి వాహనాల్లో నిర్దేశిత స్థలానికి చేర్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ భాగాలన్నింటినీ మళ్లీ ఒక్కటి చేసి విమానంగా రూపకల్పన చేస్తున్నారు. 'తాల్' అనే సంస్థకు చెందిన ఇంజనీరింగ్ నిపుణుల బృందం సభ్యులు ప్రస్తుతం విమానం ప్రధాన భాగం, రెక్కల అమరిక పనులు చేపడుతున్నారు. మరో ఇరవై రోజుల్లో మొత్తం విడిభాగాల కూర్పు పూర్తవుతుందని భావిస్తున్నారు. - బీచ్ రోడ్డు

చోదక శక్తి



టెస్ట్ ట్రాక్...ఆనుకుని కంటైనర్ హౌస్

- అభివృద్ధి పథాన గాజువాక ఆర్టీఓ కార్యాలయం
- దాతల సాయంతో పలు సౌకర్యాల కల్పన
- నూతన కార్యాలయం కావడంతో ఒకప్పుడు ఇబ్బందులు
- వర్షం వస్తే రెండు రోజులపాటు అవస్థలే
- గెడ్డపోరంబోకు స్థలంలో తప్పని సమస్యలు
- ఆర్టీఓ కృషితో ముందుకు సాగిన పనులు
- మౌలిక వసతులు సమకూరడంతో వాహన చోదకుల్లో ఆనందం

ప్రభుత్వమే అన్నీ సమకూర్చాలని ఎదురు చూసే కంటే దాతల సహకారంతో ప్రయత్నిస్తే ఎలా ఉంటుంది? ఈ ఆలోచన సత్ఫలితాలివ్వడంతో గాజువాక ఆర్టీఓ కార్యాలయం సిబ్బంది సంతోషిస్తున్నారు. ఒకప్పుడు వర్షం కురిస్తే నిలబడడానికే ఇబ్బందులు పడేచోట దాతల సాయంతో చక్కని సదుపాయాలు కల్పించి వాహన చోదకుల వద్ద మార్కులు కొట్టేశారు.



ఆంధ్రజ్యోతి-గాజువాక

నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు వచ్చి వెళ్లాల్సిన ఆ కార్యాలయం ప్రాంగణానికి ఒకప్పుడు పక్కా రోడ్డు కూడా ఉండేది కాదంటే నమ్మగలరా? కచ్చా రోడ్డులో అష్టకష్టాలు పడి వెళ్లినా అక్కడ నిలువనీడగాని, గట్టిగా ఉండే స్థలంగాని కరువయ్యేది. వానొస్తే బురద, ఎండస్తే మలమలమాడి పోయే పరిస్థితులే ఎదురయ్యేవి. అటువంటి చోటుకు ఇప్పుడు పక్కా రోడ్డు ఏర్పాటైంది. కంటైనర్ హౌస్ సిద్ధమయింది. చక్కని సదుపాయాలు సమకూరాయి. అధికారుల చొరవకు దాతల సాయం తోడుకావడంతో సాధించిన సత్ఫలితం. రవాణాశాఖ గాజువాక కార్యాలయ ప్రాంగణంలో పరిస్థితి ఇది. ఆటోనగర్‌లో శిథిల భవనంలో కొనసాగుతున్న ఈ కార్యాలయాన్ని అగనంపూడిలో నిర్మించిన సొంత భవనంలోకి గత ఏడాది నవంబర్‌లో మార్చారు. ప్రభుత్వ నిధులతో భవనాన్ని నిర్మించారుగాని మిగిలిన అంశాలు పట్టించుకోక పోవడంతో అధికారులే నడుంబిగించాల్సి వచ్చింది. గెడ్డపోరంబోకు స్థలంలో కార్యాలయం నిర్మించారు. ఇది లోతట్టు ప్రాంతం కావడంతో అభివృద్ధి పనులకు లక్షలాది రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి. ప్రారంభంలో మట్టి నేలపై డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించేవారు. అప్పుడప్పుడు కురిసిన వర్షాలకు వాహనదారులు నానా అవస్థలు పడడంతో భవిష్యత్తులో మరిన్ని తిప్పలు తప్పవని గ్రహించి పలు సంస్థల సహకారం కోరారు. కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి సైతం వర్షం పడితే చిత్తడిగా మారేది. వరుసగా రెండు రోజులువర్షాలు కురిస్తే టెస్ట్ డ్రైవింగ్ నిర్వహించడం సాధ్యమయ్యేది కాదు. అటువంటి కార్యాలయం రూపురేఖలు ప్రస్తుతం మార్చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం, వాహన చోదకులు అవస్థలు పడుతుండడంతో పలు సంస్థల దాతల సహకారంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. ఒకప్పుడు సౌకర్యాల్లేక అల్లాడిన వాహన చోదకులు ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన సదుపాయాలు చూసి సంతోషిస్తున్నారు. ఆర్టీవోగా శివప్రసాద్‌కు బాధ్యతలు స్వీకరించాక కొత్త ప్రాంగణంలో సౌకర్యాల కల్పనపై ఆయన దృష్టి సారించారు. సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసి సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

దాతల సహకారంతోనే అభివృద్ధి



నిత్యం వందల సంఖ్యలో వచ్చే వాహన చోదకుల అవస్థలు చూడలేక పోయేవాళ్లం. సౌకర్యాల్లేక ఎదురవుతున్న ఇబ్బందుల పట్ల ఆవేదన కలిగేది. దీంతో ఎలాగైనా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో దాతల సహకారం కోరాం. ఒక్కోపనిని ఒక్కో సంస్థకు అప్పగించడంతో ఒక్కొక్కటిగా అన్ని సౌకర్యాలు సమకూర్చుకోగలిగాం. రానున్న రోజుల్లో ఈ ప్రాంగణాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం.

- శివప్రసాద్, ఆర్టీవో, గాజువాక



రూ.20 లక్షల వ్యయంతో సౌకర్యాలు

ప్రాంగణం అభివృద్ధికి ఇప్పటి వరకు దాదాపు రూ.20 లక్షలు వ్యయం చేశారు. ఇది ఏ దాత ఒక్కరి వల్లో కాదన్న ఉద్దేశంతో ఆర్టీఏ అధికారులు వివిధ సంస్థలు, పరిశ్రమల అధికారులతో ఉన్న పరిచయాలను వినియోగించుకుని సాయం కోరారు. గెడ్డ స్థలంల కార్యాలయం నిర్మించినందున ముందు లోతట్టు ప్రాంతాన్ని మట్టితోపూడ్చి చదునైన స్థలంగా తీర్చిదిద్దారు. వర్షాలకు రహదారి బురదమయం కాకుండా జిప్సమ్ వేశారు. ద్విచక్ర వాహనాలు, కార్ల డ్రైవింగ్ పరీక్షలకు అవసరమైన టెస్ట్ ట్రాక్‌ను నిబంధనల మేరకు పక్కాగా నిర్మించారు. ఆయా పరీక్షలను పర్యవేక్షించే మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ల కోసం కౌంటైనర్ హౌస్ ఏర్పాటు చేశారు. వాహన చోదకులు ప్రతి విషయాన్ని తెలుసుకునేలా ఎక్కడికక్కడ బోర్డులు ఏర్పాటు చేశారు. అంతర్గతర రోడ్లు అభివృద్ధి చేశారు. వివిధ సేవలకు సంబంధించిన దరఖాస్తులు, ఫీజుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఏర్పాటుచేశారు. పరిసరాల్లో గార్డెనింగ్ కోసం కడియం నుంచి తెచ్చిన వేలాది మొక్కలు నాటారు. వాహనచోదకుల కోసం వేచిఉండు గదిని నిర్మించారు. మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేసి మంచి నీటి సదుపాయ కల్పించారు. ఆయా అభివృద్ధి కార్యక్రమాలతో నిత్యం వందల సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి వచ్చినా ఇబ్బంది లేకుండా అవసరమైన సదుపాయాలు సమకూర్చారు.



ఏ రంగంలోనైనా నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ ఇతోధికంగా సాయపడుతుంది. ముఖ్యంగా కళారంగాల్లో రాణించాలంటే ప్రత్యేక తర్ఫీదు తప్పనిసరి. నటన వంటి సున్నితమైన విభాగంలో పలు అంశాలను ఔపోసన పట్టాలంటే నిపుణుల ఆధ్వర్యంలో అభ్యసనతో మంచి ఫలితాలు సాధించవచ్చు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తొట్టతొలిసారి ఏర్పాటు చేసిన 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా' నెలరోజుల వర్క్‌షాప్ ఔత్సాహికులకు ఉపయుక్తమైన శిక్షణ అందజేసే దిశగా సాగిపోతోంది.



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యాక్టింగ్ వర్క్‌షాప్

- నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సాయంతో ఏర్పాటు
- నెల రోజులపాటు పలు అంశాల్లో తర్ఫీదు
- తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర ప్రాంతాల ఔత్సాహికులు హాజరు
- హావభావాలు, వాచకం తదితర అంశాలపై శిక్షణ
- ఇదో మంచి ప్రయత్నం అంటున్న నిపుణులు

నటనాలయం



ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

నటించడం కాదు జీవించగలిగిన వారే ప్రేక్షకుల మన్ననలు సొంతం చేసుకోగలరు. అందువల్ల నటించాలన్న కోరిక ఒక్కటే సరిపోదు. అందుకు తగిన హావభావ వ్యక్తీకరణ, వాచక ప్రయోగం వంటివి ఎంతో ముఖ్యం. ఆంధ్ర విశ్వవిద్యాలయం టీఎల్ఎన్ సభామందిరంలో ప్రారంభమైన నటనలో శిక్షణ (థియేటర్ ఆర్ట్స్) ఈ దిశగా తొలి అడుగు. గత నెల 27న ప్రారంభమైన ఈ శిక్షణ ఈనెల 27వ తేదీ వరకు కొనసాగుతుంది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతోపాటు బెంగలూరు, ఉత్తరాఖండ్ ప్రాంతాల నుంచి వచ్చిన ఇరవై ఐదు మంది ప్రస్తుతం ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సాయంతో థియేటర్ ఆర్ట్స్‌లో అన్ని రకాల అంశాలపై ప్రతి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ అందజేస్తున్నారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా నుంచి ఏడుగురు నిపుణులు వచ్చారు. నగరానికి చెందిన నాట్యసుధ సంస్థ ఏయూ వేదికగా నెలరోజుల వర్క్‌షాపును నిర్వహిస్తోంది. ఇక్కడ శిక్షణ పొందేందుకు పదో తరగతి అర్హతగా నిర్ణయించారు. అయితే పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులు, పీహెచ్‌డీ చేసిన వారు కూడా హాజరయ్యారు. చదువుతో సంబంధం లేకుండా థియేటర్ ఆర్ట్స్‌పై మక్కువ, సొంత అభిరుచులు, ఇష్టాఇష్టాల మేరకు వీరు శిక్షణకు పొందేందుకు సిద్ధమయ్యారు. కొందరికి ఇప్పటికే ఈ రంగంలో ప్రవేశం ఉండగా, మరికొందరు జిజ్ఞాసతో వచ్చారు. నటుడిగా మరిన్ని మెలకువలు నేర్చుకోవడం, సమాజానికి మేలు చేసే అంశాలపై ప్రజల్ని చైతన్య పర్చడమే ఈ వర్క్‌షాపు ప్రధాన ఉద్దేశం. తెలుగు థియేటర్ ఆర్ట్స్ హిస్టరీ, హిస్టరీ ఆఫ్ ఇండియన్ థియేటర్ ఆర్ట్స్, హిస్టరీ ఆఫ్ వరల్డ్ థియేటర్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. దీనివల్ల ప్రపంచ సంస్కృతులపై ప్రవేశం కలుగుతుందన్నది నిర్వాహకుల అభిప్రాయం.

నటుడు వేదికపై ఎలావుండాలి?

వృత్తిపరంగా నటుడు పరిపూర్ణత సాధించాలంటే నటన ఒక్కటే సరిపోదు. వేదికపై నటించే సమయంలో అన్ని రకాల అంశాలపై ఆయనకు పట్టుండాలి. నటన, హావభావాలు, వాచకం, భావ్యక్తీకరణ, దర్శకత్వం, కథా నైపుణ్యత, అలంకరణ, సంగీతం...ఇలా భిన్న అంశాలలో ప్రవేశం ఉండాలి. ఈ తరహా శిక్షణ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో అందజేస్తారు. నటన, దాని అనుబంధ అంశాలపట్ల అభిరుచి ఉండే యువత కోసం దేశవ్యాప్తంగా వర్క్‌షాప్‌లు నిర్వహిస్తుంటారు. ప్రతి అంశంపై శిక్షణ కఠోరంగా ఉంటుంది. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో శిక్షణ పొందిన వ్యక్తికి, ఇతర చోట్ల తర్ఫీదు పొందిన నటుడికి మధ్య తేడా ఉంటుంది. ఆ తేడా ఏమిటన్నది స్పష్టంగా తెలిసేటటువంటి పరిస్థితులు ఇక్కడ శిక్షణలో కనిపిస్తున్నాయి.



నేర్చుకునేందుకు ఇదో మంచి వేదిక



హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో థియేటర్ ఆర్ట్స్ విభాగంలో పరిశోధన చేస్తున్నాను. నెల రోజుల శిక్షణలో విద్యార్థులకు పలు అంశాలు నేర్పేందుకు వచ్చాను. విశాఖతో పోల్చితే హైదరాబాద్‌లో ఈ రంగానికి ఎక్కువ అవకాశాలు ఉంటున్నాయి. నటన ఒక్కటే కాదు, మేకప్, సంగీతం, కాస్ట్యూమ్ డిజైన్‌లో శిక్షణ ఉంటుంది. సినిమా, టీవీల్లో అవకాశాలు బాగా ఉంటాయి. సమాజంలో కొత్తగా వస్తున్న సామాజిక రుగ్మతలపై స్పందించాల్సి వచ్చినప్పుడు నటుడిగా విజయం సాధించినట్టు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా ఆయా వర్గాలకు మేలు జరుగుతుంది. అందుకు ఈ వర్క్‌షాప్ దోహదపడుతుంది.

- బషీర్, థియేటర్ ఆర్ట్స్ పరిశోధకుడు

ఏపీలో తొలి వర్క్‌షాప్



ఏయూఓ వర్క్‌షాపు నిర్వహణకు రెండేళ్ల నుంచి ప్రయత్నించి చివరికి విజయం సాధించాం. ఏపీలో ఇటువంటి వర్క్‌షాప్ నిర్వహించడం ఇదేతొలిసారి. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా నుంచి ఏడుగురు నిపుణులు వచ్చారు. నెలరోజుల శిక్షణలో నటన, ఉచ్ఛారణ, దర్శకత్వం, హావ భావాలు తదితర అంశాలపై ప్రతి రోజూ శిక్షణ ఉంటుంది. ప్రతి ఒక్కరూ నటుడిగా కాకుండా సమాజానికి మేలు చేసేలే తీర్చిదిద్దుతాం. శిక్షణ పొందిన తరువాత అనేక రంగాల్లో అవకాశాలు దొరుకుతాయి. టీవీ/సినిమా రంగంలో అనేక అంశాల్లో వీరికి ప్రాధాన్యత ఉంటుంది. ఇతర రంగాలకు థియేటర్ అర్ట్స్ విస్తృతం కావడంతో అవకాశాలుంటాయి. ఈ రంగంలోకి వచ్చేవారు సొంత ఆలోచనలకు ప్రాధాన్యం ఇస్తారు.


- చలసాని జయప్రద, నాట్యసుధ వ్యవస్థాపకులు

థియేటర్ ఆర్ట్స్ విస్తృతమైంది

ఒకప్పుడు థియేటర్ ఆర్ట్స్ కొన్ని ఎంపిక చేసిన కావ్యాలకు మాత్రమే పరిమితం. వాటినే నాటకాలుగా మార్చి ప్రదర్శనలు ఇచ్చేవారు. ఇప్పుడు ఈ రంగం ఇతర అంశాలవైపు విస్తరించింది. కేవలం నటనకే కాదు, అనేక రంగాల్లో థియేటర్ ఆర్ట్స్ నైపుణ్యత అవసరంగా భావిస్తున్నారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా నిపుణులు ప్రస్తుతం ఐఐటీలు/కార్పొరేట్ సెక్టార్, ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులకు శిక్షణ ఇస్తున్నారు. వృత్తిపరమైన ఒత్తిడి నుంచి బయటపడడం, సవాళ్లను అధిగమించడం వంటి అంశాలపై థియేటర్ ఆర్ట్స్‌లో శిక్షణ దోహదపడుతుంది. ఢిల్లీ, హైదరాబాద్, ఐఐటీలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఎన్టీపీసీలో అధికారులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్‌లో థియేటర్ ఆర్ట్స్ నిపుణుల సాయం తీసుకుంటున్నారు.



అన్ని ప్రాంతాల్లో ఉండాలి



మానవ నాగరికతలో సాంస్కృతిక అంశం మమేకమై ఉంటుంది. మన సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు పంచాలి. ఇందుకు అనేక రంగాలు ఉన్నాయి. వాటిలో థియేటర్ అర్ట్స్ ఒకటి. మన సంస్కృతి ప్రజలకు చెప్పేందుకు ఈ రంగం ఒక వాహకం వంటిది. కేవలం పురాణాలు, చరిత్ర, గత సామాజిక నేపథ్యంలో అనేక ప్రదర్శనలు ఇచ్చేవాళ్లం. ఇప్పుడు కేవలం ప్రదర్శనలకే కాకుండా మిగిలిన రంగాలకు థియేటర్ ఆర్ట్స్ విస్తరించింది. మనిషి పరిపూర్ణత సాధించేందుకు ఈ రంగంలో శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుంది. ఇప్పటికే ఉన్నత విద్యా సంస్థలలో శిక్షణ అందజేస్తున్నాం. పాఠశాల స్థాయిలో పాఠ్యాంశంగా చేర్చుతూ ఎన్‌సీఈఆర్‌టీ చాలాకాలం క్రితం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో దేశంలో అన్ని భాషలలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగాలు ఏర్పాటు చేయాలి. ఒత్తిడి నుంచి విద్యార్థి, ఉద్యోగి, కార్పొరేట్ నిపుణుడు బయటపడాలంటే నటనలో స్వల్పకాలిక శిక్షణ ఎంతగానో ఉపయోపడుతుంది.

- ఎం.కె.రైనా, ఫ్రీలాన్సర్, థియేటర్ ఆర్ట్స్ డివిజన్





సినిమా గైడ్



● **నక్షత్రం :** శ్రీ వెంకటేశ్వర, విమ్యాక్స్-1, సంగం, శ్రీరామా, శ్రీలక్ష్మీనరసింహ స్ర్కీన్-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం)

● **దర్శకుడు :** శ్రీకన్య, విమ్యాక్స్-2, కామేశ్వరి, సత్యం (గోపాలపట్నం)

● **ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం)

● **గౌతమ్‌నంద :** మెలోడి, శరత్, శ్రీలక్ష్మీనరసింహ స్ర్కీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)

● **నిన్ను కోరి :** శ్రీ లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్ర్కీన్-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం)

● **వాసుకి :** పరమేశ్వరి (కంచరపాలెం),

● **గ్రీన్‌కార్డ్ :** గోకుల్ (మ్యాట్నీ, సెకెండ్‌షో)

● **వశం :** గోకుల్, మౌర్య (గోపాలపట్నం)

రైతు బజార్‌లో ధరలు


ధరలు	(కిలో/ రూ.ల్లో)		
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	22
ఆగాకర	120	చేమదుంపలు	30
ఆగాకర(హైబ్రీడ్)	38	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	34
ఆనప	14	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	18	బంగాళాదుంపలు	11
బెండకాయలు	28	ఉల్లిపాయలు	20
బరబాటి	24	ఉల్లిపాయలు (దేశీవాళి)	20
బీన్స్	52	టమాటా	46
బీన్స్ పిక్కలు	55	టమాటా(హైబ్రీడ్)	46
బీట్‌రూట్	22	మునగకాయలు (కిలో)	42
వంకాయలు (తెలుపు)	36	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	34	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	18	దేవుడు చిక్కుడు	80
క్యాబేజీ	13	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	14	వెల్లుల్లి	55
కాప్సికమ్	46	కాలీఫ్లవర్	30
దొండకాయలు	32	మిర్చి (నలుపు)	46
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	40
కీరదోస	22	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	20

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	70.00	70.00
విత్ స్కిన్	98.00	110.00
స్కిన్ లెస్	116.00	120.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	318
విజయనగరం	322
శ్రీకాకుళం	322

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

ఎల్‌ఐసీలో చోరీ రాంజీనగర్ ముఠా పనే!

● సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితులు గుర్తింపు

● నిందితులను అదుపులోకి తీసుకునేందుకు తమిళనాడుకు ప్రత్యేక బృందం

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఎల్‌ఐసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన చోరీ కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు. తమిళనాడులోని రాంజీనగర్ కు చెందిన ఏడుగురు సభ్యుల ముఠా నేరానికి పాల్పడినట్టు గుర్తించారు. దీంతో నిందితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక బృందం అక్కడికి బయలుదేరి వెళ్లింది. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఎల్‌ఐసీ ప్రధాన కార్యాలయంలోని సిటీ బ్రాంచిలోకి బుధవారం మధ్యాహ్నం కొందరు వ్యక్తులు ప్రవేశించి క్యాష్‌కౌంటర్‌లోని ఉద్యోగిని దృష్టి మరల్చి కౌంటర్‌లోని రూ.1.7 లక్షలు అపహరించుకుని పోయిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఎల్‌ఐసీ కార్యాలయంలోని సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా.. ఏడుగురు చోరీకి పాల్పడినట్టు గుర్తించారు. వారంతా హిందీ మాట్లాడుతున్నారని, తమ దృష్టి మరల్చి చోరీకి పాల్పడ్డారని బాధిత ఉద్యోగిని చెప్పడంతో కేప్‌మోరీస్ గ్యాంగ్ పనిగా పోలీసులు అనుమానించారు. దీంతో ఆయా గ్యాంగ్‌లు ఎక్కడెక్కడ వున్నాయనే దానిపై ఆరా తీశారు. అందులో భాగంగా బిహార్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని పోలీసులకు సీసీ ఫుటేజీ ఆధారంగా రూపొందించిన ఫొటోలను పంపించారు. పోలీసులు పంపించిన ఫొటోలను పరిశీలించిన తమిళనాడులోని రాంజీనగర్ పోలీసులు వారిలో నలుగురిని గుర్తించారు. వారికి సంబంధించిన వివరాలను నగర పోలీసులకు అందించడంతో నగర పోలీసులు గురువారం ఉదయం ఒక ప్రత్యేక బృందాన్ని అక్కడికి పంపించారు. నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీసీఎస్ ఏసీపీ గోవిందరావు తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో అర్ధరాత్రి తనిఖీలు



ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేస్తున్న పోలీసులు

విశాఖపట్నం : విశాఖ రైల్వేస్టేషన్‌లో భద్రతా చర్యలు పటిష్టం చేయడంలో భాగంగా రైల్వే పోలీసులు బుధవారం అర్ధరాత్రి తనిఖీలు కొనసాగించారు. ప్లాట్‌ఫాంలపై గస్తీ తిరుగుతూ రైళ్ల కోసం నిరీక్షించే ప్రయాణికుల లగేజీలను సోదాలు చేయడంతో పాటు పలు వివరాలు ఆరా తీశారు. రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశించే వారితో పాటు ప్లాట్‌ఫాంలపై తిరుగాడే వ్యక్తులను నిశితంగా పరిశీలించి అనుమానాస్పదంగా కనిపించిన వారిని విచారించారు. టికెట్ లేకుండా ప్లాట్‌ఫాం, పాదచారుల వంతెన మీద విశ్రాంతి తీసుకునే వ్యక్తులను స్టేషన్ బయటకు తరలించారు. పార్శిల్ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి దిగుమతి, ఎగుమతి వస్తులను తనిఖీలు చేపట్టారు. అలాగే సామాన్లు భద్రపరిచే గది వద్ద నిఘా ఉంచారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి మూడు గంటల వరకు సుమారుగా రైళ్ల రాకపోకలు జరిగే అవకాశాలు లేకపోవడంతో ఆ సమయంలో స్టేషన్‌లో కేవలం టికెట్ పొందిన ప్రయాణికులు మినహా మిగిలినవారిని బయటకు తరలించే చర్యలు చేపట్టారు.

డ్రోన్లతో గుట్టు రట్టు

(మొదటి పేజీ తరువాయి)


రెవెన్యూ సిబ్బంది సిట్ అధికారులకు సహకరించడం లేదు. రికార్డులు మరిచిపోయామని, అందుబాటులో లేవని సమాధానాలు చెబుతున్నారు. ఆక్రమణలు ఎన్నాళ్ల నుంచి వున్నాయో కూడా తాము చెప్పలేమని బుకాయిస్తున్నారు. దీంతో సిట్‌కు సరైన సమాచారం అందడం లేదు.

లీక్ అవుతున్న సమాచారం

సిట్‌కు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై 2,500కు పైగా ఫిర్యాదులు అందాయి. వాటికి సంబంధించిన రికార్డులు, ఇతర సమాచారం కావాలని ఆర్డీఓల ద్వారా సంబంధిత మండలాల తహసీల్దార్లకు ఫిర్యాదు కాపీలను పంపుతున్నారు. తహసీల్దార్ల నుంచి ఆ సమాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి వెళ్లిపోతోంది. దాంతో వారు ఫిర్యాదు చేసిన వారి దగ్గరకు వెళ్లి గొడవ పడుతున్నారు. కొన్ని కేసులు ఈ విధంగా క్లిష్టమవుతున్నాయి. స్వయంగా ఒక ప్రజాప్రతినిధికే ఈ సమస్య ఎదురైంది. సదరు నేత తన నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సిట్‌కు ఫిర్యాదు చేశారు. ఆ విషయం రెవెన్యూ సిబ్బంది ద్వారా సదరు ఆక్రమణదారుడికి వాట్సాప్‌లో చేరింది. వెంటనే ఆయన నేరుగా ప్రజాప్రతినిధి దగ్గరకు వెళ్లి, 'నేనేమి అన్యాయం చేశాను. నాపై ఫిర్యాదు చేశారు?' అంటూ నిలదీసినంత పనిచేశాడు. దాంతో ప్రజాప్రతినిధి మాటల కోసం తడుముకోవలసి వచ్చింది. తనకేమీ తెలియదని, ఫిర్యాదు చేయలేదని చెప్పగా, నా దగ్గర సాక్ష్యం వుంది అంటూ ఆక్రమణదారుడు తనకు ఫోన్‌లో వచ్చిన సమాచారాన్ని చూపడంతో నాయకుడు విస్తుపోవలసి వచ్చింది.

రద్దు చేసుకుంటే వీపు విమానం మోతే!

(మొదటి పేజీ తరువాయి)



రద్దు చేసిన టికెట్

టిక్కెట్ ధర వుంటే మరుసటి రోజు ప్రయాణానికి టిక్కెట్ కోరితే ప్రతి సంస్థ కూడా రూ.10 వేలకు తక్కువ లేకుండా వసూలు చేస్తున్నాయి. అయితే అదే సంస్థలు ముందుగా బుక్ చేసుకున్న టిక్కెట్‌ను రెండు రోజుల ముందుగానే రద్దు చేసుకున్నా పూర్తి మొత్తం వెనక్కి ఇవ్వడం లేదు. పోనీ కొన్న ధరలో సగమైనా ఇస్తున్నారా? అంటే అదీ లేదు. అసలు రద్దు చేసుకోవడమే దండగ అన్నట్టుగా చిల్లర డబ్బులు చేతికి ఇస్తున్నాయి. అవి విమానాశ్రయం నుంచి ఇంటికి ఆటోలో రావడానికి మాత్రమే సరిపోతాయి. అంత ఘోరంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల విశాఖపట్నానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారి హైదరాబాద్ నుంచి విశాఖపట్నం రావడానికి ఇండిగో సంస్థలో ఆగస్టు 4వ తేదీ ప్రయాణానికి జూలై 28నే టిక్కెట్ బుక్ చేసుకున్నారు. రూ.5,912 టిక్కెట్‌కు తీసుకున్నారు. ఆ రోజు ప్రయాణం చేయడానికి వీల్లేకపోవడంతో సదరు వ్యాపారి ఆగస్టు 2వ తేదీనాడే(48 గంటల ముందు) సంస్థకు ఫోన్ చేసి తన టిక్కెట్ రద్దు చేయాలని, డబ్బులు వాపసు ఇవ్వాలని కోరారు. దాంతో ఇండిగో సంస్థ ఎయిర్‌లైన్ పెనాల్టీ రూ.5,204, ఎంఎంటీ సర్వీసు ఫీజు రూ.300, కన్వీనియన్స్ ఫీజు రూ.200 పోను ఇంకా రూ.208 వెనక్కి వస్తాయంటూ సదరు వ్యాపారికి సమాచారం పంపింది. అది చూసి ఆయన అవాక్కయ్యారు. ప్రయాణం చేయాల్సిన రోజున రద్దు చేసుకుంటే ఇలా తక్కువ ఇచ్చినా ఫరవాలేదు గానీ రెండు రోజుల ముందుగానే రద్దు చేసుకున్నా... ఇంత భారీగా వడ్డన ఏమిటంటూ ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ ఈ టిక్కెట్ల రద్దుకు వసూలు చేసే ఫీజులపై దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని ఆ కేంద్ర మంత్రి అశోకగజపతిరాజు దృష్టికి తీసుకెళతామని ఏపీ విమాన ప్రయాణికుల సంఘం ఉపాధ్యక్షులు ఓరుగంటి నరేశ్‌కుమార్ తెలిపారు.

ఎంవీపీ కాలనీలో 22 తులాల బంగారం చోరీ

● విశ్రాంత బ్యాంకు ఉద్యోగి ఇంట్లో అపహరణ

ఆశీల్‌మెట్ట : తీర్థయాత్రకు వెళ్లిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి ఇంట్లో బుధవారం రాత్రి దొంగలు ప్రవేశించి సుమారు 22 తులాల బంగారు ఆభరణాలను అపహరించారు. దీనిపై సదరు ఉద్యోగి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంవీపీ జోన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.

ఎంవీపీ కాలనీలోని సెక్టర్-8లో విశ్రాంతి బ్యాంకు ఉద్యోగి వెంకటఅప్పారావు కుటుంబంతో నివాసం ఉంటున్నారు. అతను గత సోమవారం కుటుంబంతో తీర్థయాత్రకు బయలు దేరి వెళ్లారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం మొదటి అంతస్తులో అద్దెకు ఉంటున్న వారు వెంకటఅప్పారావు ఇంటి తలుపులకు వేసిన తాళం పగులగొట్టి ఉండడం, తలుపులు తెరచి ఉండడాన్ని గమనించారు. దీంతో వెంటనే వెంకటఅప్పారావు బంధువులకు సమాచారం అందించగా, వారు ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్టు గుర్తించారు. బాధితుడు వెంకటఅప్పారావు ఫోన్‌లో అందించిన సమాచారం మేరకు 22 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్టు భావిస్తున్నారు. క్రైం ఎస్‌ఐ గోవిందరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేధింపుల భర్తకు ఏడాది జైలు

గోపాలపట్నం : అదనపు కట్నం కోసం భార్యను వేధించిన ఓ భర్తకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువడింది. కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

స్థానిక చంద్రనగర్‌కు చెందిన పిట్టా శిరీషకు తగరపువలసకు చెందిన పిట్టా లోకేష్‌తో 2008లో వివాహమైంది. పెళ్లి సమయంలో శిరీష కుటుంబీకులు లోకేష్‌కు రూ.రెండు లక్షలు, ద్విచక్రవాహనాన్ని కట్నంగా ఇచ్చారు. అయితే పెళ్లయిన ఏడాది నుంచి అదనపు కట్నం తీసుకురావాలంటూ శిరీషను లోకేష్ వేధించేవాడు.ఈ క్రమంలో వేధింపులు అధికమవడంతో 2011లో శిరీష గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో భర్త లోకేష్‌పై కేసు పెట్టింది. నేరం రుజువు కావడంతో లోకేష్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ ఒకటో అదనపు కోర్టు న్యాయమూర్తి శేషయ్య తీర్పునిచ్చారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



మహారాణిపేట : కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందినట్టు రెండో పట్టణ పోలీసులు తెలిపారు. ఈ నెల ఒకటిన పార్వతి (48) ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనారోగ్యంతో స్పృహ తప్పింది. దీంతో స్థానికులు సమాచారం ఇవ్వడంతో 108 ద్వారా కేజీహెచ్‌కు తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ఆమె బుధవారం ఉదయం మృతి చెందింది. ఆమె పేరు తప్ప మిగతా వివరాలేవీ తెలియవని, బంధువుల సంబంధీకులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని రెండో పట్టణ పోలీసులు తెలిపారు.

రూ.25 లక్షలతో చిట్స్ నిర్వాహకురాలి పరారీ

ఆరిలోవ : స్థానిక హనుమంతవాక జంక్షన్ సమీపంలో గల సంజయ్ గాంధీ కాలనీలో వరలక్ష్మి చిట్స్ పేరిట ఓ మహిళ రూ.25 లక్షలకు టోకరా వేసి పరారైంది. అయితే దీనిపై పోలీసులకు ఎలాంటిఫిర్యాదు అందలేదు. వివరాలిలా ఉన్నాయి.

సంజయ్ గాంధీ నగర్‌లో ఉంటున్న ఓ మహిళ వరలక్ష్మి వత్రం పేరుతో కొన్నేళ్ల నుంచి చిట్స్ నిర్వహించేది. ఆమె చిట్స్ డబ్బులను సమయానికి ఖాతాదారులకు ఇస్తూ పరిసర వాసులకు తనపై నమ్మకాన్ని పెంచుకుంది. ఈ క్రమంలో చిట్స్ వ్యాపారాన్ని విస్తరించింది. అయితే ఇటీవల చిట్స్ పాడిన ఖాతాదారులకు డబ్బులు సకాలంలో ఇవ్వడం లేదు. ఏమని ప్రశ్నిస్తే... తనకు భారీ మొత్తంతో డబ్బు రావాల్సి ఉందని, కచ్చితంగా డబ్బులు చెల్లిస్తానని చెప్పింది. ఈ నేపథ్యంలో ఓ రాత్రి కుటుంబంతో సహా అదృశ్యమైంది. దీంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. అయితే, దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు..పక్కన ఆయనను కలిసిన రామకృష్ణంనాయుడు, నర్సింగరావు తదితరులు

రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తప్పనిసరి

రోస్టర్‌పాయింట్ అనుసరించి రిజర్వేషన్లు

మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధి అవసరం

ప్రతి గిరిజనుడికి సంక్షేమ ఫలాలు అందాలి

రాష్ట్ర శాసనసభ గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రోస్టర్ పాయింట్ అనుసరించి రిజర్వేషన్లు, అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్లను విధిగా అమలు చేయాలని అధికారులకు రాష్ట్ర శాసనసభ గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం విశాఖ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు జరుగుతున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఆయా పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి గిరిజనుడికీ చేరేలా చూడాలన్నారు. గిరిజనుల సమస్యలపై కమిటీ ఫిర్యాదులు స్వీకరిస్తుందని, వాటిని అధికారులు తక్షణం పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ప్రతి అధికారి బాధ్యతతో పనిచేసి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. ఇప్పటికీ అనేక మారుమూల ప్రాంతాల్లో గిరిజనులు కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యాధులు విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, సిబ్బంది పోస్టులన్నీ భర్తీ చేయాలన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు రాకుండా దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలి

శాసన మండలి సభ్యుడు విట్టపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యాశాఖకు సంబంధించి గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు సక్రమంగా అందడం లేదన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. బడి మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి బడిలో చదివించే ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలి

ఎమ్మెల్యే కేఎస్ఎస్ రాజు మాట్లాడుతూ ఏజెన్సీలో 11 మండలాలే కాకుండా మైదాన ప్రాంతంలోని వి.మాడుగుల నియోజకవర్గంలో 20 గిరిజన గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలన్నారు.

దీనికి సమాధానంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా శాఖల సంబంధించిన నిధుల ద్వారా మైదాన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు.

అక్రమ మైనింగ్‌లు ఆపాలి

గిరిజన ప్రాంతంలో అక్రమ మైనింగ్ ద్వారా నల్లరాయి క్వారీలు నడుపుతున్నారని, వాటికి అనుమతి ఎవరిచ్చారో చెప్పాలని అధికారులను ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రశ్నించారు. వి.మాడుగుల మండలంలో గిరిజనులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం లేదని, దీంతో గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక మంది నకిలీ గిరిజన ధ్రువీకరణ పత్రాలు పొంది ప్రభుత్వ పథకాలను అక్రమ మార్గంలో పొందుతున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని కోరారు. మారుమూల ప్రాంతంలో గిరిజనులకు నేటికీ సరైన సదుపాయాలు అందడం లేదన్నారు.

ఆంత్రాక్స్‌పై అవగాహన కల్పించాలి

శాసనమండలి సభ్యురాలు టి.రత్నాబాయి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంత్రాక్స్ వ్యాధిబారిన పడి అనేకమంది గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇటువంటి వ్యాధులు గిరిజన ప్రాంతంలో ఎందుకొస్తున్నాయనేది గుర్తించేందుకు వైద్య కళాశాలల విద్యార్థులతో గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచించారు. మాతాశిశు మరణాలు జరగకుండా అధికారులు పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నారు.

మలేరియా మందు పిచికారీ చేయాలి

అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీలో మలేరియా జ్వరాలు ఎక్కువగా ఉన్నందున అన్ని గ్రామాల్లో మలేరియా నివారణ మందును పిచికారీ చేయాలన్నారు. దీనికి కలెక్టర్ సమాధానమిస్తూ ఇప్పటికే ఏజెన్సీలో తొలివిడత 2500 గ్రామాల్లో స్ప్రేయింగ్ పూర్తయిందని, అవసరమైతే ఎమ్మెల్యే సూచన మేరకు మిగిలిన వెయ్యి గ్రామాల్లో కూడా స్ప్రేయింగ్ పూర్తిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ కమిటీ సభ్యులు కె.అప్పలనాయుడు, వుడా వీసీ బసంత్‌కుమార్, వి.రాజేశ్వరి, జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలపై వినతుల స్వీకరణ

గిరిజన సంక్షేమ కమిటీ సభ్యులు కలెక్టరేట్‌లో సమావేశానికి ముందు విశాఖలోని ప్రభుత్వ అతిథిగృహంలో పలువురి నుంచి గిరిజనుల సమస్యలపై వినతులు స్వీకరించారు. విశాఖ జిల్లా విజిలెన్స్ మానెటరింగ్ కమిటి సభ్యులు ఆర్.ఎస్.దొర, సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి కె.లోకనాథం, గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు ఎల్.చిట్టిబాబు, గిరిజన వైద్య ఉద్యోగుల సంఘ ప్రతినిధి డాక్టర్ అడపా రామకృష్ణం నాయుడు, డాక్టర్ నర్సింగరావు, రామ్‌గోపాల్ తదితరులు కమిటి అధ్యక్షుడు శ్రీనివాసరావును కలిసి గిరిజన ప్రాంతంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన అనేక సమస్యలను వివరించారు.

మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలి

ఫ్యాప్టో, జాక్టో సంఘాల డిమాండ్



ధర్నా శిబిరంలో ఫ్యాప్టో, జాప్టో సంఘాల నాయకులు

ఆశీల్‌మెట్ట, ఆగస్టు 3: మునిసిపల్ పాఠశాలల్లోని అన్ని తరగతులలో తెలుగు మీడియంను కొనసాగించాలని ఫ్యాప్టో, జాక్టో సంఘాలు డిమాండ్ చేశాయి. జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద గురువారం ఈ సంఘాలు సంయుక్తంగా ధర్నా నిర్వహించాయి. పాఠశాలలు ప్రారంభమై నలభై రోజులైనా పాఠ్య పుస్తకాలను అందించలేదని నినాదాలు చేశారు.

అనంతరం ఫ్యాప్టో అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పిలుపు మేరకు ధర్నా చేపట్టామని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజల అభీష్టానికి విరుద్ధంగా కార్యక్రమాలు చేపట్టడం దురదృష్టకరమని, వెంటనే అటువంటి చర్యలను విడనాడాలన్నారు. అన్ని మునిసిపల్ పాఠశాలల్లో మన మాతృభాష తెలుగులో విద్యాబోధనను కొనసాగించాలని... లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఏపీటీఎఫ్ కార్యదర్శి ఎన్.ధనుంజయరావు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు ఆయా కాలనీలలో నూతన పాఠశాలలను ప్రారంభించి టీచర్ పోస్టులు మంజూరు చేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.సింహాద్రప్పడు, కె.రాము, ఎ.ఎస్.నాయుడు, కోదండరామయ్య, ఎస్.పి.నాయుడు, పి.కృష్ణారావు, బీవీఎన్ కుమార్, సాంబశివరావు, నాగేశ్వరరావు, కృష్ణారావు, మధు, ధర్మేంద్రరెడ్డి, త్రినాథమూర్తి, కేవీఎస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు రేపు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 3: జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు శనివారం బుల్లయ్య కాలేజీలో నిర్వహించనున్నట్టు విశాఖపట్నం అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి డి.నాగేశ్వరరావు తెలిపారు. అండర్-14, 16, 18, 20 బాలబాలిక విభాగాలలో జరిగే ఎంపికల్లో పాల్గొనే అథ్లెట్లు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన అథ్లెట్లు ఈ నెల 19 నుంచి కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 98482 66315, 94403 16022 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఏడు నుంచి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 3: జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల ఏడు నుంచి 47వ రాష్ట్ర స్థాయి ఓపెన్ చదరంగం పోటీలు జరగనున్నట్టు జిల్లా చెస్ సంఘం కార్యదర్శి చీలా రమేష్ తెలిపారు. రామ్‌నగర్‌లోని లయన్స్ క్లబ్‌లో జరిగే ఈ పోటీల్లో రాష్ట్రంలోని వందలాది మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఈ టోర్నీలో పాల్గొనేందుకు జనవరి ఒకటి 1998న లేదా ఆ తర్వాత జన్మించినవారు అర్హులని, ఆసక్తిగల క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రంతో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 73864 70646, 96189 74244 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

గ్రామ సందర్శనలతోనే ప్రగతి

విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): అధికారులు వారంలో కనీసం రెండు రోజులు గ్రామాల్లో సందర్శిస్తేనే అభివృద్ధి సాధ్యమని జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ అన్నారు. మండలాభివృద్ధి అధికారులతో గురువారం సాయంత్రం జడ్పీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అధికారులు గ్రామాల్లో పర్యటిస్తేనే ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుందన్నారు. మండలాల్లో అభివృద్ధి కార్యాలయాలకు అనుబంధంగా ఉన్న ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఎంపీడీవోలదేనన్నారు. ఆస్తుల పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆస్తుల పరిరక్షణకు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఆయా కమిటీల సూచనల మేరకు ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేసి అన్ని గ్రామాలను ఓడీఎఫ్‌గా మార్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జయప్రకాశ్‌నారాయణ, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

What is Composite Cash Credit?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) d	14) b	19) a	24) a
1) a	5) e	10) d	15) e	20) a	25) b
2) e	6) a	11) b	16) a	21) e	26) b
3) e	7) a	12) e	17) a	22) a	27) b
4) d	8) a	13) b	18) b	23) b	28) a

Jobs ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. ఫాస్ఫారికామ్లాన్ని దేనితో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. ఫాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) హాలైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధ్రువ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం

34. కింది వాటిలో అత్యంత వల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పీజీ లీకేజీని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

		15) సి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) డి	34) డి	43) డి
1) సి	8) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
2) బి	9) ఎ	18) సి	27) సి	36) బి	45) బి
3) డి	10) బి	19) డి	28) సి	37) సి	46) ఎ
4) సి	11) సి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
5) డి	12) డి	21) ఎ	30) బి	39) ఎ	48) సి
6) బి	13) ఎ	22) సి	31) ఎ	40) బి	49) ఎ
7) బి	14) ఎ	23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు


టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 106
విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైదరాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఐఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటీస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్ ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డ్ కాపీ పంపాల్సిన చిరునామా: The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్



ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: వివిఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

అష్టలక్ష్మి వైభవం

- నాలుగో రూపంలో స్వామి, అమ్మవార్ల దర్శనం
- ఆలయానికి ఎంతో విశిష్టత

కొమ్మాది: కొమ్మాదిలోని అన్నంరాజు లేఅవుట్‌లోని సువిశాల ప్రాంగణంలో నిర్మించిన అష్టలక్ష్మి ఆలయానికి దేశ, విదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. నాలుగో రూపంలో స్వామి, అమ్మవార్లు దర్శనమిచ్చే ఆలయం దేశంలోనే ఇదే కావడంతో అంతటి విశిష్ట ప్రాచుర్యం కలిగింది. వివరాలిలా ఉన్నాయి... కొమ్మాదిలోని అన్నంరాజు లేఅవుట్‌లో 2010లో అష్టలక్ష్మి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. కేవలం తొమ్మిది నెలల్లో అష్ట లక్ష్మీసమేత లక్ష్మీనారాయణస్వామి వారి దేవాలయాన్ని పూర్తి చేసి మే5, 2011న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. ఈ దేవాలయంలోని లక్ష్మీనారాయణస్వామి విగ్రహాలను మహాబలిపురం నుంచి తీసుకువచ్చారు. ఈ ఆలయంలో ప్రధాన ఆలయంలో స్వామి చతుర్భుజుడై శంఖు, చక్ర, గదా,పద్మం ధరించి ఉండగా, అమ్మవారు వీణ, కమలం ధరించి ఉంటారు. స్వామికి ఇరువైపులా అష్టలక్ష్ములు ఉపాలయాలుగా ఉన్నాయి. ఈ ప్రాంగణంలోనే వైశాఖేశ్వరస్వామి ఆలయంతో పాటు బాలగణపతి, బాలసుబ్రహ్మణ్యం, మంగళ గౌరీదేవి ఉపాలయాలుగా ఉన్నాయి. ఈ క్షేత్రానికి పాలకుడిగా ఆంజనేయస్వామిని ప్రతిష్ఠించారు. తిరుమల తిరుపతి దేవస్థాన ఆగమ సలహాదారు చామర్తి జగ్గప్పలాచార్యుల పర్యవేక్షణలో ఆలయ నిర్మాణం జరిగింది. ఈ ఆలయంలో ఆదివారం ఆదిలక్ష్మి అమ్మవారికి, సోమవారం గజలక్ష్మి అమ్మవారికి, బుధవారం ఐశ్వర్యలక్ష్మి అమ్మవారికి, గురువారం సంతానలక్ష్మి అమ్మవారికి,శుక్రవారం ధనలక్ష్మి అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకుడు చామర్తి శ్రీధరాచార్యులు, సహాయ అర్చకులు రంప ప్రసన్నస్వామి తెలిపారు.



లక్ష్మీనారాయణస్వామి విగ్రహం

ఆలయంలో పూజలు

- ఫాల్గుణ పౌర్ణమి రోజున లక్ష్మి జయంతిని ఘనంగా నిర్వహించటంతో పాటు లక్ష్మి హోమం, కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు.
- అక్షయ తృతీయ నాడు ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తారు.
- శ్రావణ మాసం నెలరోజులూ అష్టలక్ష్మీ హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు జరుగుతాయి.
  దర్శన వేళలు: ఉదయం ఆరున్నర నుంచి పదకొండు గంటలవరకు..
- ప్రతిరోజు ఉదయం కుంకుమపూజలు, బాలభోగ నివేదన జరుపుతారు. సాయంత్రం పారాయణ, పవళింపుసేవ నిర్వహిస్తారు.



అష్టలక్ష్మి దేవాలయం

ప్రధాన సన్నిధిగా లక్ష్మీనారాయణుడు



ఈ దేవాలయంలో ప్రధాన సన్నిధిగా లక్ష్మీనారాయణ స్వామి వేంచేసి ఉన్నారు. స్వామి చతుర్భుజుడై శంఖు, చక్ర, గదా, పద్మం ధరించి ఉంటారు. అమ్మవారు వీణ, కమలం ధరించి ఉంటారు. ఇది స్వామి అమ్మవార్ల నాలుగోరూపం. స్వామివారు పదునాలుగు భువనాలను పాలించి అలసట చెందినప్పుడు ఈ రూపంలో అమ్మవారి వీణానాదంతో స్వామి సేదతీరుతారని ప్రతీతి. ఈ నాలుగో రూపంలో ఉన్న ఆలయం భారతదేశంలోనే మొట్టమొదటిది. ఇలాంటి ఆలయం ఇక్కడ నిర్మించడంతో దేశ, విదేశాల్లో ప్రాచుర్యం పొందింది.

- చామర్తి శ్రీధరాచార్యులు,
ఆలయ ప్రధాన అర్చకుడు

- ప్రతి పౌర్ణమికి లక్ష్మీనారాయణస్వామికి నవకలశస్నపన తిరుమంజనోత్సవం , అభిషేకం జరుపుతారు.
- ప్రతినెల శుద్ధ ఏకాదశి నందు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వ హిస్తారు.
- ప్రతినెల మొదటి శుక్రవారం అష్టలక్ష్మి అమ్మవార్లకు అభిషేకాలు జరుగుతాయి.

దొంగల కోసం జల్లెడ

... మొదటి పేజీ తరువాయి

హోటళ్లు, లాడ్జిలు, డార్మెటరీల్లో బస చేస్తున్నాయి. ఇక్కడ కొంతకాలం పాటు వుంటూ నేరాలకు పాల్పడేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. అదను చూసి తమ పనికానిచ్చేసి తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లిపోతున్నారు. దీంతో నిందితులు ఎవరనేది గుర్తించడం పోలీసులకు కష్టతరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో నేరాలకు పాల్పడే వరకూ దొంగలకు అవకాశం ఇవ్వకుండా ముందుగానే గుర్తించి ముకుతాడు వేయాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇందుకోసం నగరంలోని లాడ్జిలు, హోటళ్లతోపాటు బస్‌స్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో ముమ్మర సోదాలకు శ్రీకారం చుట్టారు. నగరంలో గత కొంతకాలంగా దోపిడీలు, దొంగతనాలు పెరిగిపోతున్నాయి. బిహార్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి నేరస్తులు నగరానికి వచ్చి తిష్ఠ వేస్తున్నారు. తప్పుడు చిరునామా కలిగిన గుర్తింపు కార్డులను ఇచ్చి లాడ్జిలు, హోటళ్లు, డార్మెటరీల్లో బస చేస్తున్నారు. అక్కడ వుంటూనే తాము నేరాలకు పాల్పడేందుకు అనువైన బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు, కూడళ్లతోపాటు నిర్మానుష్యప్రాంతాల్లో వుండే సంపన్నుల ఇళ్లను గుర్తిస్తున్నారు. దోపిడీ లేదా చోరీకి పాల్పడేందుకు అనువైన సమయాన్ని గుర్తించి రెక్కీ నిర్వహిస్తున్నారు. చిన్నపాటి అవకాశం దొరకగానే తమ ప్రణాళికను అమలు చేస్తున్నారు. నేరానికి పాల్పడిన వెంటనే తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లిపోతున్నారు. ఇటీవల బీచ్‌రోడ్డులోని సీషెల్ అపార్ట్‌మెంట్‌లో విక్రమ్ దమేజాను హత్యచేసిన నిందితులు ఇదే విధంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. హత్యకు రెండు రోజులు ముందు జార్ఖండ్ నుంచి వచ్చిన నిందితులు జగదాంబ కూడలిలోని ఒక డార్మెటరీలో దిగారు. ఒక వ్యక్తి మాత్రమే గుర్తింపుకార్డును ఇవ్వగా మరో ఏడుగురికి ఎలాంటి గుర్తింపు కార్డు తీసుకోకుండానే గదులను కేటాయించారు. వాళ్లు అక్కడ వుంటూనే అపార్ట్‌మెంట్ వద్ద రెక్కీ నిర్వహించారు. రెండు రోజుల తర్వాత వ్యూహం అమలుచేసి కారులో తిరిగి జార్ఖండ్ వెళ్లిపోయారు. ధారపాలెం దోపిడీ ఘటనలో కూడా నిందితులు ఇదే విధంగా వ్యవహించి వుంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. తాజాగా ఎల్ఐసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన చోరీ కేసులో కూడా నిందితులంతా రాంజీనగర్ నుంచి నగరానికి వచ్చి హోటల్‌లో బస చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో నేరాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్రముఠాలకు చెక్‌పెట్టేందుకు శాశ్వత చర్యలపై పోలీసులు దృష్టి సారించారు.

హోటళ్లలో విస్తృతంగా తనిఖీలు

నగరంలో నేరాలకు పాల్పడేందుకు అంతర్ రాష్ట్ర దొంగలతో పాటు స్థానిక దొంగలకు అవకాశం లేకుండా చేసేందుకు పోలీసులు నగరంలోని హోటళ్లు, లాడ్జిలో విస్తృతంగా సోదాలు ప్రారంభించారు. నగరంలో వున్న లాడ్జిలు, హోటళ్లు, డార్మెటరీల జాబితాను తయారుచేసి ప్రాంతాలవారీగా ప్రత్యేక బృందాలకు సోదాలు చేసే బాధ్యతలను అప్పగించారు. గత నెల రోజుల్లో ఆయా హోటళ్లు, లాడ్జిల్లో బసచేసిన వారి వివరాలతోపాటు సీసీ కెమెరాల పుటేజీలను అడిగితీసుకుంటున్నారు. రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతోపాటు సీసీ కెమెరాల పుటేజీల్లో అనుమానితుల వివరాలను సేకరిస్తున్నారు. ఇలా లాడ్జిలు తనిఖీ చేస్తున్న సందర్భంగా గురువారం ఉదయం నగర పోలీసులకు ఇద్దరు విదేశీ దొంగల వివరాలు లభ్యమయ్యాయి. గత నెల ఏడున కీర్తిలాల్ నగల దుకాణంలో డైమండ్ రింగ్ చోరీ చేసిన ఇద్దరు విదేశీయులు సిద్ధార్థ హోటల్‌లో బస చేశారు. గత నెలరోజులకు సంబంధించిన వివరాలతోపాటు సీసీ పుటేజీని పరిశీలిస్తున్న పోలీసులకు కీర్తిలాల్‌లో చోరీకి పాల్పడిన వ్యక్తులకు సంబంధించిన వివరాలు దొరికాయి. దీంతో లాడ్జిలో వారికి సంబంధించిన వివరాలు, చిరునామా, ఫోన్ నంబర్లను పోలీసులు తీసుకుని వారి కోసం వేట కొనసాగిస్తున్నారు. అలాగే నగరంలో కీలక ప్రాంతాల్లో అనుమానితులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా మఫ్టీ బృందాలను నియమించి నిరంతరం గస్తీ ఏర్పాటుచేశారు.

'అర్హులకు సంక్షేమ ఫలాలు అందాలి'

సిరిపురం: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎన్ని పథకాలు అమలు చేస్తున్నా చాలా మందికి అవి అందడం లేదని, అవి అర్హులకు అందేలా ఫెసిలిటేటర్లు కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండీ జి.విజయకుమార్ సూచించారు. గురువారం వుడా చిల్డ్రన్ థియేటర్‌లో జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ ఫెసిలిటేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులకు అందేలా చేయడం కోసమే ఫెసిలిటేటర్లను అన్ని పంచాయతీల్లోనూ ఏర్పాటు చేశామన్నారు. ఫెసిలిటేటర్లు తమ పరిధిలోని దళితుల అభివృద్ధికి, చైతన్యపరచడానికి కృషి చేయాలన్నారు. ప్రపంచ అక్షరాస్యత దినోత్సవమైన సెప్టెంబర్ 8న ఫెసిలిటేటర్లు తమ కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సీహెచ్ మహాలక్ష్మి, ఏయూ సైకాలజి ప్రొఫెసర్ ఎం.వి.జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

- ఉదయం 10 గంటలకు ఆలిండియా రేడియో కేంద్రంలో రక్తదాన శిబిరం
- ఉదయం 10 గంటలకు శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి బంగారుచీర, ఆభరణాలతో అలంకరణ
- ఉదయం 11.30 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 179 జీవో రద్దు చేయాలని నిరసన
- సాయంత్రం 5 గంటలకు బీఎస్ఎన్ఎల్ యూనియన్ కార్యాలయం వద్ద స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టాన్ని వ్యతిరేకిస్తూ సదస్సు
- సాయంత్రం 6 గంటలకు లైన్స్‌క్లబ్‌లో తెలుగుదండు, తెలుగు వెలుగు కార్యక్రమం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు వేయండి



బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
విశాఖ సిటీ
శుక్రవారం 4 ఆగస్టు 2017

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : ఖాళీలు లేవు.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 5, 7, 8, 10, 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	34.2	28.6
విమానాశ్రయం	38.8	27.4

శుక్రవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ గురువారం ఉదయం 7.30 గంటలకు 66, ఎయిర్ పోర్టులో 74, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 65, ఎయిర్‌పోర్టులో 69 శాతంగా నమోదైంది.


కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న పూర్ణామార్కెట్


వావ్.. భలేగుంది.. లక్ష్మీదేవి విగ్రహం


గాజులు కొనుగోలు చేస్తున్న మహిళలు, యువతులు

శ్రావణ సందడి

వరలక్ష్మీవత్రం చేసే నేపథ్యంలో కిటకిటలాడిన మార్కెట్లు

కళకళలాడిన వస్త్ర, బంగారం దుకాణాలు పూజా సామగ్రి ధరలకు రెక్కలు

పెరిగిన ధరలతో గగ్గోలు పెట్టిన కొనుగోలుదారులు

వన్‌టౌన్, ఆగస్టు 3: మహా విశాఖ నగరంలోని మార్కెట్లన్నీ గురువారం కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నేపథ్యంలో ప్రముఖ కూడళ్లు, రైతుబజార్లు, వస్త్ర, బంగారు దుకాణాల్లో శ్రావణ శోభ సంతరించుకుంది. వన్‌టౌన్‌లోని పూర్ణా మార్కెట్‌లో గురువారం ఉదయం నుంచే కొనుగోలుదారుల సందడి నెలకొనగా... సాయంత్రానికి ఈ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ఇటు జగదాంబ జంక్షన్ నుంచి అటు పాత పోస్టాఫీస్ వరకు చిరువర్తకులు పూజా ద్రవ్యాలకు సంబంధించిన వివిధ రకాల దుకాణాలను ఏర్పాటు చేశారు. వన్‌టౌన్ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో కొనుగోలుదారు తరలిరావడంతో పూర్ణామార్కెట్ జనకళతో నిండిపోయింది.

స్తంభించిన ట్రాఫిక్

పూజా ద్రవ్యాలు, చీరలు, బంగారం కొనుగోలు చేయడానికి పెద్దసంఖ్యలో కొనుగోలుదారులు తరలిరావడంతో జగదాంబ జంక్షన్ నుంచి కురుపాం మార్కెట్ వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్ అవ్వడంతో వాహనాలు బారులుతీరి నిలిచిపోయాయి. ఈ ప్రాంతంలో పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడంతో పూజాసామాగ్రి కొనుగోలు చేయడానికి వచ్చిన వారంతా తమ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేశారు. మరోవైపు చిరుదుఖానాలను ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేయడంతో రోడ్లు మరింత కుదించుకుపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. అయితే ఎక్కడికక్కడ ట్రాఫిక్ పోలీసులు క్రమబద్ధీకరించారు.

ధరలకు రెక్కలు.. కొనుగోలుదారులు గగ్గోలు

ఏదైనా పండుగొస్తే చాలు... వ్యాపారులు పూజా సామగ్రి ధరలను ఒక్కసారిగా పెంచేస్తున్నారు. వరలక్ష్మీవ్రతానికి అవసరమైన పూజా సామగ్రి ధరలను అమాంతం పెంచేయడంతో కొనుగోలుదారులు గగ్గోలు పెట్టారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న మొన్నటి వరకు రూ.15, రూ.20 ఉన్న కొబ్బరికాయను రూ.30, 40 రూపాయలకు, డజను అరటిపండ్లు రూ.60 నుంచి వంద రూపాయలకు విక్రయించారు. అలాగే డజను బంతిపువ్వులు రూ.20, చామంతి డజను రూ.30 నుంచి రూ.40, గులాబి పువ్వులు ఒక్కోటి ఐదు రూపాయలకు, కలువపువ్వు ఒకటి రూ.పది చొప్పున విక్రయించారు. అలాగే దానిమ్మపండ్లు (చిన్నవి) నాలుగు రూ.50 నుంచి రూ.60, సీతాఫలాలు సైజును బట్టి నాలుగు రూ.వంద, రూ.50కు అమ్మారు. ఆపిల్స్ చిన్న సైజువి నాలుగు రూ.40 నుంచి రూ.50, బత్తాయి పండు చిన్నది ఒకటి రూ.పది, ద్రాక్ష పావుకిలో రూ.50 చొప్పున విక్రయించారు.



జోరుగా కాసుల అమ్మకాలు

బంగారు కాసుల అమ్మకాలు జోరుగా సాగాయి. వరలక్ష్మీ వ్రతం పూజలో బంగారు కాసును అమ్మవారికి తప్పనిసరిగా పెడతారు. దీంతో నగరంతో పాటు గాజువాక, గోపాలపట్నం తదితర ప్రాంతాల్లోని బంగారం దుకాణాలన్నీ కిటికిటలాడాయి. కొన్ని షాపుల్లో రద్దీ పెరగడంతో క్యూ పద్ధతిలో వీటిని విక్రయించడం కనిపించింది. ముఖ్యంగా కురుపాం మార్కెట్‌లో రద్దీ మరీ ఎక్కువగా కనిపించింది. ఇక్కడ పసిడి దుకాణాలు అధికంగా ఉన్నందున రద్దీ కూడా ఎక్కువగా కనిపించింది.


జనసంద్రంగా మారిన కొత్త గాజువాక మార్కెట్

కళకళలాడిన వస్త్ర దుకాణాలు



వరలక్ష్మీ వ్రతం ఆచరించే మహిళలు కొత్తచీర, జాకెట్టు కొనడం ఆనవాయితీ. కొంతమంది మహిళలు వ్రతం అనంతరం ముత్తయిదువులకు ఇచ్చే వాయనంతో జాకెట్ ముక్కలు కూడా ఇస్తుంటారు. ఈ నేపథ్యంలో మహిళలు తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి చీర, జాకెట్లు కొనేందుకు రావడంతో వస్త్ర దుకాణాలన్నీ రద్దీగా మారాయి. ఫుట్‌పాత్‌పై కూడా చీరల అమ్మకాలు జోరుగా సాగాయి. దీంతో పందుపుల్లల సందులో ఇసుక వేస్తే రాలనంతగా రద్దీ నెలకొంది.


పూర్ణామార్కెట్ ఫుట్‌పాత్‌పై జోరుగా చీరల అమ్మకం

రోడ్లు అధ్వానం...చీకటితో సహవాసం

• జోడుగుళ్లపాలెంలో వెలగని వీధి లైట్లు • గోతుల మయంగా మారిన రోడ్లు • స్థానికులకు తప్పని అవస్థలు

విశాలాక్షినగర్: వీధి లైట్లు ఉన్నా వెలగవు...రోడ్లున్నా అధ్వానం...గోతుల మయమైన రోడ్లపై నడవాలంటేనే కష్టం...దీంతో రాత్రయితే స్థానికులకు ఆపసోపాలే. జోడుగుళ్లపాలెం వాసుల దుస్థితి ఇది. ఇది ఎక్కువగా మత్స్యకారులుండే ప్రాంతం. వేట జీవనాధారంగా బతికే వారు అధికం. ఉదయం ఎప్పుడో ఉపాధి వెతుక్కుంటూ బయటకు వెళ్లిపోయిన వారు రాత్రికి ఇంటికి చేరుతారు. తీరా వీధుల్లోకి వచ్చేసరికి చీకటి సామ్రాజ్యమే. అడుగుతీసి అడుగు వేయాలంటే జాగ్రత్తగా వేయాలి. చీకటిలో ఏ గోతిలోనో పడితే కాళ్లు, చేతులు విరగ్గొట్టుకోవాల్సిందే. సమస్యలు పేరుకుపోయినా విద్యుత్, జీవీఎంసీ సిబ్బంది కనీసం ఇటువైపు చూడడం లేది స్థానికులు వాపోతున్నారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో అధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్లినా ఇప్పటికీ పరిష్కరించలేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ ప్రాంతంలో సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించి పుణ్యం కట్టుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం కావున వీధిలైట్లు తక్షణం వెలిగేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



రోడ్డుపై గొయ్యిని ఇసుకతో కప్పిన దృశ్యం, వెలగని విద్యుత్ దీపం

రోడ్లు అధ్వానంగా మారాయి



మా ప్రాంతం వీధులన్నీ అధ్వానంగా మారాయి. రోడ్డుపై గోతులు ఏర్పడి నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నాం. రాకపోకలకు అగచాట్లు తప్పడం లేదు. వీధిలైట్లు వెలగడం లేదు. నీటి సమస్య కూడా కూడా ఉంది. అధికారులు స్పందించాలి.

- సత్యవతి, జోడుగుళ్లపాలెం, గృహిణి

వీధి లైట్లు వెలగడం లేదు



వీధి లైట్లు వెలగక పోవడంతో రాత్రయితే చీకటితో సహవాసం తప్పడం లేదు. రాత్రిపూట బయటకు వెళ్లాలంటే ఇబ్బందే. చీకటిపై రోడ్డుపై గోతులు, విషజంతువల సమస్య ఉంది. అధికారులు స్పందించి లైట్లు వెలిగేలా చూడాలి.

- అమ్మోరమ్మ, జోడుగుళ్లపాలెం

• రోడ్డుపై పేరుకుపోయిన వ్యర్థాలు



కృష్ణా కళాశాల నుంచి హెచ్‌బీ కాలనీకి వెళ్లే రోడ్డులో కాలనీ సమీపాన రోడ్డు పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. జీవీఎంసీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ ఉన్నా స్థానికులు తమ ఇళ్ల వ్యర్థాలు, మిగిలిపోయిన వంటలు ఇలా రోడ్డు పక్కనే పడేస్తున్నారు. ఇందులోని ఆహారాన్ని వెతుకుతూ కుక్కలు ఈ చెత్తను రోడ్డంతా విరజిమ్మాయి. రోడ్డంతా చెత్తమయంగా తయారయింది. ఆప్రాంతం అంతా దుర్వాసనతో నిండిపోయింది. పాదచారులు, వాహనచోదకులు ముక్కుమూసుకొని ప్రయాణించాల్సి వస్తోంది. జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ అధికారులు తక్షణందీన్ని తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

- పాలకొండ తిరుపతిరావు, ఆరిలోవ కాలనీ

• యూజీడీ పైపు లైను నుంచి లీకేజీ



జీవీఎంసీ 16వ వార్డు శివాజీ పాలెంలో ఆరు కుళాయిల జంక్షన్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లీకయి మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీనితో ఆప్రాంతం దుర్గంధం వ్యాపిస్తోంది. ఈ దుర్వాసనను భరించలేక స్థానికులు ముక్కుమూసుకోవాల్సి వస్తోంది. ఏమాత్రం వర్షం పడినా యూజీడీ లైన్ పొంగి మరీ రోడ్డు మీదుగా ప్రవహిస్తోంది. దీనిపై జీవీఎంసీ ప్రజారోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదుచేసినా స్పందన లేదు. ఉన్నతాధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- స్థానికులు, శివాజీపాలెం

'ఆరోగ్యం-ఆనందం'పై విద్యార్థులకు అవగాహన

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీ ఐఐఎం కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ మేనేజ్‌మెంట్ వీక్‌లో భాగంగా ఐఐఎం విద్యార్థులు గురువారం వాసవానిపాలెం మత్స్యకార పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పోషకాహార విలువలపై అవగాహన కలిగించారు. చిరుధాన్యాలు జొన్న, గంటి,రాగులు, సజ్జ లు, పండ్లులో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జి.అనిత, ఎస్.అరుళ్‌సిరాపాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులతో ఐఐఎం విద్యార్థులు

పొడుగుపాలెం, పెద్దిపాలెంలో ప్రపంచ బ్యాంకు బృందం

ఆయుకట్టు భూముల పరిశీలన ...రైతులకు సలహాలు


ఆయుకట్టు భూములను పరిశీలిస్తున్న బృందం

ఆనందపురం: మండలం పొడుగుపాలెం, పెద్దిపాలెం గ్రామాలలో వున్న చింతల చెరువు, దత్త చెరువుల కింద వున్న ఆయుకట్టు భూములను ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు గురువారం సందర్శించారు. అనంతరం ఆయుకట్టు భూముల రైతులతో అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు.వ్యవసాయాధికారుల సలహాల మేరకు ఎరువుల వినియోగాన్ని చేపట్టాలని, సాధ్యమైనంత వరకు రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. యంత్ర పరికరాలపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువులపై ఆధారపడడం వల్ల పంటలు పండించలేక పోతున్నామని, బోరు బావులను మంజూరు చేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని రైతులు బృందం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చెరువులలో నీరు చేరడానికి ప్రధానమైన కాలువలను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాని కోరారు. రైతుల సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. పెద్దిపాలెం, పొడుగుపాలెం గ్రామాలలో బృందం సభ్యులు రంజాన్ సమనంతారాయ్, పాల్‌సింగ్ సింధు,యోనామో, కజూ హీరో, సుధీరేంద్ర శర్మ, శేఖర్ తదితరులు సందర్శించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో వరల్డ్ బ్యాంకు టీమ్, వ్యవసాయ సంయుక్త సంచాలకుడు శివప్రసాద్ పాణిగ్రహీ, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, వ్యవసాయ సహాయ సంచాలకుడు సీహెచ్ సుబ్రహ్మణ్యం, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా పావని నియామకం



విశాఖపట్నం: సెన్సార్ బోర్డు సభ్యురాలిగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి ఎం.పావని నియమితులయ్యారు. నియామక పత్రాన్ని ఆమె గురువారం అందుకున్నారు. తన పనితీరును గుర్తించి ఇంత మంచి బాధ్యతను అప్పజెప్పినందుకు వెంకయ్యనాయుడు, ఎంపీ హరిబాబు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

80 ఏళ్ల వృద్ధుడు అదృశ్యం

ఆరిలోవ: బీఎన్‌ఆర్ నగర్‌కు చెందిన కాకి సన్యాసిరావు (80) అనే వృద్ధుడు జూలై ఒకటో తేదీ నుంచి కనిపించడం లేదని ఆయన భార్య నారాయణమ్మ ఆరిలోవ పోలీసులకు గురువారం ఉదయం ఫిర్యాదుచేసింది. గత నెల పింఛన్ తీసుకునేదంఉకు వెళ్లిన తన భర్త ఆ తర్వాత ఇంటికి తిరిగి రాలేదని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. తెలిసిన వారిళ్లకు వెళ్లి వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేస్తున్నట్లు ఆమె పేర్కొంది. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు.

వినయ్, భాస్కర్‌కుమార్‌కు ఏయూ డాక్టరేట్లు


వినయ్‌చైతన్య, భాస్కర్‌కుమార్

ఎంవీపీ కాలనీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేసిన వినయ్ చైతన్య, భాస్కర్ కుమార్‌లకు వర్సిటీ డాక్టరేట్లు ప్రకటించింది. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఆచార్య ఎన్.కిశోర్‌బాబు పర్యావేక్షణలో 'ఆర్గనైజేషనల్ చేంజ్ అండ్ డెవలప్‌మెంట్' అనే అంశంపై పరిశోధన చేసిన వినయ్‌చైతన్య గంటాకు డాక్టరేట్ లభించింది. అలాగే మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్య చలమలశెట్టి శ్రీనివాసరావు, ఆచార్య బి.ఎస్.కె.సుందరశివరావుల సంయుక్త పర్యవేక్షణలో 'మోడలింగ్ అండ్ ఎనాలసిస్ ఆఫ్ నీ అండ్ హిప్ జాయింట్స్' అనే అంశంపై పరిశోధన చేసిన భాస్కర్‌కుమార్ మాదేటికి డాక్టరేట్ లభించింది. వీరిని పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

కనీస చార్జీ తగ్గింపుపై బస్సుల్లో ప్రచారం



విశాఖపట్నం: ఆర్టీసీ కనీస చార్జీ తగ్గింపుపై అధికారులు, సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి వివిధ రూట్లకు వెళ్లే అన్ని బస్సుల్లోను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రచారం చేశారు. ఆర్టీసీ ఆర్డినరీ బస్సుల్లోను, మెట్రో, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోను కనీస చార్జీ ఐదు రూపాయలు మాత్రమే అనే పోస్టర్ పట్టుకొని వీరంతా ప్రచారం చేశారు. ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరుతూ బస్సుల్లో ప్రచారం చేశారు.

కప్పస్తంభం ఆదాయం రూ.7.4 లక్షలు



సింహాచలం : వరాహలక్ష్మీనృసింహ స్వామి ఖజానాకు ఆలయంలోని కప్పస్తంభ ఆలింగనాల ద్వారా గడచిన జూలై నెల మొత్తం మీద రూ.7.4 లక్షల ఆదాయం సమకూరినట్టు ఆలయ రికార్డుల ప్రకారం తెలిసింది. దేవాలయ ప్రధాన ద్వారం నీలాద్రి గుమ్మానికి అతి చేరువలోని ఒక రాతి స్తంభం కింద ప్రత్యేక యాగం చేసిన సంతాన గోపాల యంత్రాన్ని ప్రతిష్ఠించడం వల్ల ఆ ప్రత్యేక స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న భక్తులు కోర్కెలు తీరుతాయని ప్రతీతి. అదే క్రమంలో గత నెలలో అప్పన్న స్వామి భక్తులు కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకోవడం ద్వారా రూ.7,42,500 ఆదాయం లభించింది.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

వన్‌టౌన్ / పూర్ణామార్కెట్	8333872166
జగదాంబ సెంటర్	9949131679
డాబాగార్డెన్స్	9705295939
జ్ఞానాపురం/ అల్లిపురం	9440190905
మహారాణిపేట	8341632746
దొండపర్తి	7013771148

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది.



ఫోన్ నంబర్లు : 0891- 2731250, 2711725

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

● వీధిలైట్లు వెలగడం లేదు

జీవీఎంసీ 23వ వార్డు పరిధిలో 14 వీధిలైట్లు వెలగడం లేదు. పోల్ నంబర్ 13ఎ7, 20డబ్ల్యూ, 25ఏ5ఏ, 25ఎ6,70డబ్ల్యూ, 15ఏ2/2, 52ఏబీ1, ఇలా 14 లైట్లు వెలగడంలేదు. పదిహేను రోజుల కిందట ఇవి మరమ్మతులకు వచ్చాయి. ఈవిషయమై జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణా విభాగం అధికారులకు ఫిర్యాదు చేశాం. వార్డులో ఇన్ని లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రి అయ్యేసరికి ఆయా ప్రాంతాలు చీకటిమయంగా తయారవుతున్నాయి. ఇలాంటి సయయంలో వీధి రోడ్ల నుంచి ప్రయాణించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో రోడ్డుమీదకు వచ్చేందుకు స్థానిక మహిళలు పిల్లలు భయపడుతున్నారు. జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణా విభాగం అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

స్థానికులు, 23వవార్డు

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

గీతా అసోసియేషన్ భవనం ప్రారంభం

విశాఖపట్నం: జీవీఎంసీ 15వ వార్డు దొండపర్తి రామాలయం వీధిలో నిర్మించిన గీతా అసోసియేషన్ భవనం మొదటి అంతస్తును ప్రముఖ సంఘ సేవకుడు గుత్తుల వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అసోసియేషన్‌కు ఎటువంటి అవసరం ఉన్నా తాను సహాయసహకారాలందిస్తానని చెప్పారు. రాజకీయాలకతీతంగా ఈ అసోసియేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, ఉత్తరాంధ్ర శెట్టిబలిజ సంఘాల అధ్యక్షుడు పిల్లి నూకరాజు, కార్యదర్శి లక్ష్మణరావు, అసోసియేషన్ అధ్యక్షుడు పాలికల రమణ, ఉపాధ్యక్షుడు పట్నాల కాటరాజు, కార్యదర్శి శివశంకర్ కుమార్, సంయుక్త కార్యదర్శి అప్పలరాజు, కోశాధికారి నారాయణరావు, గౌరవ సలహాదారు పాలికల బాబి, నాయకులు కర్రి రమణ, మునస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణ దంపతులను సత్కరిస్తున్న ఎస్.విజయకుమార్

'నాటక రంగంలో బళ్లారి రాఘవ యుగ పురుషుడు'

డాబాగార్డెన్స్: ఆంధ్ర ఆధునిక నాటక రంగంలో అపూర్వమైన మార్పుల్ని తీసుకొచ్చిన బళ్లారి రాఘవ యుగపురుషుడని విజయ్ నిర్మాణ్ కంపెనీ చైర్మన్ ఎస్.విజయకుమార్ అన్నారు. విశాఖ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో గురువారం ప్రేమ సమాజం ఆడిటోరియంలో బళ్లారి రాఘవ జయంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జీబీ రామకృష్ణశాస్త్రి ఏకపాత్రాభినయం అలరించింది. గౌరవఅతిథి వంకాయల సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నాటక రంగానికి విశాఖ పుట్టినిల్లువంటిందన్నారు. పరిషత్ వ్యవస్థాపకుడు కొసనా అధ్యహించిన కార్యక్రమంలో కార్యదర్శి నాంచారయ్య, బి.జగత్‌రావు, కేవీ శివరామకృష్ణ, అధ్యక్షుడు పీఎస్.నాయుడు, వై.హరగోపాల్, ఎల్ఎస్.నాయుడు, బొమ్మిడి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఏవీఎన్ కళాశాల



ఔషధ మొక్కలు



ఏవీఎన్ కళాశాలలో సిద్ధంగా ఉన్న మొక్కలు

ఏవీఎన్‌లో పచ్చదనం పరవళ్లు

వనం-మనంలో భాగంగా ఐదువేల మొక్కల పెంపకానికి ప్రణాళిక

ఒకే రోజు మూడు వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు

కార్యక్రమానికి రేపే శ్రీకారం

వన్‌టౌన్: ఏవీఎన్ కళాశాల పచ్చదనంలో నంబర్ వన్‌గా నిలిచేలా కళాశాల ప్రాంగణంలో పెద్దఎత్తున మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టింది. వనం-మనంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలునాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వనం-మనంలో ఐదువేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల సమక్షంలో ప్రాంగణంలో మొదటి విడతగా శనివారం ఒక్కరోజే మూడువేల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. కార్యక్రమానికి నగరంలోని పలువురు ప్రముఖులను కళాశాల అహ్వానించింది. ఇప్పటికే మొక్కలు కళాశాలకు చేరుకున్నాయి. మొక్కల్లో అధిక శాతం వేప, బాదం, కాగు, మహాగని, కొబ్బరి చెట్లు ఉన్నాయి.

ప్రతిష్టాత్మకంగా మొక్కల పెంపకం...

ఏవీఎన్ కళాశాల ప్రాంగణంలో నాలుగేళ్లుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యతను ఎన్ఎస్ఎస్ అధికారులు ప్రతిష్టాత్మకంగా స్వీకరించారు. ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క మొక్కను సంరక్షించే బాధ్యతను అప్పగించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలను జాగ్రత్తగా పరిక్షించడంతో ప్రస్తుతం ఇక్కడ 2,500మొక్కలు పెరిగి పెద్దవవుతున్నాయి. దీనివల్ల కళాశాల ప్రాంగణం పచ్చదనంతో నిండిపోయింది. కళాశాలలో వేప, బాదం, టేకు, పలు రకాల ఔషధ మొక్కలు, కాగు మహాగని, కొబ్బరి వంటి వివిధ మొక్కలను పెంచుతున్నారు. పచ్చదనంలో నంబర్‌వన్‌గా కళాశాలను తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు యాజమాన్యం పేర్కొంటోంది.

బాధ్యతగా మొక్కల పెంపకం



వనం-మనం కార్యక్రమంలో భాగంగా గురువారం తొలి విడతగా మూడు వేల మొక్కలు నాటేకార్యక్రమం చేపడుతున్నాం. కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం చక్కగా పని చేస్తోంది. మొక్కలు నాటమే కాకుండా వాటి పరిక్షణ బాధ్యతను విద్యార్థులు కూడా స్వీకరిస్తున్నారు. ప్రస్తుతం కళాశాలలో 2,500కు పైగా మొక్కలు పెరుగుతున్నాయి. తాజాగా నాటే మొక్కల సంరక్షణపై కూడా దృష్టి పెడతాం.

ఈ.అన్నపూర్ణ, ప్రిన్సిపాల్, ఏవీఎన్ కళాశాల

ఉద్యమంలా సాగుతోంది



ఏవీఎన్ కళాశాలలో మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ ఉద్యమంలా సాగిస్తున్నాం. అందరి సహకారంతో మొక్కలసంరక్షణ బాధ్యతగా స్వీకరించాం. నాలుగేళ్లలో వేలాది మొక్కలు నాటాం. 2,500లకుపైగా మొక్కలు సంరక్షిస్తున్నాం. విద్యార్థులు కూడా వారు వేసిన మొక్కలను శ్రద్ధగా పెంచుతున్నారు. వనం-మనం కార్యక్రమంలో నాటనున్న మొక్కలను కూడా అందరి సహకారంతో సంరక్షిస్తాం.

సీహెచ్.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పీవో

కిటకిటలాడిన మార్కెట్లు



రద్దీగా ఉన్న పూర్ణామార్కెట్



పూజ సామగ్రి కొనుగోలు చేస్తున్న దృశ్యం

పూర్ణామార్కెట్/విశాఖపట్నం: శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం లక్ష్మీదేవికి పూజలు నిర్వహించేందుకు భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు పూజకు అవసరమైన సామగ్రిని, వివిధ రకాల పండ్లను దొండపర్తి బజారులో గురువారం కొనుగోలు చేశారు. శ్రావణ మాసం పూజలు పురస్కరించుకుని దుకాణాలు కిటకిటలాడాయి. వివిధ రకాల పూలు, పండ్లు, పూజాసామగ్రి ధరలు పెరగడంతో కొనుగోలుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కన్నా ఈ ఏడాది ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వారు చెబుతున్నారు. ధరలు పెరిగిపోయినా పూజ సామాగ్రిని కొనుగోలు చేయడం తప్పలేదంటున్నారు.

అల్లిపురం మార్కెట్‌లో...

అల్లిపురం: ఈనెల 4న శ్రావణ వరలక్ష్మి వ్రతం కావడంతో గురు వారం అల్లిపురం మార్కెట్ కొనుగోలుదారులతో కిట కిట లాడింది. అల్లిపురం తో పాటు ఇ క్కడున్న డిబికెకాలనీ, వైర్లెస్‌కాలనీ, గూర్కా లైన్, అచ్చియ్యమ్మపేట తదితర వారందరికీ ఈ మార్కెట్ అందుబాటులో ఉంది.దీంతో వారంతా అల్లిపురం మార్కెట్‌ను ఆశ్రయించారు. దీంతో ఉదయం నుంచి రద్దీగా ఉంది. సాయంత్రం కిట కిట లాడింది. ఆ సమయంలో ఈ మార్గంలో ప్రయాణించాల్సిన వాహనాలు ప్రత్యామ్నాయమార్గాన్ని అనుసరించాయి. రామకృష్ణ జంక్షన్ రైతుబజారు కూడా కిటకిట లాడింది.

కప్పస్తంభం ఆదాయం రూ.7.4 లక్షలు

విశాఖపట్నం: వరాహలక్ష్మీనృసింహస్వామి ఖజానాకు ఆలయంలోని కప్పస్తంభ ఆలింగనాల ద్వారా జూలై నెల మొత్తం మీద రూ.7.4 లక్షల ఆదాయం సమకూరింది. దేవాలయ ప్రధాన ద్వారం నీలాద్రి గుమ్మానికి చేరువలోని రాతి స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న భక్తులు కోర్కెలు తీరుతాయని ప్రతీతి. ఈక్రమంలో గత నెలలో అప్పన్న స్వామి భక్తులు కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకోవడం ద్వారా రూ.7,42,500 ఆదాయం లభించింది.

పొడుగుపాలెం, పెద్దిపాలెంలో ప్రపంచ బ్యాంకు బృందం

ఆయకట్టు భూముల పరిశీలన

రైతులకు సలహాలు, సూచనలు

విశాఖపట్నం: పొడుగుపాలెం, పెద్దిపాలెం గ్రామాలలో వున్న చింతల చెరువు, దత్త చెరువుల కింద వున్న ఆయకట్టు భూములను ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు గురువారం సందర్శించారు. ఆయకట్టు రైతులతో అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. యంత్ర పరికరాలపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. బృందం సభ్యులు రంజాన్ సమనంతారాయ్, పాల్ సింగ్ సింధు,యోనామో, కజూహీరో, సుధీరేంద్ర శర్మ, శేఖర్, వ్యవసాయ సంయుక్త సంచాలకుడు శివప్రసాద్ పాణిగ్రహీ, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, వ్యవసాయ సహాయ సంచాలకుడు సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.



కంచరపాలెం : రద్దీగా ఉన్న మార్కెట్



అక్కయ్యపాలెం : కొనుగోలుదారుల సందడి



సీతమ్మధార : కిటకిటలాడుతున్న రైతుబజార్

మార్కెట్లలో శ్రావణ సందడి

- పూజా సామగ్రి కొనుగోలుతో బజార్ల రద్దీ
- ధరలు పెరగడంపై అసంతృప్తి

కంచరపాలెం/ సీతమ్మధార/ అక్కయ్యపాలెం : శ్రావణ శుక్రవారం సందర్భంగా కంచరపాలెం మెట్టు, ఆయా రైతుబజార్లు, 104 ఏరియా, మురళీనగర్, ఎన్‌ఏడీ,తాటిచెట్లపాలెం, జ్ఞానాపురం తదితర ప్రాంతాల్లోని బజార్లు కిటకిటలాడాయి. పూజకు కావాల్సిన సామగ్రి కొనుగోలుకు పెద్ద సంఖ్యలో జనం రావడంతో మార్కెట్లు రద్దీగా కనిపించాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. పూజకు అవసరమైన కొబ్బరికాయలు, పువ్వులు, పత్రి తదితర సామగ్రి ధరలను వ్యాపారులు అమాంతం పెంచేయడంతో కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే కొన్నారు. కంచరపాలెం పరిసరాల్లో రెండు బంతి, చామంతి పూలను రూ.10 చొప్పున విక్రయించారు.

సీతమ్మధార రైతుబజార్‌లో పువ్వుల ధరలకు రెక్కలు వచ్చారు. బజార్‌లో చామంతులు 50 గ్రాములు రూ.40లు అమ్మారు. బంతి పువ్వులు 50 గ్రాములు రూ.10లు, గులాబీలు చిన్నవి 50 గ్రాములు రూ.20లు, చామంతి కిలో రూ.800లు బంతిపువ్వుల దండ రూ.35లకు విక్రయించారు. కొబ్బరికాయ చిన్నది అయితే రూ.15, పెద్దది రూ.20లు అమ్మకాలు సాగించారు.

అక్కయ్యపాలెం మార్కెట్‌లో దుకాణాలు కిటకిటలాడాయి. వివిధ రకాల పూలు, ఫలాలు, పూజసామాగ్రి ధరలు గతేడాది కన్నా ఈ ఏడాది ధరలు విపరీతంగా పెరిగిపోయాయని కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

బేజారెత్తిస్తున్న వీధి కుక్కలు



అక్కయ్యపాలెంలోని జీవీఎంసీ మెడికల్ సెంటర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రోడ్డులో వీధికుక్కల ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. ఇవి గుంపులుగా రోడ్డు మీద సంచరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రోడ్డుపై రాకపోకలు సాగించే పాదచారులు, వాహనచోదకులను ఇవి వెంబడించి మరీ గాయపరుస్తున్నాయి. ప్రధానంగా పాఠశాలకు రాకపోకలు సాగించే విద్యార్థులు, మెడికల్ సెంటర్‌కు వచ్చే రోగులు వీటి వల్ల ఇబ్బందులు పడుతున్నారు. వీటిని గమనించి భయపడుతున్నారు. రాత్రి అయ్యేసరికి వీటి ప్రభావం మరీ ఎక్కువగా ఉంటున్నది. డాబాలపైకి ఎక్కి మరీ అక్కడ పరుగులు తీస్తూ పెద్దగా అరుస్తున్నాయి. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు రెండుమార్లు వినతి పత్రాలు అందజేశాం. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- స్థానిక మహిళలు, అక్కయ్యపాలెం

సాహిత్య అకాడమీ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వక్త

విశాఖ-కల్చరల్ : సాహిత్య అకాడమీ విశాఖ సాహితి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం లలితాపీఠం ఆవరణలో సర్వ సభ్య సమావేశం జరిగింది. ఆంధ్ర విశ్వకళాపరిషత్ హిందీ విభాగం సెమినార్ హాలులో ఈ నెల 8న ఉదయం 10 గంటలకు విశాఖ జిల్లా కథా సాహిత్యంపై సదస్సునిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇందులో గొల్లపూడి మారుతీరావు, చింతకింది శ్రీనివాసరావు, డీవీ సూర్యారావు, కందాళ కనకమహాలక్ష్మి, ఎల్ ఆర్‌స్వామి, వి.సిమ్మన్న, పలువురు రచయితలు కవులు పాల్గొనున్నారని వక్తలు ప్రకటించారు. ఈ సమావేశంలో విశాఖ సాహితి అధ్యక్షుడు కోలవెన్ను మలయవాసిని, కార్యదర్శి ఘండికోట విశ్వనాథం, రచయితలు ద్విభాష్యం రాజేశ్వరరావు, ఆదూరి వెంకటసీతారామమూర్తి, నేగూరి వెంకటేశ్వరరావు, దూసి సీతారామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చైనా వస్తువులు కొనవద్దు

మురళీనగర్ : చైనా వస్తువుల కొనుగోలును ఆపాలని బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు శ్యామలదీపిక పిలుపునిచ్చారు. చైనా వస్తువుల కొనుగోలుకు వ్యతిరేకంగా విశాఖ జిల్లా స్వదేశీ జాగరణ్ మంచ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్యామలదీపిక మాట్లాడుతూ మన దేశం పట్ల చైనా ద్వేషపూరితంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చైనాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఒమ్మి నారాయణరావు, పిట్టా సతీష్, పాండ్రంగి నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్లు



భవన్స్ స్కూలులో టీకాలు వేస్తున్న దృశ్యం

అక్కయ్యపాలెం : స్థానిక భారతీయ భవన్స్ పబ్లిక్ స్కూలు విద్యార్థులకు గురువారం మీజిల్స్ రుబెల్లా (ఎంఆర్)వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం.పద్మజ మాట్లాడుతూ పిల్లలకు తట్టు, మశూచి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా ప్రభుత్వం ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, పీఎం సరోజిని, పి.ఉదయలక్ష్మి, కె.నాగజ్యోతి, ఆశాజ్యోతి కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కంచరపాలెం : జీవీఎంసీ ఆర్పీపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఎమ్మార్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాపేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ పిల్లలకు వ్యాధులు సోకకుండా ఉపయోగపడుతుందన్నారు. కనుక పిల్లలందరకూ తప్పనిసరిగా వేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉజ్వల భవితకు ఆంగ్ల మాధ్యమం అవసరం

- రాష్ట్ర మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్



సమావేశంలో మాట్లాడుతున్న రవిసిద్ధార్థ

సీతంపేట : ఆంగ్ల మాధ్యమం ద్వారానే మున్సిపల్ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని రాష్ట్ర మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీ ప్రధాన కార్యదర్శి ఎం.రవిసిద్ధార్థ పేర్కొన్నారు. రామాటాకీస్ రోడ్డులో గల అంబేడ్కర్ భవన్‌లో ఏపీ మున్సిపల్ టీచర్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీవో జారీ చేసిందని కానీ కొన్ని ఉపాధ్యాయ సంఘాలు కావాలనే వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ఇంగ్లీష్ మీడియం వద్దన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పిల్లలు మాత్రం ఆంగ్ల మాధ్యమంలోనే చదివిస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు మాత్రం తెలుగు మాధ్యమమే ఉత్తమమని చెబుతుండడం శోచనీయం అన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.సురేష్‌కుమార్, కొత్తపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వెలమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్సీ మాధవ్‌కు వినతిపత్రం అందిస్తున్న రాంబాబు

సీతంపేట : విద్య, ఉపాధి పరంగా వెలమ కులస్థులు చాలా వెనుకబడి ఉన్నారని వారికి ప్రత్యేకగా వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌కు గురువారం ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరవ రాంబాబు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న వెలమని దుర్భర జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు కూడా వీరికి వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యం లో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా వెలమల సంక్షేమానికి కృషి చేయాలని రాంబాబు కోరారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో వెలమ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

బాలిక అదృశ్యం

సీతంపేట : బాలిక అదృశ్యంపై నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. గజపతినగర్‌కు చెందిన సత్యవతి (12)ని తాటిచెట్లపాలెం లెప్రసీ కాలనీకి చెందిన సావిత్రి జైల్ 20న ఇంటికి తీసుకువచ్చింది. ఆగష్టు 2న తిరిగి గజపతినగర్‌కు తీసుకువెళ్లి, అదే రోజు మధ్యాహ్నం తిరిగి తమ ఇంటికి తీసుకువచ్చింది. సాయంత్రం చూసేసరికి ఇంటిలో సత్యవతి కన్పించలేదు. దీంతో సావిత్రి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ సీఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు.

దాడికి పాల్పడిన నలుగురిపై కేసు

తాటిచెట్లపాలెం : పాత కక్షల నేపథ్యంలో నలుగురు దాడి చేసి తనను తీవ్రంగా కొట్టి గాయపరిచారంటూ బర్మా క్యాంపు ప్రాంతంకు చెందిన వై.ఆశిక్ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనపై జగదీష్, గోపి, వేణు, శేఖర్ దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● ఇరుకుగా కోటనరవ రోడ్డు



కోటనరవ - కొత్తపాలెం రోడ్డు అధ్వానంగా, ఇరుకుగా ఉంది. ఎదురెదురుగా వస్తున్న భారీ వాహనాలు ఒకదానిని ఒకటి తప్పించుకునేందుకు వీలు లేనంతగా రోడ్డు ఉంది. రోడ్డు మొత్తం గోతులమయంగా ఉంది. ఈ రోడ్డులో ఎప్పటికప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఈ ప్రాంతంలోని స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు నిత్యం ఉద్యోగాలకు ఇదే రోడ్డు నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడం, ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడం వంటి కారణాల వీరంతా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈ రోడ్డు నుంచి ప్రయాణించే సాధారణ ప్రయాణికులు కూడా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డును విస్తరించి ఆధునీకరించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం

- తాతబాబు, కోటనరవ

తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

సబ్బవరం,రూరల్ : తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బంగారమ్మపాలెం సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మొహర్ ఉన్నీషా పేర్కొన్నారు. మండలంలోని టెక్కలిపాలెంలో గురువారం తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఇందులో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది గ్రామంలో ర్యాలీ చేశారు. తల్లిపాల ఆవశ్యతను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ ఆయాలు, ఆశ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

జోన్ 6లో సీఎంవోహెచ్ పర్యటన

వేపగుంట : జీవీఎంసీ సీఎంవోహెచ్ డాక్టర్ హేమంత్ జోన్ 6 పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. ఇందులో భాగంగా వరలక్షీనగర్‌లో ఉన్న డంపింగ్‌యార్డు పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా 70వ వార్డు చినముషిడవాడలోని ఎస్సీ, బీసీ కాలనీ, చాణుక్యనగర్ తదితర ప్రాంతాల్లో తడి, పొడి చెత్త స్వీకరణ ఏవిధంగా సాగుతుందో పరిశీలించారు. ఇదేవిధంగా చింతగట్లలో డ్రైనేజీ సమస్య నెలకొన్న ప్రాంతాన్ని కూడా పరిశీలించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోన్ 6 జడ్సీ నల్లి శివాజీ, శానిటరీ సూపర్ వైజర్ కుమార్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జఠిలమవుతున్న కోటనరవ రహదారి సమస్య

● రెండు రోజులుగా వాహన రాకపోకలను అడ్డుకుంటున్న స్థానికులు
● గ్రామస్థుల తీరుపై వాహనచోదకుల అసంతృప్తి



గ్రామంలో నిలిచిపోయిన వాహనాలు

నరవ : అత్తమీద కోపం దుత్త మీద తీర్చుకున్నట్లుంది కోటనరవ గ్రామంలోని పలువురి పరిస్థితి. గ్రామంలోని ప్రధాన రహదారిలో జరగాల్సిన విస్తరణ పనులు మూడేళ్లుగా జరగకపోవడంతో రెండు రోజులుగా కొందరు గ్రామస్థులు ఆందోళన చేస్తున్నారు. రహదారిపైకి వచ్చి వాహన రాకపోకలను అడ్డుకుంటున్నారు. దీంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. అయితే వాహన రాకపోకల్ని ఆడ్డుకుంటే రహదారి నిర్మాణం జరుగుతుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తమ సమస్యను అధికారులకు, నేతలకు తెలియజేయాలంటే జీవీఎంసీ కార్యాలయం వద్దో లేక నేతలు ఇంటి వద్దో నిరసన చేస్తే ఫలితం ఉంటుంది కానీ రోడ్డుపై బైఠాయించడం వల్ల ఫలితం ఉండదని పలువురు అంటున్నారు. ప్రయాణికులు ఇబ్బందికి గురి చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రహదారి విస్తరణలో రాజకీయ రగడ...

గ్రామంలోని టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య తలెత్తిన వివాదమే విస్తరణకు ఆటంకంగా మారిందని తెలుస్తోంది. విస్తరణ చేపట్టాల్సిన మార్గంలో రెండు ఇరుకైన మలుపులు ఉన్నాయి. ఇక్కడ విస్తరణ చేపడితే వైసీపీ చెందిన కొందరి ఇళ్లు పూర్తిగా పోతాయి. దీంతో గ్రామానికి ఆనుకొని ఉన్న బంజరు మీదుగా రహదారి నిర్మించాలని వైసీపీ వర్గీయులు కోరుతున్నారు. దీనికిటీడీపీ వారు అంగీకరించడంలేదు. ఈ వివాదం వల్ల మూడేళ్లుగా విస్తరణ పనులు జరగడం లేదు.

ఎమ్మెల్యే స్పందించాలి..

అయితే ఈ వివాదంపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకోకపోతే సమస్య మరింత జఠిలం కావచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మార్కెట్‌లకు శ్రావణ శుక్రవారం శోభ



సబ్బవరంలో దుకాణాల వద్ద మహిళలు

పెందుర్తి / సబ్బవరం : నియోజకవర్గంలోని పెందుర్తి, సబ్బవరం ప్రాంతాల్లో గురువారం శ్రావణమాస సందడి కనిపించింది. శ్రావణ శుక్రవారం నేపథ్యంలో పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన మహిళలతో దుకాణాలు కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతం నేపథ్యంలో పూజా సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి. పెందుర్తి మార్కెట్‌లో ఒక్కో కొబ్బరికాయ రూ.25 చొప్పున అమ్మారు. డజను అరటిపళ్లు రూ.50 వరకు విక్రయించారు. వరలక్ష్మీ పూజకు ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో ధరలు అధికంగా ఉన్నా మహిళలు కొనుగోలుకు వెనుకాడలేదు.

చోరీల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి



మహిళలకు సూచనలిస్తున్న ఎస్‌ఐ బాబు

పెందుర్తి : శ్రావణమాసం నేపథ్యంలో ఆలయాలకు వెళ్లి వచ్చే మహిళలు అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి క్రైమ్ ఎస్‌ఐ జేడీ బాబు హెచ్చరించారు. పెందుర్తి, సుజాతనగర్, వేపగుంట కూడళ్లల్లో గురువారం వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు మహిళలకు పలు సూచనలు చేశారు. నగలు ధరించి ఆలయాలకు వచ్చే మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసు సహాయం కావాల్సిన వారు 94914 04508 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

లంకెలపాలెంలో ఎంఆర్ వ్యాక్సినేషన్

లంకెలపాలెం : ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారిద్దాం అని లంకెలపాలెం మాజీసర్పంచ్ వైవీ నరసింహం పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులకు తప్పకుండా ఈ టీకాను వేయించాలన్నారు. అన్ని అంగన్‌వాడీ, ప్రభుత్వం పాఠశాలలలో వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాఠశాల విద్యార్థులకు టీకాలను వేశారు.

బెహరా కళాశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ విజయచైతన్య

నరవ: బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో ఇటీవల ఎంవీకె ట్రాన్స్‌ఫార్మర్స్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన 10 మంది విద్యార్థులు కొలువులు పొందారు. దీనిపై కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ చైతన్య హర్షం వ్యక్తం చేశారు. కొలువులు పొందిన విద్యార్థులను అభినందించారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్టు



పందెం కోళ్లు

పెందుర్తి : మండలంలోని అక్కిరెడ్డిపాలెంలో గుట్టుగా కోడిపందేలు నిర్వహిస్తున్న ప్రదేశంలో గురువారం పెందుర్తి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పందేలు ఆడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఎనిమిది కోడిపుంజులు, నాలుగువేలునగదు స్వాధీనం చేసుకున్నారు.

ఎస్‌బీఐ ఉద్యోగుల ధర్నా



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

సబ్బవరం,రూరల్ : అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం యూఎఫ్ బీవీ(యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్) ఆధ్వర్యంలో ఎస్‌బీఐ సిబ్బంది ధర్నా చేశారు. బ్యాంకుల ప్రైవేటీకరణను ఆపాలని జోనల్ కార్యదర్శి డీఎన్ఆర్ కుమార్, ఎంఎస్ రాజు, కేఎల్వీ లవంగ డిమాండ్ చేశారు. మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది ఎస్.గంగాధర్, సీహెచ్ చిరంజీవి, టిటి.ప్రవీణ్, వి.ఆదిబాబు, ఎం.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న శంకరరావు

పెందుర్తి : చినముషిడివాడ సిద్ధార్ధనగర్‌లో ఇటీవల మృతి చెందిన గుగ్గిలాపు సత్యం అనే వ్యక్తికి సంబంధించి చంద్రన్న బీమా ద్వారా అందిన రూ.5 వేల చెక్కును అతని తల్లి గౌరికి 70 వ వార్డు టీడీపీ మాజీ అధ్యక్షుడు శేనాపతి శంకరరావు గురువారం అందజేశారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : గౌతమ్‌నంద

-10.45; 1.45; 5.45, 8.45

స్క్రీన్ 2 : ఫిదా

- 10.45; 5.45, 1.45; 8.45

సిగ్నల్స్ ఉండవు.. సరుకులు అందవు

రేషన్ కోసం లబ్ధిదారుల పాట్లు

మల్కాపురం: రేషన్ సరుకులు పొందడానికి లబ్ధిదారులు నానా కష్టాలు పడుతున్నారు. స్కూల్‌కు వెళ్లే పిల్లల వలే ఉదయం ఎనిమిది గంటల కల్లా ఇంటి నుంచి బయలుదేరి రేషన్ దుకాణాలకు చేరుకుంటున్నారు. తీరా అక్కడికి వెళ్లి చూస్తే వేలిముద్రల సేకరణ యంత్రానికి సిగ్నల్స్ అందక ఇబ్బంది పడుతున్నారు. వేలిముద్ర పడితే కానీ సరుకులు ఇవ్వరాయే. దీంతో లబ్ధిదారులు సిగ్నల్స్ కోసం పడిగాపులు పడుతున్నారు. మధ్యాహ్నం వరకు వేచి ఉంటున్న లబ్ధిదారులు దుకాణం మూసేస్తుండంతో వెనుదిరుగుతున్నారు. మళ్లీ సాయంత్రం దుకాణం తెరిచే సమయానికి కార్డుదారులు తిరిగి వస్తున్నారు. సిగ్నల్స్ కోసం ఎదురుచూస్తున్నారు. సిగ్నల్స్ రాక సరుకులు అందక నీరసంగా ఇంటికి చేరుకుని మరుసటి రోజు ఉదయం యధావిధిగా సరుకుల కోసం వస్తున్నారు. మల్కాపురం ప్రాంతంలో మూడు రోజులుగా ఈ సిగ్నల్స్ సమస్య కార్డుదారులను వేధిస్తుంది. సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.


రేషన్ సరుకుల కోసం వేచి ఉన్న మహిళలు

పొడుగుపాలెం, పెద్దిపాలెంలో ప్రపంచ బ్యాంకు బృందం

- ఆయుకట్టు భూముల పరిశీలన
- రైతులకు సలహాలు, సూచనలు

ఆనందపురం: మండలం పొడుగుపాలెం, పెద్దిపాలెం గ్రామాలలో వున్న చింతల చెరువు, దత్త చెరువుల కింద వున్న ఆయుకట్టు భూములను ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు గురువారం సందర్శించారు. అనంతరం ఆయుకట్టు భూముల రైతులతో అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు.వ్యవసాయాధికారుల సలహాల మేరకు ఎరువుల వినియోగాన్ని చేపట్టాలని, సాధ్యమైనంత వరకు రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. యంత్ర పరికరాలపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువులపై ఆధారపడడం వల్ల పంటలు పండించలేకపోతున్నామని, బోరు బావులను మంజూరు చేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని రైతులు బృందం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చెరువులలో నీరు చేరడానికి ప్రధానమైన కాలువలను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాని కోరారు. రైతుల సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. పెద్దిపాలెం, పొడుగుపాలెం గ్రామాలలో బృందం సభ్యులు రంజాన్ సమనంతారాయ్, పాల్‌సింగ్ సింధు,యోనామో, కజూహీరో, సుధీరేంద్ర శర్మ, శేఖర్ తదితరులు సందర్శించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో వరల్డ్ బ్యాంకు టీమ్, వ్యవసాయ సంయుక్త సంచాలకుడు శివప్రసాద్ పాణిగ్రహీ, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, వ్యవసాయ సహాయ సంచాలకుడు సీహెచ్ సుబ్రహ్మణ్యం, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఆయుకట్టు భూములను పరిశీలిస్తున్న అధికారులు

చింతల్లోవలో ఎంఆర్ వ్యాక్సినేషన్


విద్యార్థులకు టీకాలు వేస్తున్న జీవీఎంసీ వైద్యసిబ్బంది

సింధియా: కొండవాలు ప్రాంతం చింతల్లోవలోని ఆదర్శ రాయల్ పాఠశాలలో గురువారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. జీవీఎంసీ డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ టీకా తప్పనిసరిగా వేయించాలన్నారు. పాఠశాల డైరెక్టర్ దాసరి వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ టీకాల గురించి అందరికీ అవగాహన అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.నాగశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కప్పస్తంభం ఆదాయం రూ.7.4 లక్షలు



సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి ఖజానాకు ఆలయంలోని కప్పస్తంభ ఆలింగనాల ద్వారా గడచిన జూలై నెలమొత్తం మీద రూ.7.4 లక్షల ఆదాయం సమకూరినట్టు ఆలయ రికార్డుల ప్రకారం తెలిసింది. దేవాలయ ప్రధాన ద్వారం నీలాద్రి గుమ్మానికి అతి చేరువలోని ఒక రాతి స్తంభం కింద ప్రత్యేక యాగం చేసిన సంతాన గోపాల యంత్రాన్ని ప్రతిష్ఠించడం వల్ల ఆ ప్రత్యేక స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న భక్తులు కోర్కెలు తీరుతాయని ప్రతీతి. అదే క్రమంలో గత నెలలో అప్పన్న స్వామి భక్తులు కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకోవడం ద్వారా రూ.7,42,500 ఆదాయం లభించింది.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాఖపట్నం: రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. దొండపర్తి సమీపంలోని డీఆర్ఎం కార్యాలయం వద్ద గురువారం కార్మి కులు ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ వాల్తేరు డివిజన్‌లో మూడువేల మంది కార్మికులు వివిధ పనులు చేస్తున్నారన్నారు. వీరికి కాంట్రాక్టర్లు, యజమానులు చట్టపర హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తక్కువ వేత నాలిచ్చి శ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ఉద్యోగ భద్రత కల్పిం చకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవా ధ్యక్షుడు నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న స్వర్ణపుష్పార్చనకు ఆదరణ

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో వారంలో రెండురోజులు జరుగుతున్న స్వర్ణపుష్పార్చనకు ఆదరణ లభిస్తోంది. ఆర్జితసేవల్లో భాగంగా ప్రతి గురు, ఆదివారాల్లో ఉదయం ప్రభాత ఆరాధనల అనంతరం అప్పన్న స్వామికి స్వర్ణ పుష్పార్చన నిర్వహిస్తున్నారు.గురువారం జరిగిన స్వర్ణపుష్పార్చనలో దేవస్థానం నిర్ణయించిన రూ.2,116లు చెల్లించి 27 జంటలు పాల్గొన్నాయి. దీనిలో భాగంగా వేకువజాము స్వామిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ప్రభాత ఆరాధనలు యథావిధిగా పూర్తిచేశారు. ఆలయ భాండాగారం నుంచి స్వర్ణ సంపెంగలు బయటకు తీసి పాల్గొన్న భక్తులచే తాకించిన పిమ్మట అంతరాలయంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనంతో శ్రీకారం చుట్టారు. షోడశోపచారాల పూజలు ముగిసిన తర్వాత నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ ఒక్కొక్క స్వర్ణ సంపెంగతో స్వర్ణ కవచం ధరించి సింహాద్రినాథుడికి స్వర్ణపుష్పార్చన చేశారు. మంత్రపుష్పం మంగళ నీరాజనాల అనంతరం ఆలయ నిబంధనల ప్రకారం స్వర్ణపుష్పార్చనలో పాల్గొన్న భక్తులకు వేదాశీర్వచనాలను, స్వామివారి ప్రసాదం అందజేశారు.



కనీస చార్జీ తగ్గింపుపై ప్రచారం

విశాఖపట్నం: ఆర్టీసీ కనీస చార్జీ తగ్గింపుపై ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి వివిధ రూట్లకు వెళ్లే అన్ని బస్సుల్లోను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రచారం చేశారు. ఆర్టీసీ ఆర్డినరీ బస్సుల్లోను, మెట్రో, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోను కనీస చార్జీ ఐదు రూపాయలు మాత్రమే అనే పోస్టర్ పట్టుకొని వీరంతా ప్రచారం నిర్వహించారు.


ప్రచారం చేస్తున్న సిబ్బంది

కారు బీభత్సం


ప్రమాదానికి కారణమైన కారు

శ్రీహరిపురం: శ్రీహరిపురం ప్రధాన రహదారిలో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఉదయం ఆ రు గంటల సమయంలో ఎవరి పనుల్లో వారు ఉండగా వేగంగా దూసుకొచ్చిన కారు సమీపంలోని వాహనాలను ఢీకొట్టింది. అనంతరం పక్కన పాలప్యాకెట్లు అమ్ముతున్న వ్యక్తిపైకి దూసుకెళ్లింది. కారు వేగాన్ని డ్రైవర్ అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవ్వరూ గాయపడలేదు.

కొండవాలు గ్రామాల్లో ఫ్యాగింగ్


ఫ్యాగింగ్ చేస్తున్న సిబ్బంది

సింధియా : కొండవాలు ప్రాంతాలైన త్రినాథపురం, దుర్గానగర్, క్రాంతీనగర్‌లో దోమల నివారణకు జీవీఎంసీ సిబ్బంది గురువారం ఫ్యాగింగ్ చేశారు. ఆరోగ్య అధికారి మురళీమోహన్ పర్యవేక్షణలో సిబ్బంది ప్రధాన వీధుల్లో సంచార వాహనంపై ఫ్యాగింగ్ చేపట్టారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా సిబ్బంది ప్రచారం చేశారు.

షిప్‌యార్డు ఎస్సీ. ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్

ఎన్నికల నామినేషన్లు

సింధియా: హిందుస్థాన్ షిప్‌యార్డు ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికల నేపథ్యంలో పలువురు అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. షిప్‌యార్డు కాలనీలో పలువురు అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో సుమారు 473 మంది ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఎల్ అండ్ ఎమ్ సీరీస్ కార్మికులు, అధికారులు ఓటుహక్కును వినియోగించుకుంటారు. 5వ తేదీన ఎన్నిక జరుగుతుంది. అదే రోజు కౌటింగ్ పూర్తి చేసి విజేతల పేర్లను ప్రకటిస్తారు.

షిప్‌యార్డు కళాశాలలో స్వచ్ఛభారత్

సింధియా: షిప్‌యార్డు కళాశాల విద్యార్థులు గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. కళాశాల ప్రాంగణంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి గోపినాథ్, కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరావు పర్యవేక్షణలో విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కొద్ది రోజుల్లో కాలనీలో కూడా స్వచ్ఛభారత్ నిర్వహిస్తామని వారు తెలిపారు.

వార్డుల్లో జోనల్ కమిషనర్ విస్తృత పర్యటన

గాజువాక టౌన్, అగనంపూడి: జోన్ పరిధిలోని పలు వార్డుల్లో కమిషనర్ ఆర్.సోమన్నారాయణ గురువారం విస్తృతంగా పర్యటించారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరాని పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు పలు సూచనలు చేశారు. పాతఅగనంపూడి, శాంతినగర్, శ్రీనివాసనగర్‌లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రేనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధుల్లో ఎక్కడ చెత్తకుప్పలు లేకుండా చూడాలన్నారు. అనంతరం సులాబ్ కాంప్లెక్స్‌లను పరిశీలించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. జడ్సీ వెంట అధికారులు పాల్గొన్నారు.


పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతున్న జడ్సీ సోమన్నారాయణ

పరిసరాల పరిశుభ్రతే కీలకం

కూర్మన్నపాలెం: పరిసరాల పరిశుభ్రతే కీలకమని జడ్సీ సోమన్నారాయణ అన్నారు. వడ్లపూడి, కణితి కాలనీలలో గురువారం పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారాలను వెయ్యరాదని, తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు

డాక్టర్ తాళ్లపాక సందీప్‌కు ప్రభుత్వ పురస్కారం



తాళ్లపాక సందీప్‌ను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీనగర్: కూచిపూడిలో విశిష్ట సేవలు అందిస్తున్న కళారాధన నాట్యాచార్యులు డాక్టర్ తాళ్లపాక సందీప్ కుమార్‌ను జాతీయ స్థాయి గురుశ్రీ, బాల శ్రేష్ట అవార్డు సత్కారాలు వరించాయి. అల్యుమినీ జవహర్ బాల భవన్ వారు కాకినాడలోని సూర్య కళా మందిర్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రదానం చేశారు. ప్రముఖ నాట్యాచార్యులు నటరాజ రమాకృష్ణ, అలమండ ప్రసాదుల చేతుల మీదుగా అందుకున్నారు. కూచిపూడి, భరత నాట్యంలో అందించిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలు లభించాయని తాళ్లపాక సందీప్ తెలిపారు.

'పట్టాలలోని షరతులు తొలగించాలి'

గాజువాక టౌన్: హౌస్ కమిటీ భూలబ్ధిదారులకు ఇచ్చిన పట్టాల్లో షరతులు తొలగించి, కన్వీనియన్స్ డీడ్ ఇవ్వాలని సీపీఎం కార్యదర్శి సీహెచ్ నరసింగరావు డిమాండ్ చేశారు. గాజువాకలో గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం షరతులతో కూడిన పట్టాలు ఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారని ఆరోపించారు. క్రయవిక్రయాలకు ఐదేళ్లపాటు షరతు విధించడాన్ని తప్పుపట్టారు. నిబంధనలు తొలగించకపోతే ప్రజల తరపున ఆందోళన చేపడతామన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు గంగారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దువ్వాడ స్టేషన్ రోడ్డు 100 అడుగులుగా విస్తరణ

కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెం నుండి దువ్వాడ స్టేషన్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా గురువారం సర్వే పనులు ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఈ రహదారిని విస్తరించాలనీ మాజీ కార్పోరేటర్ లేళ్ల కోటేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు జడ్సీ సోమన్నారాయణ పర్యవేక్షణలో సెంటర్ డివైడర్ నుంచి అటు, ఇటు 50 అడుగుల వరకు కొలతలు కొలిచారు. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా చిత్తశుద్ధితో రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విస్తరణ పనుల్లో సి.సి.పి. ఆర్‌జె విద్యుల్లత, డి.సి.పి రాంబాబు, ఏసిపి నాయుడు, టి.పి.బి.ఓ.తేజేశ్వరరావు, హైమావతి, మాజీ కార్పోరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


సర్వే చేస్తున్న జోనల్ కార్యాలయ సిబ్బంది

'సంస్థను సమష్టిగా కాపాడుకుందాం'

ఉక్కుటౌన్‌షిప్: ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు అన్నారు. స్టీల్ ప్లాంట్ ఎల్.ఎం.ఎం.ఎం విభాగం వద్ద గురువారం జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘ నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌లకు కారుచౌకగా ఇచ్చేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆగస్టు 9న ఢిల్లీలో జరగనున్న కార్మిక ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్మిక ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ నెల 5న ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో అఖిల పక్ష కార్మిక సంఘ నాయకులు గంధం వెంకటరావు, ఎన్.రామారావు, జి.బోసుబాబు, వై.మస్తానప్ప, నీరుకొండ రామచంద్రరావు, జె.అయోధ్యరాం, జి.గణపతిరెడ్డి, సి.హెచ్.సన్యాసిరావు కె.పరంధామయ్య, దాసరి సురేష్‌బాబు, జి.సోమన్న, దొమ్మేటి అప్పారావు, దరిగి రవి, రామ్‌కుమార్, సంపూర్ణం, ఆర్.భాస్కర్, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధిలో సీనియర్ ఉద్యోగులు కీలకం

ఉక్కుటౌన్‌షిప్: సీనియర్ ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి అందిస్తున్న సేవలు విశేషమైనవని, ఈ సేవలను మరింత విస్తరించాలని జనరల్ మేనేజర్ (కోకో-ఓవేన్) ఎ.కె.సింగ్ అన్నారు. విభాగంలో 25 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న 120 మంది ఉద్యోగులకు ఈడీ (వర్క్స్) కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం లాంగ్ సర్వీసు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమష్టి కృషి వల్లే ప్లాంట్ ప్రగతిపథంలో పయనిస్తోందన్నారు. కార్యక్రమంలో అధికారులు రామేశ్వరరావు, హవాల్ధర్, రవికుమార్, వీరాస్వామి, అశోక్‌కుమార్, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి గంధం వెంకటరావు, జి.బోసుబాబు, బి.అప్పారావు, జె.సింహాచలం, ఎండి.రఫీ, ఆనంద్ కుమార్, ఎం.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



లాంగ్ సర్వీస్ అవార్డులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

పెదగంట్యాడ: నడుపూరులో వున్న సంస్కార్ స్కూల్‌లో గురువారం 24 0మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఎంఆర్ టీకాల కేంద్రాలు ఏర్పాటు చేశారు. పిల్లలకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎస్తేర్‌రాణి తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ చిన్న, డైరెక్టర్ నివాస్, ప్రిన్సిపాల్ కుమారి, చైతన్య, జయశ్రీ, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

పెదగంట్యాడ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి ప్రసాదుల శ్రీనివాసరావు అన్నారు. సింహగిరి కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పి.రాజు కుటుంబసభ్యులకు గురువారం చంద్రన్న బీమా పరిహారాన్ని శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో వియ్యపు కొండబాబు, అనంత్, విశ్వనాథరాజు, నమ్మి సింహాద్రి, శంకరసాయిరామ్, సన్ని, చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.


పరిహారం అందిస్తున్న దృశ్యం

స్టీల్‌ప్లాంట్ గుర్తింపు ఎన్నికలకు సిద్ధంకావాలి

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని స్టీల్ బీఎంఎస్ ఇన్‌చార్జి వెన్నా శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో కలిసి వచ్చే యూనియన్లను కలుపుకొని పోటీకి సిద్ధమవాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొమ్మినేని శ్రీనివాస్, హరీష్, రాధాకృష్ణ, శేషు, పాండు, రామకృష్ణ పాల్గొన్నారు.

● గుర్తింపు యూనియన్ ఎన్నికలకు కార్మికులు సిద్ధంకావాలని టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు పిలుపునిచ్చారు. ట్రాఫిక్ విభాగంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పెనుమర్తి బాలాజీ, కోనేరు శ్రీనివాసరావు, పొట్ల శ్రీను, వర్రె రాంబాబు, అప్పారావు, కొన సత్యం, గుమ్మల నర్సింగరావు, ఎన్.మహాలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెన్నా శ్రీరామ్మూర్తి

పూర్వ డైరెక్టర్‌ను కలిసిన సీఐటీయూ నాయకులు

ఉక్కుటౌన్‌షిప్: విశాఖ స్టీల్‌ప్లాంట్ పూర్వ డైరెక్టర్ (ప్రాజెక్టు) డి.ఎన్.రావును ఉక్కు సీఐటీయూ నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేశారు. ప్లాంట్ అభివృద్ధికి అందించిన సహకారం మరువలేమని, ప్లాంట్ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇచ్చి ప్లాంట్ మరింత ప్రగతిపథంలో యనించే విధంగా కృషి చేయాలని నాయకులు కోరారు. పూర్వ డైరెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు ఎన్.రామారావు, జె.అయోధ్యరాం, బి.అప్పారావు, యు.వెంకటేశ్వర్లు, కె.సత్యనారాయణ, వి.డి.వి.పూర్ణచంద్రరావు, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

పెదగంట్యాడ: ప్రతి రోజూ యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని వర్తక సంఘం నాయకుడు తిప్పల చినఅప్పారావు అన్నారు. బీసీ రోడ్డులోని బ్రహ్మకుమారీల ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో యోగా బట్టీ కార్యక్రమాన్ని చినఅప్పారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను దినచర్యగా మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రకాశమణి, విజయలక్ష్మి, రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: ఫిదా;
స్క్రీన్-2: నిన్ను కోరి
శ్రీకన్య స్క్రీన్-3: ఫిదా;
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నిన్ను కోరి; **లక్ష్మీకాంత్:** గౌతమ్ నందా
మోహిని(70ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (35 ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (మినీ): మాయామాల్
అరుణ(పెదగంట్యాడ): గౌతమ్ నందా
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): గౌతమ్ నందా
ఎస్వీసి లిఖిత (శ్రీహరిపురం): గౌతమ్ నందా
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: గౌతమ్ నందా (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్క్రీన్2:** ఫిదా; **స్క్రీన్3:** గౌతమ్ నందా(11.00, 6.30) నిన్నుకోరి (2.15, 9.45)

ఆంధ్రజ్యోతి

5

విశాఖ తూర్పు

విశాఖ సిటీ, శుక్రవారం 4 ఆగస్టు 2017

ఎంవీపీ కాలనీ । ఆరిలోవ । ఏయూ క్యాంపస్। ఆశీల్‌మెట్ట। బీచ్‌రోడ్
మద్దిలపాలెం । పెదవాల్తేరు । చినవాల్తేరు । విశాలాక్షినగర్ । వెంకోజీపాలెం। రామ్‌నగర్।సిరిపురం

11న వంద కథల 'కథానందం' విష్కరణ

ఎంవీపీ కాలనీ: ఏయూ కామర్స్‌అండ్‌మేనేజ్‌మెంట్ స్మార్ట్ సెమినార్ మందిరంలో ఈనెల 11న సాయంత్రం 'వంద కథల సంకలనం 'కథానందం' పుస్తక ఆవిష్కరణ జరుగుతుందని నిర్వాహకులు ఎం.వి.జె.భువనేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పదిమంది రచయితలు, పది మంది రచయిత్రులు రాసిన ఈ సంకలనాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు చేతులుమీదుగా ఆవిష్కరించనున్నారు. ఇదే వేదికపై 2015-16 సంవత్సరాలకు సంబంధించి మళ్ల జగన్నాథం సాహిత్య ప్రతిభా పురస్కారాలు ప్రదానం జరుగుతుందని తెలిపారు. అదేరోజు ఉదయం కస్తూరి మురళీకృష్ణ సృజన స్వరం, రచయితల సమాలోచనం సాహిత్య గోష్ఠి జరుగుతుందని తెలిపారు.

ఆనంద్ సమ్మె పిలుపుతో జేఏసీకి సంబంధం లేదు

వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సుబ్బారావు



మాట్లాడుతున్న అధ్యక్షుడు సుబ్బారావు

ఆశీల్‌మెట్ట: ఆనంద్ ఇచ్చిన సమ్మె పిలుపుతో జేఏసీకి సంబంధం లేదని, 3వ తేదీన ప్రభుత్వంతో చర్చలు అబద్ధమని, ఏడో తేదీన జేఏసీతో చర్చలు జరుపుతామని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సుబ్బారావు తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఏపీ మున్సిపల్ ఎంప్లాయిూస్ అండ్ వర్కర్స్ జేఏసీ పిలుపును ఎం.ఆనంద్ ఏనాడూ గౌరవించలేదన్నారు. జేఏసీ పిలుపు మేరకు జీవీఎంసీ సీఐటీయూ యూనియన్ సమ్మెచేస్తే అవుట్‌సోర్సింగ్ కార్మికుల్లో బలంలేని ఆనంద్ సమ్మె విచ్ఛిన్నానికి పూనుకున్నాడని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర జేఏసీ ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇస్తే తానిచ్చిన నోటీసులతో ప్రభుత్వం భయపడిపోయిందని చెప్పుకు తిరిగాడన్నారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నాగేశ్వరరావు, యు.రాజు, ఎస్.రమణ, ఎం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

6న ఏపీఎఫ్‌ఈఆర్‌డబ్ల్యూఏఎస్ విశాఖ శాఖ ప్రారంభం

వెంకోజిపాలెం: ఆంధ్రప్రదేశ్ నివాసితుల సంక్షేమ సంఘాల సమాఖ్య (ఏపీఎఫ్‌ఈఆర్‌డబ్ల్యూఏఎస్) విశాఖ శాఖ ఈనెల 6న ప్రారంభమవుతోందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ఎస్.ఆర్.మూర్తి తెలిపారు. ఎంవీపీ కాలనీలోని ఐఏఎం ప్రాంగణంలో ఉదయం 9.30 గంటలకు ఎంపీ కంభంపాటి హరిబాబు శాఖను ప్రారంభిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా సమాఖ్య వెబ్‌సైట్‌ను కూడా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. సమాఖ్య సావనీర్‌ను జీవీఎంసీ కమిషనర్ ఎం.హరి నారాయణన్ ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరంసంక్షేమ సంఘాల శ్రేయస్సు పాటుపడిన ప్రముఖులకు సన్మానించనున్నట్లు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : జెడ్సీ నల్లనయ్య

వెంకోజిపాలెం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తపడవచ్చునని జోన్-2 కమిషనర్ పి.నల్లనయ్య సూచించారు. పదో వార్డు కేఆర్‌ఎంకాలనీలో మలేరియా సోకిన ఎం.రామకృష్ణను జెడ్సీ గురువారం పరామర్శించారు. ఇంటిపరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్లే ఆమె మలేరియా బారిన పడినట్లు జెడ్సీ తెలిపారు. జెడ్సీ ఆదేశాల మేరకు మలేరియా సిబ్బంది ఆ ప్రాంతంలో ఫాగింగ్ నిర్వహించారు. జెడ్సీ వెంట జోనల్ మలేరియా అధికారి వసంతకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటరావు, శుభ్రం సూపర్‌వైజర్ జి.బాబు, మలేరియా సిబ్బంది బుల్లి బాబు, కోదండరామ్ ఉన్నారు.

పూలు, పండ్లు, ఆకుల ధరలకు రెక్కలు

మార్కెట్‌కు వరలక్ష్మీవ్రతం ఎఫెక్ట్...రేట్లు పెంచి సొమ్ము చేసుకున్న వ్యాపారులు

డజను అరటి పండ్లు రూ.40 నుంచి రూ.వంద...

కొబ్బరి కాయ రూ.20 నుంచి రూ.30... మామిడి కొమ్మ రూ.10...అరటి ఆకు రూ.10


మహిళలతో రద్దీగా ఉన్న ఆరిలోవ మార్కెట్

ఆరిలోవ/ఎంవీపీ కాలనీ: వరలక్ష్మీవ్రతం సందర్భంగా గురువారం మార్కెట్ కిటకిటలాడింది. తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఆరిలోవ ప్రధాన మార్కెట్‌తోపాటు ఎంవీపీ, పెదవాల్తేరు రైతుబజార్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా పూలు, పత్రి, పూజాసామగ్రి కొనుగోలుతో మార్కెట్ బిజీగా కనిపించింది. అవసరం, అవకాశాన్ని, వినియోగదారుల నుంచి వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని వ్యాపారాలు అమాంతం ధరలు పెంచేశారు. పూల ధరల నుంచి చివరికి ఆకుల ధరల వరకు ఆకాశయానం చేశాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతం చేయడం ఆనవాయితీ. అమ్మవారికి ప్రీతిపాత్రమైన కలువ, చామంతి, తామర తదితర పూలతో పూజిస్తారు. అలాగే పలు రకాల పండ్లు ప్రసాదంగా పెట్టడం, కొబ్బరి కాయలు కొట్టడం ఆనవాయితీ కావడంతో వీటి ధరలకు రెక్కలు వచ్చాయి. ఒక్కసారి డిమాండ్ పెరగడంతో వ్యాపారులు పూలు, పండ్ల ధరలను అమాంతం పెంచేసి సొమ్ము చేసుకున్నారు. ఇంటికి తోరణంగా కట్టే మామిడి ఆకుల నుంచి భోజనం చేసేందుకు ఉపయోగించే అరటాకు ధరలను కూడా ఇష్టానుసారం పెంచేశారు. మధ్యాహ్నం వరకు అన్ని మార్కెట్లు మామూలుగానే ఉన్నా మూడు గంటల తర్వాత ఒక్కసారిగా రద్దీ పెరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు మార్కెట్‌కు పోటెత్తారు. ఆరిలోవ మార్కెట్ సాయంత్రం నడవడానికి కూడా వీలులేనంతగా కిక్కిరిసిపోయింది. దీంతో వ్యాపారం మూడు పూలు, ఆరు పండ్లుగా సాగింది. ఎంవీపీ రైతుబజార్‌లో పూల విక్రయాలు జోరుగా సాగాయి. కొబ్బరికాయలు, అరటి ఆకులు, తమలపాకులు, అరటిపండ్లు, పలు రకాల పత్రాలు, మామిడి కొమ్మల కొనుగోలుతో వినియోగదారులు బిజీగా కనిపించారు. విపరీతమైన రద్దీవల్ల ఎంవీపీ డబుల్ రోడ్డు వద్ద ఉన్న రైతుబజార్ ప్రవేశ ద్వారం వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

మూడు రెట్లు భారం

అరటి పండ్లు డజను (చిన్నవి) రూ.40 అమ్మారు. పెద్ద రకం వంద రూపాయలకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. సంపంగి పువ్వు పది రూపాయలు, రెండు చామంతులు పది రూపాయలకు, గులాబీలు 10 నుంచి 15 రూపాయలకు అమ్మారు. కొబ్బరి కాయ రూ.20 నుంచి రూ.30 వరకు అమ్మారు. నాలుగు రెమ్మలున్న మామిడి కొమ్మ రూ.10లకు, అరటి ఆకు చిన్నది రూ.10 అమ్మారు. చివరికి పూజకు ఉపయోగించే గరిక పూసలు, తమలపాకుల ధరలు కూడా ఆకాశయానం చేశాయి.

బంగారం షాపులు కిటకిట

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారికి బంగారం కాసు పెట్టడం ఆనవాయితీ. దీంతో కాసులు, ఇతర ఆభరణాలు కొనుగోలుతో బంగారం షాపులు కిటకిటలాడాయి. చిన్నాపెద్ద షాపులన్నింటి వద్ద రాత్రి పది గంటల వరు రద్దీ కనిపించింది.

పేకాడుతున్న ఐదుగురి అరెస్టు

ఆశీల్‌మెట్ట: జీవీఎంసీ ఎదురుగా ఉన్న ఓ హోటల్‌లో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు మూడో పట్టణ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా దాడి చేసి ఓ మహిళతో సహా ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. గురువారం తెల్లవారు జామున మూడు గంటలకు చేసిన దాడిలో నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 93 వేల 240 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు



డీఆర్‌ఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

విశాఖపట్నం: రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. దొండపర్తి సమీపంలోని డీఆర్‌ఎం కార్యాలయం వద్ద గురువారం కార్మికులు ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ వాల్తేరు డివిజన్‌లో మూడువేల మంది కార్మికులు వివిధ పనులు చేస్తున్నారన్నారు. వీరికి కాంట్రాక్టర్లు, యజమానులు చట్టపర హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తక్కువ వేత నాలిచ్చి శ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవా ధ్యక్షుడు నరసింహారావు, కార్యదర్శి సింహచలం, సిటూ నాయకులు జ్యోతీశ్వరరావు, ముత్యాలమ్మ, రాజుతల్లి, గణపతి పాల్గొన్నారు.

6న మ్యూజికల్ ఫ్రెండ్‌షిప్ డే



కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహక ప్రతినిధులు

బీచ్ రోడ్డు: ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఆదివారం మ్యూజికల్ ఫ్రెండ్‌షిప్‌డే నిర్వహిస్తున్నట్లు సుజికి సంస్థ ప్రతినిధి కోమల్ తెలిపారు. కార్యక్రమం వివరాలు గురువారం మీడియాకు వివరించారు. మూడేళ్లుగా ఏటా ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఆసియాలో నంబర్ వన్‌గా ఉన్న డీజేలతో మ్యూజికల్ ఫ్రెండ్‌షిప్ డే నిర్వహిస్తున్నామని చెప్పారు. గోవా తరహాలో పర్యాటక ప్రదేశంగా విశాఖను తీర్చిదిద్దుతున్న తరుణంలో ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువతలో సంగీతంపై అవగాహన కలిగించడం, సంగీత ప్రియులకు వినోదాన్ని పంచడమేనని చెప్పారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్‌లో కార్యక్రమం ఉంటుందని చెప్పారు. పాల్గొనే ఆసక్తి ఉన్న 9246811119 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. అనంతరం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వరూప్‌వర్మ, సులీన తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులు సేవాభావంతో మెలగాలి

మద్దిలపాలెం: ఎన్‌సీసీ విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండడం ఎంత ముఖ్యమో, సాటివారి పట్ల సేవాభావంతో మెగలడం అంతే ముఖ్యమని ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి సోనియావాలియా చెప్పారు. మద్దిలపాలెంలోని డాక్టర్ వీఎస్‌కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్‌సీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఎన్‌సీసీలో చేరడం వారి దేశభక్తికి నిదర్శనమని చెప్పారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలునాటారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి స్వామినాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కనాటుతున్న విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
విశాఖ దక్షిణం
5
విశాఖ సిటీ । శుక్రవారం 4 ఆగస్టు 2017
వన్‌టౌన్ । జగదాంబ సెంటర్ । జ్ఞానాపురం । డాబాగార్డెన్స్
। అల్లిపురం । పూర్ణామార్కెట్ । మహారాణిపేట

వరలక్ష్మి పూజలకు ఏర్పాట్లు

వన్‌టౌన్: విశాఖ పాతనగరంలోని ఆలయాలు శ్రావణమాస రెండో శుక్రవారం వరలక్ష్మి పూజలకు ముస్తాబవుతున్నాయి. వరలక్ష్మి వ్రతం సందర్భంగా వన్‌టౌన్‌లోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాలను మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో ఆలంకరిస్తున్నారు. ఆలయాల్లో అమ్మవార్లకు అభిషేకాలు, కుంకుమ పూజలు, లక్ష్మీహోమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సామూహిక వరలక్ష్మీ వత్రాలు, శ్రావణలక్ష్మీ ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించనున్నారు.

కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో...

వన్‌టౌన్‌లోని కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం అమ్మవారికి క్షీరాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారికి బంగారు చీర, కిరీటం, అభరణాలతో అలంకరించనున్నారు. వందలాది మహిళలతో శ్రీచక్రసహిత కుంకుమ పూజలు, లలితా సహస్రనామపారాయణం, అష్టలక్ష్మీ అష్టకం, మహిళలతో సామూహిక పారాయణం జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది.


కన్యకాపరమేశ్వరి అమ్మవారు

నేడు వరలక్ష్మి వ్రతం
ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
భారీగా శ్రావణలక్ష్మి కుంకుమపూజలు

దుర్గాలమ్మ దేవస్థానంలో...

పూర్ణామార్కెట్‌లోని దుర్గాలమ్మ వారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం ఆలయంలో అమ్మవారికి మేలు కొలపు అనంతరం విశేష పూజలు, హోమాలు జరగనున్నాయి. అలాగే సామూహిక ప్రత్యేక కుంకుమ పూజలు జరగనున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.


సామూహిక వరలక్ష్మి వ్రతాలు...

వన్‌టౌన్ రాణిబొమ్మ సమీపంలో ఉన్న కనకదుర్గ క్షేత్ర గణపతి మల్లికార్జునస్వామివారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో...

వన్‌టౌన్‌లోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాస రెండో శుక్రవారం పూజలు తెల్లవారు జామునుంచే ప్రారంభం కానున్నాయి. తెల్లవారు జామున ఐదు గంటలకు విశేష పంచామృతాభిషేకం నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజలు ప్రారంభంఅవుతాయి. ఇప్పటికే ఈ పూజల కోసం పలువురు భక్తులు ముందుగా పేర్లు నమోదు చేసుకున్నారు. రెండు విడతలుగా ఉభయదాతలతో పూజలు నిర్వహించనున్నారు. భక్తుల సంఖ్య పెరిగితే మూడో విడత కూడా పూజలు నిర్వహిస్తామని దేవస్థాన ఈవో ఎస్.జ్యోతిమాధవి వెల్లడించారు. లక్ష్మీహోమం, పూర్ణాహుతి తదితర పూజలు జరుగుతాయన్నారు. భక్తుల తాకిడికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందన్నారు. ప్రత్యేక కుంకుమ పూజలు జరిపించుకునే భక్తులు ముందుగా దేవస్థానానికి రూ.400 చెల్లించి టికెట్ తీసుకోవాలని సూచించారు. పూజా సామగ్రిని



దేవస్థానమే సమకూర్చుతుందన్నారు. పూజ అనంతరం అమ్మవారి రాగి శ్రీచక్రయంత్రం, పూజాకుంకుమ, జాకెట్టుముక్క, కండువా, 1/4కిలో పులిహోర, 1/4కిలో చక్రపొంగలి భక్తులకు అందజేస్తున్నట్టు తెలిపారు.


బస్సులో ప్రచారం చేస్తున్న ఆర్టీసీ అధికారులు

ఆర్టీసీ కనీస చార్జీ తగ్గింపుపై ప్రచారం

విశాఖపట్నం: ఆర్టీసీ కనీస చార్జీ తగ్గింపుపై ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి వివిధ రూట్లకు వెళ్లే అన్ని బస్సుల్లోను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రచారం చేశారు. ఆర్టీసీ ఆర్డినరీ బస్సుల్లోను, మెట్రో, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోను కనీస చార్జీ ఐదు రూపాయలు మాత్రమే అనే పోస్టర్ పట్టుకొని వీరంతా ప్రచారం చేశారు. బస్సుల్లోని, బస్టాపుల్లోని ప్రయాణికుల వద్దకు వెళ్లి సురక్షిత ప్రయాణానికి, తక్కువ చార్జీలు కలిగిన ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరుతూ బస్సుల్లో ప్రచారం చేశారు.

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా పావని



జగదాంబ సెంటర్: సెన్సార్ బోర్డు సభ్యురాలిగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి ఎం.పావని నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఆమె గురువారం అందుకున్నారు. తన పనీతీరును గుర్తించి ఈ బాధ్యతను అప్పజెప్పిన ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ఎంపీ హరిబాబు, బీజేపీ ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సెయింట్ జోసెఫ్ కళాశాలలో స్వచ్ఛ భారత్

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్ వద్దనున్న సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారిణి సీహెచ్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాల గదులను శుభ్రం చేశారు. కాన్వెంట్ జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహంపై దుమ్ము ధూళిని తొలగించారు. అంతకుముందు కళాశాల ఆవరణలోని విగ్రహాలను శుభ్రం చేశారు. క్రీడామైదానంలో కలుపు మొక్కలను శ్రమదానంతో తొలగించారు. స్వచ్ఛత కార్యక్రమాన్ని 15రోజుల



పాటు కొనసాగిస్తామని అన్నపూర్ణ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టరు షైజీ, డాక్టర్ కె.మాణిక్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

విశాఖపట్నం: రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. దొండపర్తి సమీపంలోని డీఆర్ఎం కార్యాలయం వద్ద గురువారం కార్మికులు ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ వాల్తేరు డివిజన్‌లో మూడువేల మంది కార్మికులు పనులు చేస్తున్నారన్నారు. వీరికి కాంట్రాక్టర్లు, యజమానులు చట్టపర హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదని, తక్కువ వేతనాలిచ్చి శ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు



ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

నరసింహరావు, కార్యదర్శి సింహచలం, సిటూ నాయకులు జ్యోతీశ్వరరావు, ముత్యాలమ్మ, రాజుతల్లి, గణపతి పాల్గొన్నారు.

ఆరాధన


దేవమాత తేరును ఊరేగిస్తున్న భక్తులు

దేవమాత తేరు ఊరేగింపు

జానాపురం: మోక్షారోహణ ఉత్సవంలో భాగంగా గురువారం రాత్రి జ్ఞానాపురం బాబూకాలనీ, సెబాస్టియన్‌కాలనీల్లో భక్తులు దేవమాత తేరును ఊరేగించారు. ఈసందర్భంగా భక్తిగీతాలను ఆలపించారు. దేవమాతను స్మరిస్తూ నినాదాలు చేశారు. కొంత మంది భక్తులు దేవమాతను దర్శించుకున్నారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. 14 రోజులపాటు ఈ తేరు ఊరేగింపు కొనసాగుతుందని ఫాదర్ రాజకుమార్ తెలిపారు.

షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: అల్లిపురం సౌత్‌జైలురోడ్డులో కొలువుతీరిన షిర్డీసాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు చేశారు. రైల్వే న్యూకోలనీ షిర్డీ సాయిధ్యాన మందిరంలోని బాబాకు ఇదేరీతిలో పూజలు, అభిషేకాలు చేశారు. జెండాచెట్టువీధి, లక్ష్మీదేవిపేట, పోలీస్ బేరెక్స్, అల్లిపురం సాయిబాబా వీధి, దత్తసాయి ధ్యానమరంలోని బాబాకు విశేష పూజలు చేశారు. గురువారం స్వామివారికి ప్రీతికరమైన రోజుకావడంతో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకున్నారు.

ఘనంగా షిర్డీసాయి తిరువీధి మహోత్సవం

అల్లిపురం: అల్లిపురం సమీపాన ఉన్న వైర్లెస్‌కాలనీ శ్రీ కోదండ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి షిర్డీ సాయి బాబా తిరువీధి మహోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారిని పల్లకీలో ప్రతిష్ఠించి ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఊరేగింపు రామాలయం నుంచి బయలుదేరి వైర్లెస్‌కాలనీ, డీబీకే కాలనీ, దొండపర్తి, అల్లిపురం తదితర ప్రాంతాల మీదుగా సాగింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయకమిటీ ప్రతినిధులు పి.ఆదిమోహనరెడ్డి, కాశాచారి నిర్వాహకులుగా వ్యవహరించారు.

సిబ్బందిపై ఆర్ఎంకు ఫిర్యాదు

విశాఖపట్నం: ప్రయాణికులతో కొందరు ఆర్టీసీ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని శ్రీరామమూర్తి రాజు ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. 63సంవత్సరాల వయస్సుకలిగిన తన తండ్రి, తనభార్య ఇద్దరు చిన్నపిల్లలు కాకినాడ నుంచి విశాఖపట్నం టికెట్లు బుక్ చేసుకున్నారని, తాము ఎక్కాల్సిన బస్సుకోసం బస్సుడ్రైవర్ జీవీ రావుకు ఎన్నిమార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ చేసి ఉందని, తీరా బస్సు వచ్చిన తరువాత దాన్ని గుర్తించి ఎక్కేందుకు ప్రయత్నిస్తే డ్రైవర్ వారితో అమర్యాదకరంగా వ్యహరించారని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆర్ఎం సుధేశ్‌కుమార్ వెంటనే విచారణ చేసి రిపోర్టు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

44వ రోజుకి మద్యం వ్యతిరేక ఉద్యమం

జ్ఞానాపురం: మద్యం దుకాణాలను జ్ఞానాపురం నుంచి తొలగించి సుదూర ప్రాంతాలకు తరలించాలంటూ ఈప్రాంతవాసులు నిర్వహిస్తున్న ఉద్యమం గురువారం నాటికి 44వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా మహిళలు నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఈసందర్భంగా వారు పేర్కొన్నారు. ఉద్యమానికి ఫాదర్ రాజకుమార్ నేతృత్వం వహించారు. కార్యక్రమంలో ఇరోతి చిన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిథిలావస్థకు చేరిన రహదారి

గోతులమయంగా గాంధీనగర్ కాలనీ రహదారి

- ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- వినతులకు స్పందించని ప్రజాప్రతినిధులు

మాధవధార : నగర పరిధి 39వ వార్డు మాధవధారలోని గాంధీనగర్-2లో కాలనీ సామాజిక భవనం ఎదురుగా ఉన్న రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఈ కారణంగా రోడ్డు కుంచించుకుపోవడంతో స్థానికులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హుద్‌హుద్ సమయంలో ఈ రోడ్డు అంచు భాగం పూర్తిగా కొట్టుకుపోవడంతో క్రమేణా శిథిలావస్థకు చేరింది. ఎన్నిసార్లు వినతులు సమర్పించినా ఇంతవరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్య పరిష్కారం గురించి పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డు పరిస్థితి తెలియని వాహనదారులు గోతిలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. పిల్లలు ఈ రహదారిలో సంచరించకుండా నిత్యం కాపలా కాయాల్సి వస్తున్నదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిమిత సంఖ్యలో ఇళ్లు ఉండే కాలనీలకు సైతం రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్న అధికారులు ఇటువంటి ముఖ్యమైన ప్రాంతంలో రహదారి మరమ్మతుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. మురికివాడల్లో రోడ్డు మరమ్మతులు చేయాల్సినఅవసరాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించకపోవడంతో శోచనీయం అని అంటున్నారు.

ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మురికివాడలు వదలకుండాతిరిగే నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ ప్రాంతాల అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని, అందుకు తమ కాలనీయే సాక్ష్యమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రోడ్డుపై ఏర్పడిన గొయ్యి ప్రాంతంలో చదును చేసిన దృశ్యం

రహదారిపై గొయ్యి పూడ్చివేత

తాటిచెట్లపాలెం : కంచరపాలెం పోలీస్‌స్టేషన్ సమీపంలోని రహదారి మధ్యలో ఏర్పడిన గొయ్యి పూడ్చివేతకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇక్కడ గొయ్యి ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న వైనంపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు రాళ్లు, సిమెంట్ వేసి రోడ్డును చదును చేశారు. దీంతో స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

విజయవంతంగా ఐదు వేల కీళ్ల మార్పిడి చికిత్సలు



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమౌళీశ్వరరావు

సీతమ్మధార : స్థానిక క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ఇప్పటి వరకూ ఐదు వేల మోకాలి, తుంటి (నీ అండ్ హిప్) మార్పిడి చికిత్సలను నిర్వహించినట్టు ఆస్పత్రి సీఈవో టి.చంద్రమౌళీశ్వరరావు తెలిపారు. ఈ చికిత్స కోసం ఆరోగ్య పథకం అందుబాటులోకి తీసుకొచ్చినట్టు చెప్పారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ ద్వారా 75 శాతం నిధులు సమకూర్చి ఈ శస్త్రచికిత్సలు నిర్వహిస్తామన్నారు. తమ ఆస్పత్రి22 ఏళ్లుగా ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఆర్.రాజేష్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ పి.శరత్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో సమస్యలపై వెంటనే స్పందించండి

- వాటర్‌వర్క్స్ ఈఈ-2 బి.కేశవరెడ్డి

మాధవధార : తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది తగిన రీతిలో ముందస్తు చర్యలు తీసుకోవాలని వాటర్‌వర్క్స్ ఈఈ-2 బి.కేశవరెడ్డి పేర్కొన్నారు. నగర పరిధి 39వ వార్డులోని వుడా కాలనీ బ్లాక్ 22 రిజర్వాయర్ ప్రాంగణంలో 33 నుంచి 43వ వార్డు వరకు సంబంధించిన వాటర్‌వర్క్స్ ఇన్‌స్పెక్టర్లు, ఫిట్టర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపుల లీకేజీలను వెంటనే మరమ్మతు చేయాలన్నారు. మంచి నీటి ట్యాంకర్లను శుభ్రపర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి ట్యాంకర్ల పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని, నీటి పన్నుల బకాయిలను వసూలులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో వాటర్‌వర్క్స్ ఏఈ ఆర్.సుబ్బారావుతో పాటు ఆయా వార్డుల సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ నేత జగ్గునాయుడు

విశాఖపట్నం: రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. దొండపర్తి సమీపంలోని డీఆర్ఎం కార్యాలయం వద్ద గురువారం కార్మికులు ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ వాల్తేరు డివిజన్‌లో మూడువేల మంది కార్మి కులు వివిధ పనులు చేస్తున్నారన్నారు. వీరికి కాంట్రాక్టర్లు, యజమానులు చట్టపర హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తక్కువ వేతనాలిచ్చిశ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ఉద్యోగ భద్రత కల్పిం చకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవా ధ్యక్షుడు నరసింహారావు, కార్యదర్శి సింహచలం, సిటూ నాయకులు జ్యోతీశ్వరరావు, ముత్యాలమ్మ, రాజుతల్లి, గణపతి పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న సిటు కార్యకర్తలు

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా పావని



విశాఖపట్నం : సెన్సార్ బోర్డు సభ్యురాలిగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి ఎం.పావని నియమితులయ్యారు. ఈమేరకు నియామక పత్రాన్ని ఆమె గురువారం అందుకున్నారు. తన పనీతీరును గుర్తించి ఇంత మంచి బాధ్యతను అప్పజెప్పినందుకు ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపీ హరిబాబు, బీజేపీ ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కప్పస్తంభం ఆదాయం రూ.7.4 లక్షలు

విశాఖపట్నం : వరాహలక్ష్మీనృసింహస్వామి ఖజానాకు ఆలయంలోని కప్పస్తంభ ఆలింగనాల ద్వారా గడచిన జూలై నెలమొత్తం మీద రూ.7.4 లక్షల ఆదాయం సమకూరినట్టు ఆలయ రికార్డుల ప్రకారం తెలిసింది. దేవాలయ ప్రధాన ద్వారం నీలాద్రి గుమ్మానికి అతి చేరువలోని ఒక రాతి స్తంభం కింద ప్రత్యేక యాగం చేసిన సంతాన గోపాల యంత్రాన్ని ప్రతిష్ఠించడం వల్ల ఆ ప్రత్యేక స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న భక్తులు కోర్కెలు తీరుతాయని ప్రతీతి. అదే క్రమంలో గత నెలలో అప్పన్నస్వామి భక్తులు కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకోవడం ద్వారా రూ.7,42,500 ఆదాయం లభించింది.



6న సైకాలజిస్టుల జాతీయి స్థాయి శిక్షణ శిబిరం

సీతంపేట : మానసిక సమస్యల పరిష్కారంపై సైకాలజిస్టులకు వృత్తినైపుణ్యాల్లో జాతీయ స్థాయి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ హిప్నోకమలాకర్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 6న విజయవాడలోని గాంధీనగర్‌లో గల హోటల్ ఐలాపురంలోని నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన సైకాలజిస్టులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్య, పరిశోధనాలయానికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ చెన్నంశెట్టి వెంకటసుబ్బయ్య సైకాలజిస్టులకు శిక్షణ ఇస్తారన్నారు. పూర్తి వివరాల కోసం ఫోన్ : 9390044031లో సంప్రదించాలన్నారు.

రహదారికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఆదిబాబు

మర్రిపాలెం : జీవీఎంసీ 40వ వార్డు మర్రిపాలెంలోని మహారాణివీధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం బీజేపీ వార్డు అధ్యక్షుడు కాళ్ల ఆదిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.12.95 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు బీజేపీ నాయకులు సదరం రామారావు, మహిళలు మాణిక్యమ్మ, గౌరి, సుశీల కాలనీవాసులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

మద్యం దుకాణం ఏర్పాటు కాకుండా అడ్డుకున్న మహిళలు



కొవ్వొత్తులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

తాటిచెట్లపాలెం : కైలాసపురంలోని సంతోషినగర్‌లో జల్సా వైన్ షాపు వద్ద గురువారం సాయంత్రం పలువురు మహిళలు కొవ్వొత్తులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గత 32 రోజులుగా వైన్‌షాపుకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ పోరాటానికి సహకరించిన మహిళలందరికీ ఐద్వా ప్రతినిధి ఆర్ఎన్ మాధవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌నగర్ కాలనీ అధ్యక్షుడు అర్జునరావు, ధర్మారావు, కాళీస్, డి.పద్మ, నిషా, భవానీ, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
పెందుర్తి
విశాఖ సిటీ। శుక్రవారం 4 ఆగస్టు 2017
పెందుర్తి । సబ్బవరం । పరవాడ । వేపగుంట । లంకెలపాలెం । నరవ

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

- సాయిసౌధానగర్‌లో మౌలిక వసతుల లేమి
- వెలగని వీధి దీపాలు
- డ్రైనేజీ వసతి కరువు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



సమస్యల సౌధం

పెందుర్తి : ఆ కాలనీ ఏర్పడి రెండు దశబ్దాలవుతున్న నేటికి మౌలిక వసతుల సమస్య వెంటాతోంది. అరకొర వసతులతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. సమస్యలు పరిష్కరించాలని అధికారుల మందు ఏకరువు పెట్టిన స్పందన ఉండడం లేదు. జీవీఎంసీ 70వ వార్డు పరిధి గొల్లవిల్లిపాలెం సమీపం సాయిసౌధానగర్ కాలనీ వాసుల దుస్థితి ఇది.

సాయిసౌధానగర్ కాలనీలో పలు సమస్యలు తిష్ఠవేశాయి. రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీ ప్రధాన సీసీ రహదారి వెడల్పు తక్కువగా ఉండడం ఎత్తు ఎక్కువగా ఉండడంతో అంచులు మూసుకుపోయి ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పుకునే వీలు లేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కాలనీ అంతర్గత రోడ్లు మట్టివి కావడంతో చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయి. మట్టి రోడ్డు కావడంతో స్కూల్ బస్సులో కాలనీ లోపలికి రావడం లేదు. ఇక భూగర్భ డ్రైనేజీ కోసం తవ్విన గోతులు పూడ్చకపోడంతో ఇవి మృత్యుకుహారంలా ఉన్నాయి. వీధి దీపాలు వెలగక కాలనీలో అంధకారం నెలకుంటుంది. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో సమీప అపార్ట్‌మెంట్ వాసుల వాడుక నీరు కాలనీలోని ఇళ్ల మధ్య నిలిచిపోతుంది. పారిశుధ్య లోపం వల్ల కాలనీలో దోమల సమస్య అంతాఇంతా కాదు. వీధి దీపాలు ఉన్నా లేనట్లేనని పలువురు అంటున్నారు.


కాలనీలోని రోడ్డు

అధ్వానంగా పార్కు

నిర్వహణ లేక కాలనీలోని పార్కు అధ్వానంగా మారింది. పార్కులో పొదలు దట్టంగా పెరిగి భయపెడుతున్నాయి. పార్కులో కాసేపు సేదతీరే అవకాశం కూడా లేదు. కాలనీ పర్యటనకు వచ్చిన జడ్సీకి స్థానికులు సమస్యలు వివరించినా స్పందన లేదని స్థానికులు చెబుతున్నారు. గ్రీవెన్స్‌సెల్‌లో కూడా పలు మార్లు విన్నవించినా ఫలితం లేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాయిసౌధానగర్ సమస్యలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు


పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలు

పన్నులు చెల్లిస్తున్నాం అయినా..

జీవిఎంసీకి అన్ని పన్నులు చెల్లిస్తున్నాం. అయినా కనీస సదుపాయాలు లేవు. సమస్యలతోనే సావాసం చేస్తూ జీవిస్తున్నాం. జోనల్ అధికారులకు ఎన్నిసార్లు సమస్యలు గురించి తెలిపినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.

\- శర్మ, కాలనీవాసి

సమస్యలు కోకొల్లలు



సాయిసౌధానగర్ కాలనీ ఫేజ్-1 ఫేజ్-2గా ఏర్పడి రెండు దశాబ్దాలయ్యింది. నేటికి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పన జరగలేదు.రహదారులు, కాలువలు సమగ్రస్థాయిలో ఏర్పాటు జరగలేదు. ఆయా సమస్యలు పరిష్కరించి ఇబ్బందులు తొలగించాలి.

\- దంతూరి కృష్ణారావు, కాలనీ అధ్యక్షుడు

'రైతు రథం' ట్రాక్టర్లకు దరఖాస్తులు ఆహ్వానం


ఏవో శ్రీదేవి

సబ్బవరం రూరల్ : రైతు రథం పథకం కింద సబ్బవరం మండలానికి 14 ట్రాక్టర్లు మంజూరయ్యాయని వ్యవసాయాధికారిణి శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తామన్నారు. పెందుర్తి, పరవాడ మండలాలకు 13 చొప్పున, సబ్బవరం మండలానికి 14 ట్రాక్టర్లు మంజూరయ్యాయని ఆమె చెప్పారు. ఫోర్ వీల్ డ్రైవ్ ట్రాక్టర్లులో ఎస్సీకి 1, జనరల్‌కి 1, టూ వీల్ డ్రైవ్ ట్రాక్టర్లు జనరల్ కేటగిరికి 10, ఎస్సీకి 2 మంజూరయ్యాయన్నారు. రెండు ఎకరాలపైన భూమి ఉన్న రైతులు ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫోర్ వీల్ డ్రైవ్ ట్రాక్టర్లకి రూ.2 లక్షలు, టూ వీల్ డ్రైవ్ ట్రాక్టర్లకి రూ.1.5 లక్షలు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. యూనిట్ కాస్ట్ 5.80 లక్షలన్నారు. రైతులకు కేటాయించిన ట్రాక్టర్లుకు జియోట్యాగ్ చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న రైతులు మీ సేవ కేంద్రంలో వెయ్యి రూపాయల దరావత్తు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అయితే రైతులు ఇంతకు ముందు రాయితీపై కాని, సొంతంగా కాని ట్రాక్టర్ కలిగి ఉండరాదని పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం

గాజువాక డిపో మేనేజర్ రంగ ప్రసాద్


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పరవాడ: ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించాలని గాజువాక ఆర్టీసీ డిపో మేనేజర్ రంగప్రసాద్ పిలుపునిచ్చారు. ఆర్టీసీ కనీస చార్జీ రూ.5లేనేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ విషయమై అవగాహన కల్పించేందుకు మండల కేంద్రం పరవాడ సంతబయలు సినిమాహాల్ జంక్షన్ వద్ద గురువారం ప్రచారం నిర్వహించారు. గతంలో ఆర్డనరీ బస్ కనీస చార్జీ రూ.7, మెట్రో రూ.8లు ఉండేదని, కానీ ప్రయాణికుల సౌలభ్యం మేరకు రూ.5 కనీస చార్జీగా ప్రకటించామన్నారు. ఆర్టీసీ బస్ ద్వారానే ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకోవచ్చన్నారు. బస్‌స్టాప్‌ల్లో ఉన్న ప్రయాణికులతో పాటు చుట్టుపక్కల ప్రజలకు కనీస చార్జీ రూ.5లు విషయాన్ని వివరించారు. అనంతరం డిపో మేనేజర్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. కనీస చార్జీ రూ.5కు ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ప్రయాణికుల కోసం ఆర్టీసీ మరిన్నిపథకాలను ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తుందన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ గౌరి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ రద్దు ఉపసంహరణకు డిమాండ్



పరవాడ సినిమాహాల్ జంక్షన్‌లో రాస్తారోకో చేస్తున్న దృశ్యం

పరవాడ: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీ రద్దును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీటు ఆధ్వర్యంలో స్థానిక సినిమాహాల్ జంక్షన్ వద్ద గురువారం రాస్తారోకో జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీటు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పెంచిన వంట గ్యాస్ ధరను రద్దు చేయాలని, గ్యాస్‌పై సబ్సిడీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలెండర్‌పై ప్రతి నెలా రూ.4 పెంచాలని నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. గ్యాస్ విషయమై పార్లమెంట్‌లో ప్రభుత్వం ప్రకటన చేస్తే టీడీపీ ఎంపీలు నోరు మెదపకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సీటు నాయకులు గేదెల అప్పారావు, కొల్లి అప్పారావు, ఎరుకునాయుడు, ఎం.ఈశ్వరరావు, ఎన్.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా రహదారి విస్తరణ

లంకెలపాలెం : జాతీయరహదారి లంకెలపాలెం కూడలి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కూడలి ఇరుకు కావడంతో వాహనాల రాకపోకలకు స్థానికంగా తీవ్ర ఆటంకం ఏర్పడడంతో అధికారులు విస్తరణ చేపట్టిన సంగతి తెలిసిందే. విస్తరణ నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా వున్న విద్యుత్ స్తంబాలను ఆర్ఈసీఎస్ సిబ్బంది గురువారం తొలగించారు. దీంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఎన్‌హెచ్ఏఐ, రెవెన్యూ, పరవాడ ట్రాఫిక్ పోలీసులు సర్వే నిర్వహించి కూడలికి ఇరువైపులా దుకాణాలను ఇదివరకే తొలగించిన విషయం తెలిసిందే.

6న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పరవాడ: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాయలయపు సమావేశ మందిరంలో ఈనెల 6న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తారు. ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరవుతారని ఎంపీడీవో కరుణకుమారి తెలిపారు. మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు.

లా వర్సిటీ విద్యార్థులు, గ్రామస్థుల మధ్య సద్దుమణిగిన వివాదం

విద్యార్థులతో క్షమాపణ చెప్పించిన ఎస్పీ

సబ్బవరం,రూరల్ : దామోదారం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, గొటివాడ గ్రామస్థులు మధ్య బుధవారం రాత్రి జరిగిన ఘర్షణకు సంబంధించిన పంచాయితీ జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ వద్దకు చేరింది. వర్సిటీ వీసీ కేశవరావు, విద్యార్థులు, గ్రామపెద్దలు, సర్పంచ్ వడిశల రమేష్, ఎంపీటీసీ సభ్యుడు బొండా కల్యాణ్‌రాజ్ గురువారం ఉదయం ఎస్పీ ముందు హాజరయ్యారు. ఘటనకు సంబంధించిన విషయాలను ఇరువర్గాల వారు ఎస్పీకి వివరించారు. ఘర్షణకు కారణమైన విద్యార్థులు రిషబ్, సుభంరాజ్‌తో బాధితులు కర్రి శివ, లగిశెట్టి కుమార్, ఎంపీటీసీ సభ్యుడు బొండా కల్యాణ్‌లకు ఎస్పీ క్షమాపణ చెప్పించారు. ఈ సందర్భంగా వర్సిటీ విద్యార్థులకు కొన్ని నిబంధనలు విధించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ టి.మల్లేశ్వరరావును ఎస్పీ ఆదేశించారు. స్థానికులు కూడా విద్యార్థులు పట్ల సహనం వహించాలని, సమస్య ఉంటే వర్సిటీ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

విద్యార్థులకు నిబంధనలు

లా వర్సిటీ విద్యార్థులకు ఎస్పీ రాహుల్‌దేవ్ పలు నిబంధనలు పెట్టారు. విద్యార్థులు రాత్రి ఎనిమిదిన్నర తర్వాత వర్సిటీ ఆవల కనిపించకూడదన్నారు. ఎక్కడికి వెళ్లిన ఐడెంటిటీ కార్డు ఉంచుకోవాలన్నారు. రాత్రిళ్లు బయట కనిపిస్తే పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. విద్యార్థుల మితిమీరిన ప్రవర్తన పట్ల పోలీసు యాప్‌కు ప్రజలు ఎవరైనా ఫోటోలు పంపిస్తే వాటి ఆధారంగా కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించం

లంకెలపాలెం: పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే సహించమని గాజువాక జోనల్ కమిషనర్ సోమన్నారాయణ సూచించారు. జీవీఎంసీ 56 వార్డు పరిధి లంకెలపాలెం, పరిసర ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించారు. గొడ్డపేట, ఎస్సీకాలనీ, ఫార్మాసిటీ ప్రధాన రహదారిలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రేనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధుల్లో చెత్తకుప్పలు లేకుండా చూడాలన్నారు. తడి, పోడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. అనంతరం సులాభ్ కాంప్లెక్స్‌లను పరిశీలించి పనితీరును శానిటరీ సూపర్‌వైజర్లును అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది హాజరుపట్టికను తనిఖీ చేశారు.


డ్రైనేజీలను పరిశీలిస్తున్న జడ్సీ సోమన్నారాయణ


అనంతరం ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు.



విద్యార్థులకు టీకాలు వేయిస్తున్న హెచ్ఎం శ్రీనివాసరావు

'టీకాలతో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది'

ఆర్పీ పేట: ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వేస్తున్న ఎంఆర్ టీకాలతో వ్యాధి నిరోదక శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యవంతులవుతారని జీవీఎంసీ ఆర్పీపేట ప్రధానోపాధ్యాయుడు రాపేటి శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల్లో గురువారం జీవీఎంసీ వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు విద్యార్థులకు తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా టీకాలను వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను చైతన్య పరిచి ప్రతి ఒక్కరు టీకా వేసుకునే విధంగా ప్రోత్సహించారు. ఈసందర్భంగా హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతు విద్యార్థులు వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవడానికి ఈ టీకాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. దీనివలన విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి అన్నింటిలో ముందుంటారన్నారు. కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



శాంతినగర్‌లో గుంపులుగా ఉన్న కుక్కలు

కుక్కల స్వైర విహారం

వెంటపడి గాయపరుస్తున్నాయంటూ స్థానికుల ఆందోళన

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ కొత్తరోడ్డు పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడదతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బుచ్చిరాజుపాలెం, కరాస, శాంతినగర్, సుసర్ల కాలనీ, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో ఇవి గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రాత్రి సమయాలలో వీటిని దాటుకుని వెళ్లడం పెద్ద సాహసంగా మారుతోంది. వాహనాలపై వెళ్లే వారిని వెంటబడి గాయపరుస్తున్నాయి. వీటి నుంచి తప్పించుకునే క్రమంలో వారు ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నారు. వీటి స్వైరవిహారంతో రాత్రి వేళల్లో బయటకు వచ్చేందుకు మహిళలు, పిల్లలు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కలను అరికట్టాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి వీధికుక్కలను పట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న గోపాలపట్నం కూడలి

కిటకిటలాడిన మార్కెట్‌లు

జోరుగా వస్త్ర, బంగారం వ్యాపారాలు

గోపాలపట్నం: శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం కోసం పూజాసామగ్రి కొనుగోలు చేసే లబ్ధిదారులతో గోపాలపట్నం ప్రధాన రహదారి గురువారం కిటకిటలాడింది. కోనుగోలుదారుల తాకిడి అధికంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రధాన రహదారిలోని పలు దుకాణాలు ఉదయం 9 గంటల నుంచే తెరిచారు. వస్త్రదుకాణాలు, బంగారు దుకాణాలు కిటకిటలాడాయి. పలు షాపింగ్‌మాల్‌లు కొనుగోలు దారులతో కిక్కిరిసిపోయాయి. పూజాసామగ్రి కొనుగోలు చేయడానికి ప్రజలు మధ్యాహ్నం నుంచి పెద్ద సంఖ్యలో బజారులకు చేరడంతో రాత్రి వరకూ ప్రధాన రహదారి కిక్కిరిసి పోయింది. వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ చర్యలు చేపట్టారు.

పండ్లు, పూల ధరలకు రెక్కలు....

శ్రావణం మాసం సందర్భంగా పండ్లు, పూలకు డిమాండ్ పెరిగి ధరలకు రెక్కలొచ్చాయి. సాధారణ రోజులతో పోలిస్తే పూల ధరలు రెట్టింపు ధరకు విక్రయాలు జరిగాయి. ఎన్నడూ లేని విధంగా చామంతి, బంతి పూలు రూ.10కి మూడు చొప్పున విక్రయించడంతో కొనుగోలుదారులు కళ్లుతేలాసారు. అదేవిధంగా అరటిపండ్లు, కొబ్బరికాయల ధరలు కూడా స్వల్పంగా పెరగడంతో కొనుగోలుదారులపై భారం పడింది. దీంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రమాదమని తెలిసినా...ఆగని పయనం

ఆర్పీ పేట: రైల్వే క్రాసింగ్‌ల వద్ద తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నా వాహనదారులకు కనువిప్పు కలగడం లేదు. ఆగి ఉన్న రైళ్ల కింద నుంచి వెళ్లడం, మూసి ఉన్న గేటు నుంచి వెళ్లడానికి సాహసించి ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రమాదకరమని తెలిసినా సాహసాలు చేసి ప్రాణాలు కోల్పోతున్నారు.జీవీఎంసీ 43వ వార్డు రామ్మూర్తిపంతులుపేట రైల్వే క్రాసింగ్ గేటు వద్ద గురువారం రైలు వస్తుందని సంబంధిత గేటు కీపర్ గేటు వేశారు. రైలు రావడం కాస్త ఆలస్యం కావడంతో కొంతమంది వాహనదారులు ఇక ఎదురుచూడలేక వేసి ఉన్న గేటు కింద నుంచి తమ ద్విచక్రవాహనాలను తోసుకుంటూ గేటును దాటేందుకు ప్రయత్నించారు. గేటు కీపర్ ఉన్నా ఇటువంటి సాహసాలను చేసే వాహనదారులను నియంత్రించడం లేదు. గతంలో ఈ విధమైన సాహసాలు చేసి చాలామంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. అయినా వాహనదారులకు కనువిప్పు కలగకపోవడం గమనార్హం. వాహనదారులు నిర్లక్ష్యం వదలి బాధ్యతగా ప్రవర్తించాలని మూసిఉన్న గేటు నుంచి రాకపోకలు మానివేయాలని పలువురు కోరుతున్నారు.



వేసి ఉన్న గేటు కిందనుంచి వెళుతున్న వాహనదారులు

నిరుపయోగంగా సులభ్ కాంప్లెక్స్

ప్రజాధనం దుర్వినియోగంపై స్థానికుల అసంతృప్తి

గోపాలపట్నం: లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన సులభ్‌కాంప్లెక్స్ దశాబ్ధకాలంగా నిరుపయోగంగా ఉండడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ధకాలం కిందట ఆదర్శనగర్ శ్మశాన వాటిక సమీపంలో సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. ఈ సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయిన నాటి నుంచి నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీనిలోని సామగ్రి దాదాపుగా చోరీ అయ్యింది. ప్రస్తుతం ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు జనావాసాలు పెరగడం వలన స్థానికులకు ఈ సులభ్‌కాంప్లెక్స్ అవసరం లేకుండా పోయింది. దీంతో ప్రస్తుతం సులభ్‌కాంప్లెక్స్‌ను తెరవాలని కూడా స్థానికులు కోరడం లేదు. దీనిని వినియోగించకపోగా నిరుపయోగంగా విడిచిపెట్టడంతో ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సులభ్‌కాంప్లెక్స్ అవసరం స్థానికులు లేకపోవడంతో ఈ భవనాన్ని సామాజిక అవసరాలకు వినియోగపడేలా మార్పులు చేయాలని పలువురు కోరుతున్నారు.



ఆదర్శనగర్‌లో నిరుపయోగంగా ఉన్న సులభ్‌కాంప్లెక్స్



కూలిన వంతెనపై నుంచి కష్టంగా రాకపోకలు సాగిస్తున్న దృశ్యం

కూలిన వంతెన..రాకపోకలకు అంతరాయం

మల్కాపురం: మల్కాపురం ఎస్సీ కాలనీకి అనుకొని ఉన్న గెడ్డపై వేసిన వంతెన ఒక్కసారిగా కూప్పకూలిపోయింది. దీంతో ఆ మార్గం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. ఈ మార్గం నుంచి అనేకమంది హెచ్‌పీసీఎల్ సీ ఐఎస్ఎఫ్ సిబ్బంది తాము నివాసం ఉండే క్వార్టర్స్‌కు వెళ్తుంటారు. ఈ మార్గం వారికి ఎంతో దగ్గరగా ఉంటుంది. ఈ మార్గం నుంచి కాకుండా హెచ్‌పీసీఎల్ నుంచి క్వార్టర్స్‌కు చేరుకోవాలంటే కిలోమీటరు దూరం నడవల్సి వస్తుంది. అందువలన ఎప్పటినుంచో ఈ వంతెనపై నుంచే వీరు రాకపోకలు సాగిస్తున్నారు. కొంతమంది ప్రకాశనగర్ వాసులు కూడా ఈ మార్గం గుండానే వెళ్తుంటారు. అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ వంతెన కూలిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై జీవీఎంసీ అధికారులు స్పందించి వంతెనను నిర్మించాలని ఈ ప్రాంతా వాసులు కోరుతున్నారు.



పూడికలు తొలగిస్తున్న జీవీఎంసీ శానిటరీ సిబ్బంది

ఏకేసీలో పూడిక తొలగింపు

సింధియా: ఏకేసీ, ఏఎస్సార్‌కాలనీల్లోని మురుగుకాలువల్లో పూడికలు తొలగించే పనులను జీవీఎంసీ సిబ్బంది చేపట్టారు. గురువారం 45వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ సారథ్యంలో పారిశుద్ధ్య సిబ్బంది డ్రైనేజీల్లో ఎక్స్‌కవేటర్‌తో పూడికలు తొలగించారు. కాగా ముందుస్తు చర్యలు తీసుకోకపోవడంవల్లే కాలనీల్లోని డ్రైనేజీల్లో నాలుగడుగుల లోతున పూడికలు నిండిపోయాయని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించిన పూడికలు తొలగించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ఈ ప్రాంతంలో పర్యటించి డ్రైనేజీల్లో పూడికలు తొలగించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

ఎన్ఏడీ జంక్షన్: శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో గురువారం పచ్చదనం-పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల నుంచి కారస వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లను రక్షిద్దాం-పర్యావరణాన్ని పరిరక్షిద్దామంటూ నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ ఆశిబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అందరిలో సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


కిటకిటలాడుతున్న కొత్తగాజువాక ప్రధాన మార్కెట్


వస్త్ర దుకాణంలో మహిళలు



మార్కెట్‌కు శ్రావణ శోభ

కొనుగోలుదారులతో రద్దీగా మారిన కొత్తగాజువాక మార్కెట్

కిటకిటలాడిన బంగారం, వస్త్ర దుకాణాలు

చుక్కలనంటిన పూజా సామగ్రి ధరలు


ప్రధాన రహదారిపై కొనుగోలుదారుల సందడి

గాజువాక టౌన్: కొత్తగాజువాక ప్రధాన మార్కెట్ శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని పూజా సామగ్రి కొనుగోలుదారులతో గురువారం మార్కెట్ కిటకిటలాడింది. ప్రధానంగా బంగారం, వస్త్ర దుకాణాలు రద్దీగా మారాయి. దీంతో గత మూడు రోజులుగా బంగారు, వస్త్ర దుకాణాలకు ఊహించని విధంగా వ్యాపారులు సాగాయి.



చుక్కలనంటిన ధరలు

వరలక్ష్మి వ్రతం పూజా సామగ్రి ధరలు గురువారం చుక్కలనంటడంతో కొనుగోలుదారులు అయోమయ పరిస్థితి ఎదుర్కొన్నారు. అమాంతంగా ధరలు పెంచేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు కొనుగోలు చేశారు.

రెండురోజుల క్రితం ఉన్న ధరలకు మూడురెట్లు అధికంగా విక్రయించారు. గురువారం కొబ్బరికాయ రూ.35, అరటి పళ్లు పెడ రూ.100, సీతాఫలాలు(3) రూ.100, దానిమ్మ(4) రూ.100, యాపిల్(4) రూ.100, జామ(2) రూ.20, ద్రాక్ష పావుకేజీ రూ.70, చామంతి డజన్ రూ.60, హైబ్రిడ్ చామంతి ఒక పువ్వు రూ.15, కలువ(3) రూ.20, గులాబి, చామంతి దండలు రూ.300, ఆపై ధరలకు విక్రయించారు.


లక్ష్మీదేవి చిత్రపటాలు


బంగారు కాసులు

పానీపూరీ విక్రేతపై దాడి

నలుగురు యువకుల అరెస్టు

అక్కిరెడ్డిపాలెం: పానీపూరీ వ్యాపారిని నలుగురు యువకులు గాయపరచడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. అక్కిరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన సత్యనారాయణ స్థానికంగా పానీపూరీ వ్యాపారం చేస్తుంటారు. గురువారం యధావిధిగా దుకాణం మూసివేసి రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఇంటికి వెళ్లిపోతుండగా నలుగురు యువకులు వచ్చి పానీపూరి ఇవ్వమని అడిగారు. దుకాణం మూసివేసినందున ఇవ్వడం కుదరదని సత్యనారాయణ చెప్పగా.. ఆ నలుగురు యువకులు దాడి చేశారు. ఈమేరకు పోలీసులకు సత్యనారాయణ ఫిర్యాదు చేయడంతో ఆ నలుగరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాల పంపిణీ

పెదగంట్యాడ: ప్రాజెక్ట్ ఉన్నతి కార్యక్రమంలో భాగంగా నడుపూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణకు హాజరైన విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, కృష్ణవేణి, హరిప్రసాద్, ధీనాకుమారి, హెచ్‌పీసీఎల్ అధికారులు మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలి


అధికారులతో చర్చిస్తున్న మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్: ఫెర్రో స్కాప్ నిఘమ్ లిమిటెడ్ (ఎఫ్ఎస్ఎన్ఎల్) ఉద్యోగులకు తక్షణమే వేతన బకాయిలు చెల్లించాలని ఇంటక్ గౌరవధ్యక్షుడు మంత్రి రాజశేఖర్ కోరారు. గురువారం ప్లాంట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలని యాజమాన్యాన్ని, కేంద్ర ఉక్కుమంత్రి చౌధురిబీరేంద్రసింగ్‌ను కలిశామని తెలిపారు. 25 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. అనంతరం విభాగం అధికారులు ఎంజీ ముఖర్జీ, ఆర్.కె.మిశ్రాతో సమావేశమై పలు కీలక విషయాలపై చర్చించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పి.వి.ఆర్.ఎ.ఎస్.ఎన్.రాజు, అధ్యక్షుడు అమ్మిరెడ్డి, నాయకులు మోహన్, రాజారావు, రాములు, ఎస్.కె.సింగ్, లక్ష్మణరావు, ఉమేష్‌సింగ్, శ్రీవాత్సవ, లోహిత్ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ క్రీడా విభాగ పోర్టల్ ఆవిష్కరణ

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ క్రీడా విభాగ పోర్టల్‌ను గురువారం డైరెక్టర్ (పర్సనల్) కె.సి.దాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి యాజమాన్యం అధిక ప్రాధన్యం ఇస్తోందన్నారు. ఈ పోర్టల్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈడిలు ఆర్‌పి.శ్రీవాత్సవ, దేబాసిస్‌రే, కెవి.రమణరావు, జీఎంలు ఆర్.వి.రావు, కె.వి.ఎస్.ఎస్.రాజేశ్వరరావు, ఐటీ విభాగాధిపతి సుమన్ దాస్, డీజీఎం త్యాగరాజు, క్రీడా విభాగాధిపతి ఎం.ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పోర్టల్‌ను ఆవిష్కరిస్తున్న స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ దాస్

ఆరాధన

షిర్డీసాయికి ప్రత్యేక అలంకరణ

అగనంపూడి: షిర్డీసాయి ఆలయంలో గురువారం సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకున్నారు. కొయ్య వెంకటరమణారెడ్డి, రామారావు, కె.వి.నరసింహం, గోవిందరావు, శంభుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అక్కిరెడ్డిపాలెం: షిర్డీసాయి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పెదగంట్యాడ: మరడదాసరిపేటలోని వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం గురవారం జరిగింది. వార్షికోత్సవంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఆలయ దర్మకర్త, దేవాడ మాజీ సర్పంచ్ బట్టు సన్యాసిరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైఎస్సార్‌టీయూసీ ధర్నా

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ సింటర్‌ప్లాంట్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై యాజమాన్యం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి.వి.రమణారెడ్డి, కర్రి దాలినాయుడు, సాపే బ్రహ్మయ్య, రొంగలి అప్పారావు, రాజుబాబు, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.